# క్రీస్తు అనుచరుల అనుభవాలు





దేవ దేవుని దయా కిరీటమును పొంది జాడలు సారము కలిగి

వెదజల్లుచు సప్తపదిలోకి అడుగిడుతున్న చక్కని రూప సంపదవై

ముందు తరముల దీవెనలందుకొని

తోటి తరముల చేత ప్రశంసలందుకొని

నేటి తరంబగు బిడ్డలకు చక్కటి దైవిక వర్తమానంబులచే

దైవ వాక్య తరంగిణిల పెంపెక్కిన ఓ జ్ఞానవతి

అవదులు లేని స్వచ్ఛమైన ప్రేమను పంచుతున్న ఓ ప్రేమమయి

ప్రతికూల పరిస్థితులను అనుకూలముగా మలచుకొని క్రీస్తునాధుని

అడుగుజాడలలో నడుస్తూ సాక్షమును కాపాడుకొనుచున్న ఓ నేర్పరి.

దయమయుని యొక్క దయని అలంకారముగా ధరించి

దేవుడు అనుడనుగ్రహించబోవుచున్న వత్సరములనే

సోపానాలను అదిగమిస్తూ తోటివారిని ప్రొత్సహిస్తూ

వాడబడుచున్న నీవు యేసుక్రీస్తు కృప లో వర్ధిల్లుతూ

ఉండాలని కాంక్షించే

నీ ఆత్మీయ సహోదరి

# క్రీస్తు అనుచరుల
# అనుభవాలు

సేకరణ

శ్రీమతి గ్రేస్ విజయ టియస్

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ముందుమాట | 4 |
| 2. | మన(స్సు)లో మాట | 5 |
| 3. | నా మాట | 7 |
| 4. | పరిచయము | 10 |
| 5. | అసాధ్యాలను సుసాధ్యం చేయు దేవుడు – అగర్వాల్ | 13–21 |
| 6. | అద్భుతసాక్ష్యాలు –7 | 22–78 |
| 7. | లేని దానికోసం దుఃఖిస్తూ సైతానుకు స్నేహితుడవు కాకు! | 79 |
| 8. | టైటానిక్ కథానాయకుడు అనుభవం | 80 |
| 9. | మళ్ళీ వరదలు పంపించు ప్రభూ ! | 82 |
| 10. | అంకెల.. అంతర్మథనం | 84 |
| 11. | అక్షర సత్యాలు | 91 |
| 12. | ఒక అజ్ఞాత రచయిత ప్రార్ధన | 91 |
| 13. | విశ్వాస వీరుల గాథలు 1–12 | 94–105 |

**పార్టు - బి**

| | | |
|---|---|---|
| 14. | ఆత్మానందం కల్గించే పూలు నేర్పు సత్యాలు – | 1–20 |

# ముందుమాట




పువ్వులు నెర్పిన పాఠాలు ఈ భావనే ఎంత అందంగా ఉంది! వేలాది పువ్వులన్ని ఒకేసారి నవ్వినంత అద్భుతంగాఉంది. మన ప్రయాణం ప్రారంభం నుండి నడిచేదారిలో నవ్వులుపంచే పువ్వులు, రివ్వున వీచే గాలులు, వాగులు, వంకలు, రాళ్ళు, ముళ్ళు అన్నీ ఎన్నో విలువైన పాఠాలు చెపుతూనే ఉంటాయి. పువ్వులు గాలులు మాత్రమే కాదు రాళ్ళు, ముళ్ళు, మనవాళ్ళు, పగవాళ్ళు సైతం చెప్పేపాఠాలు ఎన్నో. అన్నీ, అందరూ దేవుని ఓపెన్ యూనివర్సిటీలో పాఠాలు చెప్పే ఆచార్యులే వినగలిగే చొరవ గ్రహించె మనస్సు ఉండాలిగాని మనకు పాఠాలు నేర్పెందుకు తీర్చిదిద్దెందుకు దేవుడే రూపించిన ప్రణాళికలో భాగాలేనని అర్ధమవుతుంది.

పువ్వులు నేర్పిన పాఠాలేకాక పువ్వులవలె జీవించి ఎన్నో సౌరభాల్ని సాక్ష్యాలుగా మిగిల్చిన వ్యక్తుల జీవితాలు కూడా ఈ పుస్తకంలో పొందుపర్చబడ్డాయి. ఈ పాఠాలు వివరిస్తూ ఆంగ్లంలో వ్రాయబడిన గ్రంథాన్ని మన భాషవారికి అందించాలని తాను నేర్చుకున్న పాఠాలను అందరికి చేర్చాలన్న తపనతో గ్రేస్ అంటీ చేసిన ఈ రచన నిజంగా అభినందనీయం. పదవివిరమణ చేసిన వయస్సులో, విరమణ చేసినది పదవికి మాత్రమేకాని ప్రయోజనకరమైన పనులకుకాదని చెప్పకనే చెప్తూ ప్రతిక్షణాన్ని ప్రయోజనకరంగా వినియోగిస్తున్న గ్రేస్ అంటీ నుండి కూడా“మన జీవితం ద్వారా సమాజానికి ప్రయోజనకరమేదైనా బహూకరించాలి అనే పాఠం నాకైతే వినిపిస్తుంది”

స్ఫూర్తిదాయకమైన ఈ పుస్తకానికి ముందుమాట వ్రాయగలగడం భాగ్యంగా భావిస్తూ, ఈ పుస్తకం అనేకులకు ప్రయోజనకరంగా ఆశీర్వదకరంగా ఉండాలని కోరుకుంటూ.. శుభాకాంక్షలతో..

**మాధురీ శంకర్**

## మన(సు)లో మాట



క్రీస్తునందు ప్రియ పాఠకులారా!

యేసయ్య దివ్య నామమున మీకు శుభములు తెలుపుతున్నాను.

శ్రీమతి గ్రేస్ విజయ గారి కలం నుండి వెలువడిన 34వ అమూల్య గ్రంథం 'క్రీస్తు అనుచరుల అనుభవాలు' అనే ఈ దివ్య గ్రంథాన్ని చదవటానికుపక్రమించిన మీకు నా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి గ్రేస్ విజయ గారు ఆధ్యాత్మిక పుస్తకాల ముద్రణలో అలుపెరుగని యోధురాలు. ఓ గ్రంథాన్ని ప్రచురించటం ఎంత కష్టమో ఓ పత్రిక సంపాదకునిగా నాకు బాగా తెలుసు. అయితే, అనతి కాలంలోనే దాదాపు 40 గ్రంథాలు ఈ దంపతులిరువురూ కలిసి ముద్రించి, ప్రచురించటం ఎంతో ముదావహం! తెలుగు ప్రజల ఆధ్యాత్మిక క్షేమం కోసం మంచి గ్రంథాలను అందించాలని అంకుటిత దీక్ష, పట్టుదల ఈ ప్రియ సోదరిలో ఎంతో ఎక్కువగా వుండటాన్ని చూచి నేను ప్రభువును స్తుతిస్తున్నాను.

ప్రియులు రెవ. డా॥ సుందరరావు గారు, శ్రీమతి గ్రేస్ విజయగారు ఈ దంపతులిరువూ పదవీ విరమణ చేశాక వారి సమయాన్ని, దేవుడు వారికిచ్చిన వనరులను అద్భుతమైన ఆధ్యాత్మిక గ్రంథాల ప్రచురణకు శ్రేష్టమైన ఈ పరిచర్యకు సమర్పించుకోవటం ఎంతో సంతోషం కలిగించే విషయం! అమెరికా, న్యూయార్కులో సోదరి గ్రేస్ విజయ గారి కజిన్ రెవ. డా॥ జ్ఞాన భాస్కర్ గారింట్లో నేను అతిథిగా వున్నపుడు వారో వ్యాఖ్య చేశారు. "మా గ్రేస్ విజయ అట్లు వేసినట్లు పుస్తకాలు ప్రచురించటం ఎంతో సంతోషం కలిగించే విషయం" అన్నారు. మేము సరదాగా నవ్వుకున్నాము. అవును! అలాంటి తలాంతును ఈ ప్రియ సోదరికి దేవుడు ప్రసాదించాడు.

అనేక ప్రాంతాలకు నేను పర్యటిస్తూ వుండగా చాలా మంది పుస్తక ప్రియులు గ్రేస్ విజయ గారు రాసిన 'యెరూషలేము' బుక్ కోసం 'భూదిగంత విశ్వాస వీరవనితలు'

అనే పుస్తకాలు వున్నాయా? అంటూ చాలా మంది అడుగుతుంటారు. ఈ విషయాన్ని సోదరికి తెలియజేయగానే వెంటనే ఆ గ్రంథాలు ప్రింట్ చేయటానికి కావల్సిన ఏర్పాట్లు చేశారు.

అమెరికా దేశంలోవున్న వారి కుమార్తె డా॥ బ్యూలా, డా॥ హేమంత్ గార్లు కూడా దేవుని సేవను, దేవుని సేవకులను ఎంతగానో ప్రేమిస్తారు, ఆతిథ్యమిస్తారు. దేవునికి స్తోత్రాలు! యుఇసిఫ్ అధ్యక్షులు ప్రియ సోదరులు జాషువా పిల్లి గారిని ఈ సమయంలో నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఈ ప్రచురణలన్నిటిని వారి వెబ్‌సైట్ www.uecf.net లో వుంచి ప్రపంచ వ్యాప్తంగా వున్న మన తెలుగువారికి ఈ పుస్తకాలను అందుబాటులో వుంచారు. ప్రపంచ వ్యాప్తంగా చెదరియున్న తెలుగు ప్రజలకు ఈ వెబ్‌సైట్ ఎంతగానో ఉపయోగపడుతుంది. దేవునికి స్తోత్రాలు.

ఈ పుస్తక ప్రచురణ పరిచర్యను దేవుడు నిండారుగా దీవించాలని, రానున్న రోజుల్లో మరిన్ని గ్రంథాలు వీరి ద్వారా దేవుడు వెలువరించాలని, సంఘ క్షేమాభివృద్ధికి ఈ ప్రచురణలు ఎంతగానో తోడ్పడతాయని ప్రభువును స్తుతిస్తున్నాను.

ఈ దివ్యమైన పరిచర్యకు ఈ ప్రియుల సమర్పణకు మరోసారి ఈ దంపతులకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

క్రీస్తునందు మీ ప్రియ సోదరుడు

**(డా॥ దేవ దండల)**

స్పందన,

పోస్టు బాక్స్ 819,

విజయవాడ 520004

ఫోన్ 9490113300

# నా మాట

ప్రభువు దివ్య చరణాల ముందు వాలనేనొక కుసుమాన్ని ఆయన ప్రేమ స్పర్శతో నన్ను ఆదరించిన రీతిని బట్టి అలరిస్తున్నాను. మన జీవితాల్లో పుస్తక పఠనం ద్వారా ఆత్మానందంతో పరవశించే అనుభూతి మధురాతి మధురమైనదని నా స్వీయానుభవం. దేవుని ఎన్నికలో నిర్దేశించిన స్థానంలో నా గది మూలలో నుండి వెలువడిన భావాలు బాహ్యంగా మీకు చేరే ధన్యతనిస్తున్న పుస్తక ప్రచురణకై దేవునిఘనపరుస్తున్నాను. 2015 మార్చి 11వ తేది నాటికి 7 దశాబ్దాలు నిండిన నా జీవితంలో 6 దశాబ్దాలలో షష్ఠిపూర్తి తర్వాత ఆరంభించిన నా రచనా సేకరణానుభవాల సంపద 33 పుస్తకాలు ముద్రించు ధన్యతను దేవుడు ప్రసాదించారు.

నా పుట్టినరోజు పండుగ శుభములనందుకున్న కృతజ్ఞతాభావంలో 34వ కుసుమాన్ని నా సుమమాలలో చేర్చేసుకుంటున్నాను. పాఠకులైన మీరందరి గుర్తింపు ప్రోత్సాహమే దీనికి స్ఫూర్తిగా భావించి మీకు హృదయపూర్వకముగా వందనాలు అర్పిస్తున్నాను. నేను ప్రేమించే నా ప్రియనేస్తము నా ప్రభువు దావీదుతో కలిసి నన్నింతగా దీవించుటకు నేనే పాట పాడితి అన్నమాటకు ఊతనిస్తున్నాను. (2 సమూ 17:18,28).

నా ఆశీర్వాదమునొంది నేను నా కుటుంబము నిత్యము ఆశీర్వదింపబడుగా కని మౌనంగా దీనంగా ప్రార్థిస్తూ నా వార్ధక్యంలో అనుక్షణం గడిపేస్తున్నాను. నా జీవిత గమనంలో ఎందరో విశ్వాస వీరులున్నారు, వారంతా మహానుభావులే అందరికీ నా నమస్సుమాంజలి ఘటిస్తున్నాను.

వెబ్‌సైట్ www.uecf.net ద్వారా మారుమూల ప్రాంతాలలో నా పుస్తకాలు పరిచయము చేయబడిన ధన్యతకై ప్రెసిడెంటుగారైన జాషువాఫణిగారు వారి బృందానికి కృతజ్ఞతలు. నాకు ఆర్థికంగా ఎంతో ప్రేమతో దేవుని పరిచర్యకు సహకారమందించిన ఏకైక కుమార్తె డాక్టరు బ్యూలా, డాక్టరు హేమంత్‌గారు కుటుంబమునకు నా కృతజ్ఞతలు. తల్లిదండ్రులను సన్మానించాలన్న దైవాజ్ఞ పాటించి, అద్భుత దీవెనలందు కుంటున్న నా బిడ్డలు బ్యూలా, సేమ్ వారి సంతానాన్ని సదా దేవుడు దీవించాలని నా దీన ప్రార్థన. రూతు నయోమిని హత్తుకున్న రీతిగా మా పెద్దకోడలు కవిత, బిడ్డలు ప్రభువు ప్రేమలో జీవించు రీతిని బట్టి ఎంతో ఆనందిస్తూ ఆదరణ పొందుతున్నాను.

ఈ పుస్తకము డి.టి.పి. చేయుటలో, తప్పొప్పులను సరిచేయుట, ముద్రణలో సహకరించిన వేణు, ఎవాంజిలిన్ గార్లకు కృతజ్ఞతలు. నాకెంతో మనోస్థైర్యాన్నందించే మీ కందరకూ మరొక్కసారి కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాను. ముందుమాట వ్రాయుటకు యిష్టత చూపి ప్రేమించే నా ఆత్మీయ కుమార్తె ప్రముఖ రచయిత్రి, సైకాలయాజిస్ట్ గారైన మాధురీశంకర్‌గార్కి నా నిండు కృతజ్ఞతలు, దీవెనలు..

దేవుని ఆశ్రయించువారికి సమకూడి మేలు జరుగునని నమ్మిన నాకుకొన్ని రోజుల క్రితము అద్భుత పుస్తకాల ద్వారా (సాక్షిస్వరాలు) పరిచయమయిన జాన్‌శేఖర్ సత్తెనపల్లి (గ్రేస్‌మినిస్ట్రీస్ గారిని బట్టి దేవుని గొప్పగా స్తుతిస్తున్నాను. వీరి తండ్రిగారు గుంటూరులో గొప్ప గుండె డాక్టరుగారైననూ 6 సంఘాల అధినేత నా తనయునితో కలిసి 3000 మంది సభ్యులను పరలోక వారసులను చేయు తర్ఫీతులో నుండుట అద్భుతానుభవం వారి రచనా శైలి నా గుండెల్ని తాకింది. ఆణిముత్యాల గల భావాలతో రచించన అద్భుత రచనలు సాక్షిస్వరాలు, సాక్షాలున్న సంపుటి గ్రేస్ పబ్లికేషన్స్ అధినేతగారి యితర రచనలు కావాలంటే సెల్ 9963241903. వీరి అనుమతితో రెండు పుస్తకాలలో సేకరించిన సాక్ష్యాలు మీ ఆత్మీయ నేత్రాలను తెరిపిస్తాయి. ఆద్యాత్మిక ఉన్నత శిఖరాలను చేరుస్తాయి. పదజాలంలోనున్న యింపు సొంపుల సౌరభం నన్ను ఉక్కిరి బిక్కిరి చేసింది. వీరి అనుమతితో వీరి రచనలను మీకందించే ధన్యతకై నేనెంతో ఆదిశయిస్తు దేవుని స్మరిస్తున్నాను.

ఈ పుస్తకానికి వన్నె తెచ్చిన ప్రముఖవ్యక్తి, నా ప్రియ ఆత్మీయ సోదరి పాస్టరు. రెవ. జోయ్ పీటరుగారు శ్రమతో తప్పొప్పులను దిద్దుటలో సహకరించారు. వారికి నా నిండు కృతజ్ఞతలు

కేవలము 6 నెలల వ్యవధిలో అమెరికా నుండి ఇండియాకు ప్రయాణమైన నేను అనుకోని రీతిగా ఈ మంచిపుస్తకాన్ని మీకందించే భాగ్యాన్ని అందించిన ప్రభునకై వందనాలు ప్రేమ ప్రపంచంలో ప్రేమామయుని చేరు వరకు అవిరామంగా అకుంఠిత దీక్షతో త్వరపడి సేవచేసేద్దాం సాక్ష్యము ద్వారా ప్రోత్సాహాన్ని అందిద్దాం. ప్రభువు సదామనతో ఉండుగాక ఆమెన్....

సదా మీ సేవలో

**సోదరి గ్రేస్ విజయ**

# విశ్వాసుల సాక్ష్యాలు

1. దేవుని హృదయంలో మన హృదయాల ఐక్యత – మిఖాయేలు హిన్‌సన్

2. మనోభావాల ఉద్రేకతల నుండి విడుదల – డాక్టరు ఆర్డ్ మేధియాస్

3. దైవ దీవెనల ద్వారా స్వస్థత లభిస్తుంది – గ్రిగ్ హిల్

4. దేవుని న్యా తీర్పుల పద్ధతి సరియైనది – డాన్ డిక్కర్ మేన్

5. మెస్సియ్య స్వస్థతాకాంతి – కేటి సౌజా

6. దేవుని సన్నిధిలో మునిగిపోవుట – సిండీ పార్ధన్

7. మహిమాన్విత అనుభవం – డేవిడ్ హిర్జాగ్

# పరిచయము

ఇటీవల పుస్తకం ద్వారా పరిచయమయిన గొప్ప విశ్వాసి అన్యమతాచారాల నుండి వింతగా రక్షణానుభవాన్ని అందుకోన్న ప్రముఖ కార్డియాలజీ, గుండె డాక్టరుగా పనిచేశారు. నేడు నూతన గుండె కావాలన్న మారుమనస్సు అనుభవాన్ని నేర్పిస్తూ కుమారునితో సత్తెనపల్లిలో చేస్తున్న సేవలు ఆదర్శనీయాలు జాన్‌శేఖర్‌గారి కలం నుండి జాలువారిన గొప్ప ఆణిముత్యాల అందాల్ని ప్రశసిస్తూ వారి అనుమతిలో రెండు సాక్ష్యాలను సేకరించి ఉన్నది వున్నట్లు ఈ పుస్తకములో చేర్చు ధన్యత పొందాను. సిల్వెస్టర్ జీవితం గొప్ప ఆత్మీయ పాఠాలనేర్పిస్తుంది. నేటి సమాజంలో ప్రతి విశ్వాసి శత్రువు తలపెట్టే ఎదురు బాణాల సవాళ్ళు ప్రార్థనతో తట్టుకున్న విశ్వాసవీరుని గాథ ఆశ్చర్యచకితులవుతుల్ని చేస్తూ ప్రతివ్యక్తి ఆత్మజాలరిగా జీవించుట అత్యవసరమని ప్రోత్సాహిస్తుంది.

విచిత్ర వివిధ అనుభవాల కదంబమాలగానున్న ఈ అద్భుత భావాల సంపుటి ఈ చిరు కానుకగా అందించె చిన్న పుస్తకము నన్ను ప్రభావితం చేసినట్లు మీ హృదయాలను మండే రీతిగా ఉజ్జీవ జ్వాలల్ని రగిలించాలనేనా నాపేరాశ. దేవుడు మనలను దీవించుగాక. ఆమెన్..

## విశ్వాస వీరుల వీరగాధలు :-

క్రీస్తును రక్షకునిగా స్వీకరించి జీవితంలో అత్యున్నతస్థాయినలంకరించిన క్రీడా కారుల జీవితాశయాలు,  వారు విజేతలుగా నిలుచుటలోని విశిష్టత. క్రీస్తు నడిపించిన రీతి వివరించు సాక్ష్యాలు అనేకులకు ప్రోత్సాహాన్నందిచగలవు.

క్రీస్తును నమ్మకంగా ప్రేమించుట ద్వారా వారి జీవితాలలో వివిధ క్రీడారంగంలో చాంపియన్లుగా నిలచిన రీతి అభినందనీయాలు. వీరందరికీ ఆర్థికంగా ఉన్నతస్థాయిలో నున్ననూ దేవుని ప్రేమించారు. క్రీస్తును పొందేవరకు అలుపెరుగక శ్రమించారు. వీరందరి ఆదర్శాలు క్రైస్తవ జీవితానికి పునాదిగానున్నాయి ఆచరించి అవలంబించి అందరికీ. సాక్ష్యం చెప్పుటకు అలుపెరుగని అవిరామంగా చేస్తున్న క్రీస్తు పరిచర్యలు వర్ణించ తరముకాదు. వీరి జీవితాలను చదివి ఆత్మీయ మేలు పొంది తగినరీతిగా ప్రార్ధన చేసి మేలు పొందండి.

## పూలందించే నిత్యసత్యాలు

ప్రేమతో పూలందించే సమయం వేడుక సమయమే. ఆపూలు పెంచే తోటమాలికి ఏ పూలు కావాలో ఏ మొక్కను ఏస్థలంలో ఉంచాలో తెలుసు. నిన్ను నన్ను కూడా అట్లే నాటారని గ్రహించాలి సుమా!

ఏ చెట్లుకు ఎంత మట్టి, నీరుకావాలో తోటమాలికి తెలుసు. ఎలా కత్తిరించి ఫలింపజేయాలో ఫలించి ఆ ఫలాలు ఇతరులకు ప్రయోజనకరంగా ఉండాలని యజమాని కోరుట న్యాయము.

మన చెట్లు ఫలించడానికి ఏ ముళ్ళు అడ్డుగా వస్తున్నాయో కలుపు మొక్కలు బాధిస్తున్నాయో తెలిసికోగలవా? మనలో చెడు తొలగించేలా చూచుకోవాలి కదా!

తోటమాలి పెంచే సమయంలో ఎవరూ గుర్తించరు. నీ పెరుగుదలను ఆటంకపర్చే శత్రువును గుర్తించాలి సూర్యకాంతి అందుకొని ఎపున పెరిగే రీతిగా నీవు విశ్వాసంలో లోతూగా నిలిచి జీవించాలి.

తాజా పూలు అందాన్నిస్తాయి. నవ్వలేవు మౌనంగా హృదయాన్ని స్మర్శిస్తాయి. తోటమాలి పూలద్వారా ప్రేమను యితరులకు పంచుతాడు. నీ ఉనికి ఇతరులకు ఆనందాన్ని కలుగ జేసేలా జీవించు. ఈ రీతిగా కృతజ్ఞతాభావాలు లోయలో వికసించే లిల్లీ, ప్రేమ కనపర్చే ఎర్రగులాబీ, మర్యాదపాటించే పింకు గులాబీ, పవిత్రత గౌరవాన్ని కనపరిచే తెల్ల గులాబీ యివన్నీ కలబోసి స్తుతి అనే పూలగుత్తిగా గుర్తించాలి.

అపూర్వమైన అమూల్య జ్ఞాపకాలనిచ్చేది పూలగుత్తి శాంతి క్షేమాలనిచ్చే పూలగుత్తి, దేవుని మహిమను ప్రదర్శించే పూలగుత్తి, ఓర్పు అనే పూలగుత్తి, ఆనందమిచ్చే పూలగుత్తి, ప్రేమ అనే పూలగుత్తి, జీవ జలములకు నిలయమైన పూలగుత్తి, కృపనిండిన ఆ కృతిగల పూలగుత్తి వివిధ తలాంతులను తలపించే పూలగుత్తి. ప్రశంసలందుకోగల పూలగుత్తి ఈ అనుభవాలన్నీ మన జీవితాల్లో మనకు అందమైన వనరులనందించిన దేవునికి స్తుతి పాత్రలో కృతజ్ఞత చెల్లించుట తప్ప ఏమివ్వగలము?

పూలు ఆధారంగా జీవిత సత్యాలను నేర్చుకోని ఆత్మీయంగా ఫలించుట మన కర్తవ్యమనే సందేశము ఆత్మీయ మేలునందిస్తాయి. వివిధ విశ్వాసుల సాక్ష్యాలు గొప్ప అనుభవ జ్ఞానాన్నందిస్తాయి. ప్రభుని కృప మనలో సదా నిలచి ఉండుగాక... ఆమెన్.....

# అసాధ్యమైనవి సుసాధ్యం చేయు దేవుడు క్రీస్తు

సేకరణ జాన్ శేఖర్‌గారు

**పాస్టర్ ఆకాష్ అగర్వాల్**

అనుభవ సాక్ష్యము "నన్ను బలపరచు వానియందే సమస్తము చేయగలను"

ఆదివారపు ఆరాధనలో పాష్టరుగారి ప్రసంగం ముగిసింది. మరికొంత సేపటికి ఆరాధన పూర్తయ్యి అందరూ వెళ్ళిపోయారు. తన బైబిలు పుస్తకాలను సర్దుకొని సంఘస్తులందరినీ పలకరించి మరోచోటికి వెళ్ళడానికి లేచి నిలబడ్డాడు పాష్టర్ ఆకాష్ అగర్వాల్. సరిగ్గా అదే సమయానికి ఒక యౌవనస్థుల గుంపు ఆయన ముందు కొచ్చింది.

"పాష్టరుగారు మీ ప్రసంగం చాలా బాగుంది"

థ్యాంక్స్"

"అయితే అవి మీ జీవితానికి ఏ మాత్రం సరిపోవేమో"

"అలా అని నేననుకోను"

"ఔనా, అయితే మీ దేవుడు భయంకర క్యాన్సర్ రోగంతో చావుకు సిద్ధమౌతున్న మీ చిన్నారి కూతుర్ని ఎందుకు స్వస్థ పరచటం లేదు"

"అని ఎవరన్నారు. తొందర్లోనే స్వస్థపరుస్తాడు"

"కథలు చెప్తున్నారా"

"కాదు నిజం చెప్తున్నాను"

"నమ్మొచ్చా"

"అది మీ ఇష్టం"

"పాష్టరుగారు మాదో చిన్నమాట, మేమంతా బజరంగదళ్ కార్యకర్తలం. ఎన్నో సంవత్సరాలుగా మిమ్మల్ని, మీ జీవితాన్ని గమనిస్తున్నాము. నిజంగా అదే జరిగి మీ కూతురికి సంపూర్ణ స్వస్థత వస్తే మేమంతా ఇదిగో ఇదే ఆలయంలో మీ చేత క్రీస్తుయేసులో బాప్తీస్మం తీసుకొని క్రమం తప్పకుండా మీ ఆలయానికి వస్తాము."

"మాట తప్పరుగా"

"అలవాటు లేదు, అది ఎలా ఉంటుందో మాకు తెలియదు"

"అయితే సరే, మీకు నాకు ఇందుకు ఈ ఆలయమే సాక్ష్యం"

అది కర్నూలు పట్టణంలోని టౌను బాప్తిస్టు చర్చి. ఎన్నో వందల సంవత్సరాల చరిత్రగల అతి పెద్ద దేవాలయం. బజరంగదళ్ కార్యకర్తలతో పాస్టర్ ఆకాష్ అగర్వాల్ విసిరిన సవాల్ పట్టణంలో కొద్దిగంటల వ్యవధిలోనే ప్రకంపనలు సృష్టించింది. ఈ అత్యంత ఆసక్తికర వార్త కర్నూలు సిటికేబుల్‌లో ప్రసారమైంది. వెనువెంటనే ఈ వార్త మీడియా సామ్రాజ్యాన్ని పరుగులు తీయించింది. అన్ని ప్రముఖ ఛానల్స్ అధినేతలు వారికిష్టమైన రీతిలో ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయసాగారు. టి.వి.9, టి.వి.5, ఈటి.వి-2, జెమిని న్యూస్, ఎన్.టి.వి., సాక్షి, ఏ.బి.ఎన్ ఆంధ్రజ్యోతి మొదలైన టివి ఛానల్ల వార్తల్లో ఈ సంఘటన పతాక శీర్షికగా హెడ్‌లైన్లల్లో చెప్పబడింది.

"బజరంగదళ్ కార్యకర్తల్తో చర్చి పాష్టరు ఓపెన్ చాలెంజ్"

"పాప క్యాన్సర్‌నుండి బయటపడుతుందా"

"లెట్‌అజ్ వెయిట్ అండ్ సీ"

"పాష్టరుగారు ఏ ధైర్యంతో బ్లడ్ క్యాన్సర్‌తో ఎన్నో సంవత్సరాలుగా మృత్యువుతో పోరాడుతున్న తన చిట్టితల్లి బ్రతుకుతుందని సవాలు విసిరాడు?"

"ఇది యావత్ ప్రపంచ క్రైస్తవులకు, క్రైస్తవ్యానికి ఒక ఓపెన్ రిఫరెండమ్ - బిషప్ రైట్ రెవ. బర్నాబాస్, కర్నూలు డయాస్". తెలిపారు.

"ఇది (India) ఒకనాడు శ్రీరాముడి క్షేత్రమైన రామజన్మభూమి. ఇందులో క్రైస్తవులకు ఓటమి తప్పదు. ప్రజలను రెచ్చగొట్టే సవాళ్ళతో ఉద్రేకపరుస్తున్న పాస్టర్ ఆకాష్ అగర్వాల్ భారత శిక్షాస్మృతి ప్రకారం శిక్షార్హుడు" ఇలా సాగాయి వివిధ చానెల్స్‌లో లైవ్ కార్యక్రమాల ముఖ్యాంశాలు.

## డా॥ ఆకాష్ సవాలు ఎదుర్కొనుట

పాష్టర్ ఆకాష్ అగర్వాల్... ఇతనొక అన్యకుటుంబంలో జన్మించాడు, పుట్టు క్రైస్తవుడు కాదు. తన జీవిత పాఠాలే తనను అనుకోకండా క్రీస్తులోకి నడిపించాయి.

కాలేజ్‌లో ఉన్నత విద్యాభ్యాసం పూర్తి అయిన వెంటనే ముంబాయి పట్టణంలోని కపాడియా క్యాన్సర్ రిసర్చ్ ఇనిస్టిట్యూట్‌లో జూనియర్ సైంటిస్టుగా ఉద్యోగం వచ్చింది. అదే సమయంలో అతనికి పెళ్ళి కుదిరింది.

అది మూన్నాళ్ళ ముచ్చటే. ఆకాష్‌కు పెళ్ళైన 2 సంవత్సరాలకే అతని భార్య చిన్నపాపకు జన్మనిచ్చి కన్నుమూసింది. మాటలకందని కష్టాన్ని ఆకాష్ అనుభవించాడు. ఆ కష్టసమయంలో తన ప్రాణ స్నేహితుని ప్రోద్బలంతో మనశ్శాంతి కోసం మరో దారిలేక ముంబాయిలోనే బాప్తీస్మం తీసుకొని క్రైస్తవుడిగా మారాడు. చుట్టూ తనకి ఎన్నో సమస్యలు అయితే ఆకాష్ వాటితోనే జీవించడం నేర్చుకున్నాడు. అంతలోనే మరో పెనుప్రమాదం. తన చిన్నారి కూతురు వాంతులు చేసుకుంటూ రక్తం కక్కుతుంటే హాస్పటల్‌లో చేర్పించాడు. నిష్ణాతులైన వైద్యనిపుణులు, పాపకు క్యాన్సర్ సోకిందని మరణపు అంచులపై ఉందని నిర్ధారించారు. దిక్కుతోచని స్థితిలో ఆకాష్ తన చిట్టితల్లితో మనశ్శాంతి కోసం స్వంత ఊరు కర్నూలు చేరుకున్నాడు. ఎన్నో నెలలుగా దేవుని పిలుపును బట్టి ముంబాయిలోని తన ఉద్యోగానికి రాజీనామా చేసి కర్నూలు బాప్తిస్టు చర్చిలో పాస్టర్‌గా జీవితాన్ని కొనసాగించాడు.

ఆకాష్ అగర్వాల్ చిన్నవయసులోనే జీవితంలో ఎన్నో ఎదురు దెబ్బలు తిన్నాడు. యావత్ భారతరదేశం గర్వించదగ్గ ప్రఖ్యాత పరిశోధనా కేంద్రం (కపాడియా క్యాన్సర్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్)లో ఎందరో మన్ననలను అందుకున్నాడు. ఆ సమయంలో సత్యాన్వేషణలో క్రీస్తును తన స్వంత రక్షకునిగా అంగీకరించి క్రైస్తవుడయ్యాడు. కొన్ని సంవత్సరాలు గడిచాయి. తన ప్రియమైన భార్య పెళ్లైన కొద్ది మాసాలకే కనుమూసింది.

అంతలోనే తన చిన్నారి కూతురికి వైద్యశాస్త్రానికే సవాలుగా మారిన క్యాన్సర్ సోకింది. సొంత ఊరికి వచ్చినా అక్కడ మరోక సమస్య. ఈ భజరంగదళ్ కార్యకర్తల్తో సవాల్! ఏమి చేయాలో పాలుపోక దిక్కుతోచని స్థితిలో తన ప్రార్ధనా గదిలో క్రీస్తు పాదాల దగ్గర కుప్పకూలి తన హృదయ వేదనను యేసయ్యకు కన్నీటితో చెప్పుకున్నాడు. ఒక రాత్రంతా ప్రార్ధనలోనే దేవుని నడిపింపు కోసం కనిపెట్టాడు. “అన్యులముందు నీ సాక్ష్యాన్ని అబాసుపాలు చేసుకోక తండ్రీ, ఇప్పుడు ప్రపంచమంతా మీడియా ద్వారా నన్నే

చూస్తుండగా ఒక  అనుభవాన్ని, ఒక మానవాతీత అద్భుతాన్ని ఆవిష్కరించు ఆదిసంభూతుడా” అంటూ ఆకాష్ ప్రార్థించాడు. తెల్లావారింది ఆకాష్‌కి గత రాత్రి దు:ఖాన్ని ఎవరో చేతితో తుడిచివేసినట్లు అనిపించింది. తన సందేహానికి సమాధానాన్ని ఆ సన్నిధిలోనే అందుకున్నాడు.

దేవుని చిత్తాన్ని తెలుసుకున్నాడు. కార్యసంసిద్ధుడై లేచి నిలబడ్డాడు. ముంబై పట్టణం చేరుకున్నాడు. కపాడియా క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఉన్నతాధికారుల్ని కలిసాడు. వారి సహాయాన్ని కోరాడు. తను అక్కడ పనిచేసే రోజుల్లో తనంటే తనపై అధికారులకి ఎంతో ఇష్టం. క్యాన్సర్ మందు కనుక్కోవడానికి,  తన పరిశోధన కొనసాగించడానికి వారి అంగీకారం కోసం ప్రాధేయపడ్డాడు. వెంటనే వారు అంగీకరించారు. ఇక క్రీస్తు సహాయంతో మొదలైంది ఆకాష్‌కి క్యాన్సర్ మందుకోసం అన్వేషణ.

“ప్రార్ధన...” ఇది ఆకాష్ కూతురి పేరు. చిన్నవయసులోనే క్యాన్సర్‌తో బాధపడుతున్న లోకపోకడ తెలియని అమాయకురాలు. తనను చూసుకోవడానికి ఆయాను నియమించాడు ఆకాష్. ఇక రోజులోని ప్రతిగంట, ప్రతి నిముషం, ప్రతి క్షణం ఆకాష్ అగర్వాల్ సమయాన్నంతా కపాడియా క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లోని   పరిశోధనా గదిలోనే గడిపేవాడు. తనకున్న మేధస్సునంతా, తన జ్ఞానాన్నంతా తన శాస్త్ర పరిజ్ఞానాన్నంతా క్యాన్సర్ కొరకు మందును కనిపెట్టడానికి ఆహోరాత్రులు శ్రమించాడు.

క్యాన్సర్ అనే పదానికి అర్థం లాటిన్‌లో “పీత” (క్రాబ్). పీతలాగా అది అన్ని వైపులకీ పాక్కుంటూ పోతుంది. కాబట్టి దానికా పేరు పెట్టారు. దాదాపు డెభ్భై సంవత్సరాల క్రితం క్యాన్సర్‌తో యుద్ధం ప్రారంభమయింది. కానీ క్యాన్సర్‌కి మందు కనుక్కోవడం కొన్ని “పెద్ద” కంపెనీలకీ, ఇన్‌స్టిట్యూట్‌లకీ ఇష్టంలేదు. ఒక చిన్న మారో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కి ఆరేడు లక్షల రూపాయల దాకా ఖర్చవుతుంది.

బాగా డబ్బున్న వాళ్ళకి వచ్చే ఈ ఖరీదయిన జబ్బుకి ఓ వంద రూపాయల ఖర్చుతో నయమయ్యే మందు కనుక్కోబడితే – అప్పుడింత పెద్ద పెద్ద ఆస్పత్రులూ, ఖరీదయిన ఫీజులు వసూలు చేసే డాక్టర్లు ఏమవుతారు? “కొన్ని చోట్ల” దీన్ని నొక్కెయ్యటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శరీరంలో అవసరమైన జీవకణాలు విపరీతంగా పెరిగిపోయి మనిషిని చంపటమే క్యాన్సర్! దీన్ని నిరోధించాలి అంటే మామూలు జీవకణానికీ, క్యాన్సర్ జీవకణానికి తేడా కనుక్కోవాలి. అలా కనుక్కున్న సైంటిస్టు కోసం భవిష్యత్తులో నోబెల్ బహుమతి సిద్ధంగా ఉంది. మనిషి తనను భద్రం చేసుకుంటాడు, తనను సృష్టించేదేమిటో కనుక్కోవటానికి ప్రయత్నిస్తున్నాడు. లోతుకు వెళ్ళిన కొద్దీ ఈ సమస్య మరింత జటిలమవుతుంది.

ఉదాహరణకు రక్తంలో వుండే ఒక హిమోగ్లోబిన్‌ను తీసుకుంటే, దాని మాలిక్యూలర్ బరువు 67,000. కానీ అందులో వుండేవి నాలుగు ఇనుము పరమాణువులు మాత్రమే. వీటి బరువు (4×56) మొత్తం కణపు బరువులో మూడు వందల వంతు (1/300). మరి మిగతావి? మిగతావన్నీ ఎమినో యాసిడ్స్. ఒక ఎమినో యాసిడ్ బరువు సగటున 120. కాబట్టి ఈ లెక్కన ఒక కణంలో 550 ఎమినో ఆసిడ్స్ ఉండి ఉండాలి.

ఈ విధంగా సైంటిస్ట్‌లు లెక్కకట్టేసరికి ఒక అద్భుతమైన రహస్యం బయటపడినట్టూ అనిపించింది. కానీ 1935లో ఆఖరి ఎమినో అసిడ్ కనుక్కోబడి మొత్తం పంతొమ్మిది రకాల ఎమినో అసిడ్స్ ఉన్నాయని నిర్ధారణ అయింది. సంక్షిప్తంగా వీటిని గ్లెయి–వాల్–లియా–ప్రొహిస్–ఇలా పంతొమ్మిది పేర్లతో పిలుస్తారు.

అప్పటివరకూ మామూలుగా ఉండి, ఒక వయసు వచ్చేసరికి తొందరగా పెరిగే అవయవాలే క్యాన్సర్‌కి గురికావటం గమనార్హం. బాలికల్లో పన్నెండు నుంచి పధ్నాలుగు సంవత్సరాల వయసులో ఆకస్మికంగా పెద్దవయ్యే స్థనాలూ, జననాంగాలో ఆ వయసులో వచ్చే మార్పులూ, పురుషుల్లో ప్రొస్టేట్‌లో వచ్చే మార్పులూ ఇలా తక్కువ సమయంలో పరిణితి చెందే అవయవాలే ఎక్కువ క్యాన్సర్‌కి లోనవుతాయి.

క్యాన్సర్ రంగంలో ఈ విధంగా శాస్త్రవేత్తలు ముందుకు వెళుతున్నారు. ఎంత ముందుకు వెళ్ళినా రహస్యం శోధించటం లేదు. అదంత సులభం కాదు. ఎందుకంటే ఆ రహస్యం కనుక్కున్న మరుక్షణం స్త్రీ పురుషులు లేకుండా జీవోత్పత్తి ప్రారంభానికి అంకురార్పణ జరుగుతుంది.

మనిషి శరీరం కుచించుకు పోయేటట్టూ చేసిన ఆ మూలికలేమిటో వివరించే సత్యం చరిత్ర పుటలలో నిక్షిప్తమై పోయింది.

ఒక సైన్స్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ వ్యాసాన్ని ల్యాబ్‌లో కూర్చొని ఆకాష్ చదువసాగాడు. పెండ్యులమ్‌లా ఊగుతున్న వైరు వైపు చూస్తున్నాడు అతడు. అతడి ముందో బీకరు ఉంది. 1952లో అమెరికల్ సైంటిస్ట్ స్టేన్లీ మిల్లర్ చేసిన ప్రయోగం అది. ఇంకా జరుగుతూనే ఉంది.

భూమి పుట్టిన కొన్ని కోట్ల సంవత్సరాలకి, తదేకమైన సూర్యరశ్మి సోకి యెక్కడో సముద్రగర్భంలో ఒక జీవకణము ఉద్భవించి ఉండవచ్చు. అప్పుడు విశ్వంలో హైడ్రోజన్, హీలియం, ఆక్సిజన్, నియాన్, సిలికాన్, కార్బన్, ఐరన్, సల్ఫర్, ఆర్గాన్ తప్ప మరేమీ లేవు.

ఒక చిన్న బీకరులో భూమి పుట్టినప్పుడు ఏ వాతావరణం ఉందో అదే వాతావరణాన్ని సృష్టించి–నియాన్, ఆక్సిజన్ లాంటి వాటిని అందులో ఉంచి, ఆగకుండా శక్తిని పంపుతూ ఉంటే ఈ మూల పదార్థాల ద్వారా "జీవం" సృష్టించబడుతుందా అన్న ప్రయోగం అది.

"కపాడియా క్యాన్సర్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్" ప్రయోగశాలలో కూర్చున్న ఆకాష్ దీర్ఘాలోచనలో పడిపోయాడు. జీవకణాన్నీ వైరస్ ఎలా నాశనం చేస్తుందో చిన్న కథలాగా చెప్పుకోవచ్చు. వైరస్ వంట్లో ప్రవేశించగానే, దానికి లోపలి జీవకణానికి మధ్య యుద్ధం జరుగుతుంది. వైరస్‌గాని, ఈ పోరాటంలో గెలిస్తే అది జీవకణాన్ని స్వాధీనం చేసుకొని అక్కడ తానే స్వయంగా తన సైనికుల్ని ఉత్పత్తి చేయటం ప్రారంభించటం మొదలు పెడుతుంది.

ఒక కణం రెండుగా చీలటానికి బదులు మూడొందల అపాయకరమైన కణాలుగా చీలిపోవటం ప్రారంభిస్తుంది. అదే క్యాన్సర్ అని కొందరి భావం.

"శరీరంలో ఒక వైరస్ అణువు మూడువందల అపాయకరమైన కణాల్ని సృష్టించే సమయానికి ఒక యాంటీ బాడీని (వ్యతిరేక పదార్థాన్ని) అదే శరీరంలోకి ఇంజెక్టు

చేస్తామనుకోండి, ఏమవుతుంది? ఏ శక్తి జీవాన్ని తయారు చేస్తుందో మనకు తెలియదుగాని ఆ దేవుని ఫార్ములాని అనుసరించే ఆ వ్యతిరేక శక్తికూడా శరీరంలోకి అభివృద్ధి చెంది, వైరస్‌తో పోరాడుతుంది. క్యాన్సర్ నిరోధానికి నేను కనుక్కోబోతున్న మందు అదే అంటూ ఆకాష్ మనసులో గాఢంగా అనుకొన్నాడు" ఆకాష్ అదే పనిగా ఎన్నో గంటలసేపు తన ప్రయోగశాలలో ఎన్నో ప్రయోగ ప్రయత్నాలు చేస్తు తిండి. తిప్పలు కూడా మానేసి అందులోనే లీనమైపోయాడు.

"కష్టాలా, మేఘాల వెనక కలడు నీతి సూర్యుడు క్రీస్తు నిన్ను దృష్టించుచున్నాడు నిన్ను దిగులుపడకు, దిగులుపడకు."

ప్రతిరోజు క్రమం తప్పకుండా ఆకాష్ తన ప్రార్ధనాగదిలో పాడుకేనే క్రైస్తవపాట తనకు గుర్తొచ్చింది. మనసులోనే దేవున్ని ప్రార్ధించసాగాడు. "ఓ దేవుడా ఇప్పుడు నేను ఒక సైన్‌టిస్ట్‌ని జీవితంలో అన్ని రకాలుగా, అన్ని విధాలుగా ఓడిపోయిన అనామకుడ్ని, ఎన్నో సంవత్సారాల నుంచి నా జీవితంలో నీ చిత్తాన్ని గమనిస్తు వస్తున్నాను.

నా భార్యను నీ వద్దకు చేర్చుకున్న దేవుడా...

నా ప్రియాతి ప్రియమైన కూతుర్ని నీ వద్దకు చేర్చుకోబోతున్న దేవుడా... ఎన్నో రోజులుగా, మరెన్నో మాసాలుగా, సంవత్సరాలుగా నిన్ను ఇదే అంశం మీద ప్రార్ధిస్తున్నాను తండ్రి. అన్ని విధాలుగా, ఎన్నో రీతులుగా ప్రార్ధించి, ప్రయత్నించి అలసిపోయిన నన్ను ఒక్కసారి గుర్తుచేసుకో ప్రభువా.

దేవా! యెహోషువ ప్రార్ధిస్తే సృష్టి క్రమాన్నే తలక్రిందులు చేసినవాడా, మోషే ప్రార్ధించగా ఎన్నో వింతలు చూపినవాడు, పాపియైన సంసోను ప్రార్ధింపగా గోతిని చీల్చి నీటిని తెప్పించిన తండ్రీ. దయచేసి ఈ ఒక్కసారి నా కోసం కాదు, మహిమ, ఘనత, కీర్తి ప్రభావం నీకే కలుగులాగున ఈ సమయంలో యావత్తు ప్రపంచం నన్నే చూస్తుండగా, ఈ ప్రయోగంలో నన్ను గెలిపించి నీ నామాన్ని నువ్వే గొప్ప చేసుకో ఘనుడా! తండ్రి, నీకు మూడు గంటలలోగా ప్రార్ధన కౌంట్‌లో "రెమిషన్" ప్రారంభంకావాలి. నువ్వు ఏమి చేస్తావో, ఎలా చేస్తావో నాకు తెలియదు తండ్రీ! సర్వోన్నతుని శక్తి నా చిట్టితల్లిని కమ్ముకొనునుగాక, ఆశ్చర్యకార్యాలు జరిగించే అత్యంత శక్తివంతమైన ఆత్మ శక్తిచే తను

నింపబడును గాక. నమ్మశక్యం కాని గొప్ప మానవాతీత అద్భుతం ఇప్పుడే జరిగించి మహిమను కనపర్చు ప్రభు!

ఈ సమయంలోనే, ఇక్కడే జరుగును గాక. బ్రహ్మాండాన్ని బద్దలు చేసే జ్యోతిర్మయుడా, జగద్రక్షకుడా నీ కృపాహస్తాన్ని చాపు. అందరి యెదట నీ నామాన్ని నువ్వే గొప్ప చేసుకో తండ్రి. ఆకాష్ కంటివెంట ధారపాతంగా నీరు కారుతుండగా భోరున ఏడుస్తూ ఆమెన్ అంటూ తన ప్రార్థన ముగించాడు. కొద్ది సేపటికి తేరుకున్నాడు. తాను ఖచ్చితంగా క్యాన్సర్ మందును కనుక్కనే ఈ ప్రయత్నంలో గెలుస్తాడనే ధృఢ నిశ్చయంతో, కర్తవ్యాన్ని నిర్వర్తించసాగాడు.

ఏదో చేయాలి, ఏదో ఒకటి చేయాలి పాపని బ్రతికించుకోవాలి. ముఖ్యంగా ఈ గొప్ప అద్భుతం ద్వారా క్రీస్తు మహిమపర్చబడాలి. ఇదే ఆలోచనతో ఆకాష్ ల్యాబ్‌లో పరిశోధన చేస్తుండగా తనకు బాగా తలనొప్పిగా అనిపించింది. కాసేపు విశ్రాంతి తీసుకుందామని బైబిల్ తీసుకొని ల్యాబ్ బయటకు వచ్చాడు. బైబిలులో యేసు చేసిన మొదటి అద్భుతం, కానా విందులో నీరు ద్రాక్ష రసంగా మారటాన్ని గురించి చదవసాగాడు. తల్లి మరియ కుమారుడైన యేసుతో "కుమారుడా ఇక్కడ విందులో ద్రాక్షరసం అయిపోయింది" అని చెప్పింది. అందుకు యేసు బానలను అంచులమట్టుకు నీళ్ళతో నింపమన్నాడు. ఇదెక్కడి......చోద్యం! ద్రాక్షరసానికి నీరు ప్రత్యామ్నాయమా? వింత ఏమిటంటే పోసింది నీరు, మోసింది ద్రాక్షరసం. పోసింది ఒకటి మోసుకుపోయింది మరొకటి. అకస్మాత్తుగా ఆకాష్‌కు ఒక ఆలోచన తట్టింది. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తన ప్రయోగశాలలోకి వెళ్ళి తనకు వచ్చిన ఆలోచనను ఆచరణలో పెట్టసాగాడు. తన ప్రయత్నం ఫలించింది.!

పావుగంట......

అరగంట.....

గంట.....

యస్

గ్రాండ్ సక్సెస్. పాప కౌంట్‌లో రెమిషన్ ప్రారంభమయ్యింది. వైద్య శాస్త్ర చరిత్రలో ఒక మరుపురాని అపూర్వ విజయం. క్యాన్సర్ మహమ్మారికి మందు

కనుక్కోబడింది. నెల రోజులు తరువాత ప్రముఖ వైద్యులు పాపకు పరీక్షలు నిర్వహించారు. ఆశ్చర్యం.... కాదు, కాదు అంతుచిక్కని అద్భుతం.

పాపకు క్యాన్సర్ పూర్తిగా నయమయ్యిందని నిపుణులు నిర్ధారించారు, ఆకాష్ అగర్వాల్ పట్టరాని పరమానందంతో దేవున్ని స్తుతించాడు. తనకు తిరిగి అవకాశాన్ని కల్పించి తన ప్రయోగ విజయానికి సహకరించిన "కపాడియా క్యాన్సర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్" ఉన్నతాధికారులందరికి కృతజ్ఞతలు చెప్పి వారివద్ద సెలవు తీసుకున్నాడు.

7-8-2012

కర్నూలు రైల్వే స్టేషన్.....

తన చిట్టితల్లి ప్రార్థనను వెంటపెట్టుకొని ఆకాష్ రైలు దిగాడు.

మరో అద్భుతం.....!

తను చూస్తుంది నిజమా, కాదా అనే సందిగ్ధంలో ఆకాష్ అలాగే నిలుచుండి పోయాడు, రైల్వే ఫ్లాట్ ఫాం మీద, కొన్ని నెలల క్రితం పాపకు క్యాన్సర్ నయం కావటాన్ని గురించి తనతో ఛాలెంజ్ చేసిన బజరంగదళ్ కార్యకర్తలు, ఇంకా మరెందరో పట్టణ ప్రముఖులు పూలమాలలతో అక్కడ ఉన్నారు.

"పాష్టరుగారు ఒకప్పుడు మిమ్మల్ని మీ దేవుడ్ని అవమానించినందుకు దయతో నన్ను క్షమించండి. మీరు సాధించిన ఈ ఘనవిజయాన్ని బట్టి ఇప్పుడు మేమంతా యేసే నిజదేవుడని నిస్సందేహంగా నమ్ముతున్నాము. 30 మంది కార్యకర్తలమైన మేము రేపు వచ్చే ఆదివారం మీ చేత బాప్తిస్మం తీసుకోబోతున్నాము. మారిన పాపిలా నన్ను మీ సంఘంలోకి చేర్చుకోండి అయ్యగారు."

ఆకాష్ ఆనంద భాష్పాలు రాల్చాడు.

ఆకాష్ కూతురు ప్రార్థన వచ్చి రాని మాటలతో (Praise The Lord) అని అరిచింది.

"ఆకాశము నుండి మన్నాను పంపిన ఆ దేవుని స్తుతించెదము.... బండ నుండి మధుర జలమును పంపిన ఆ యెహోవాను కీర్తించెదము".......

**ఆమెన్, హల్లెలూయ.....**

# దేవుని హృదయంతో మన హృదయాల ఐక్యత

**మిఖాయేలు హిన్‌సన్.**



"నీ హృదయములో నుండి జీవధారలు బయలుదేరును. కాబట్టి అన్నిటి కంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము". –(సామెతలు 4:23)

నా పేరు మిఖాయేలు. నేడు నేను దేవుని నామంలోఅద్భుతాలు చేయు విశ్వాసిగా నిలిచాను. గాని గతంలో యీ అద్భుతాలు, స్వస్థతలు పొందుటకు తాళము చెవి ఏదనగా వ్యక్తిగత హృదయ స్వస్థత అని స్పష్టంగా గ్రహించాను. హృదయమునకు స్వస్థత కావాలని చాలామందికి అవగాహననేది లేకుండా జీవిస్తారు.

నా జీవితంలో నా హృదయమంతా చీకటి మయంగా నిలిచినట్లుగా నేను గ్రహించలేనివానిగా గతం గడిపాను. నేనైతే దేవునికొరకే జీవిస్తున్నాననియు, నా కుటుంబాన్ని ప్రేమిస్తున్నానని తలంచేవాడిని. సంపూర్ణ కాలము సేవలోనే గడిపేవాడిని. సేవాకాలంలో గ్రుడ్డివారు చూపుపొందుట, కాన్సర్లు స్వస్థపడుట సంభవించినను, నా పక్షంగా గొప్ప అనుభవాలు ప్రార్ధించిననూ సంభవించుటలేదని తలంచేవాడిని. నా ప్రార్ధనా ఫలితంగా ఒక మూడురోజుల పాటు నాలో ప్రత్యేకత పరివర్తన దినాలుగా మరపురాని రోజులుగా అద్భుత మార్పును మేల్పొలుపగా ఆత్మీయ ఉజ్జీవాన్ని చవిచూచాను.

నాకు కలలేమి రాలేదు. ఆయన సన్నిధి పూర్తిగా అనుభవించాను. నిస్వార్ధమైన అనుభవంతో పాటు క్రీస్తు స్వచ్ఛంద స్వరూపాన్ని, నైజాన్ని అనుభవరూపంగా తెలుసుకున్నాను. అత్యానంద భరితుడనై దేవుని ప్రసన్నత ఆయన సన్నిధి సమృద్ధిగా అనుభవించాను. అంతేకాదు దేవుని న్యాయ తీర్పునుగూర్చి చాలా భయము కల్గింది.

నాలో నున్న అంధకారము గూర్చి భయంతో ఆయన మహిమ ఎదుట నిలువలేకపోయాను. నా పరిసరాల చుట్టూ ఆవరించిన వెలుగు ప్రభావానికి నా హృదయమును తేటగా చూచాను. నా జీవితమంతా సినిమారీలువలె కన్పించసాగింది. నా బుద్ధి పూర్వకంగా మాట్లాడిన మాటలు, నా ప్రవర్తన మొత్తము నాకు జ్ఞాపకము చేసి

నాముందుంచబడింది. గతంలో నా చీకటి జీవితానికి ఆధారమేమో గ్రహించలేని వాడిగా అంధుడనయ్యాను. నేనెంతో మంచి వ్యక్తినని భ్రమపడ్డాను. నా జీవితాన్ని దేవునికి అంకితము చేసుకున్నానని తలంచాను. నా ఊహలన్నీ కేవలము చెడ్డవని నమ్మి చాలా సిగ్గుపడ్డాను.

ఇక పవిత్రమైన దైవసన్నిధిలో నిలుచుటకు కూడా అనర్హుడనని తలంచాను. నా చీకటి జీవితం నుండి విడుదల పొందకపోతే పూర్తిగా నశించిపోగలనని తలంచాను.

దేవుడు ప్రేమామయుడు గనుక నా జీవితాన్ని చూపించి నేను సరిచేసుకోగలనని అభిలషించాను. ఆయన వెలుగును నేను ప్రతిబింబించాలని అత్యాసక్తి కల్గి యున్నాడని సంపూర్ణంగా గ్రహించాను. నేనే కాదు ప్రతి వ్యక్తి అట్టి అనుభవం పొందాలని దేవుని చిత్తమైయున్నది. నాకు వివరించడానికి చాలాకాలం పట్టుతుందని నా భావం. నా హృదయస్థితిలో గణనీయమైన మార్పును ఆమూడు రోజులలో పూర్తిగా పొందాను.

నాలో ఈ గొప్ప మార్పు నా ముఖకవళికలలో ఉత్తేజాన్ని నా చుట్టూనున్న ప్రజలు గమనించారు. నాలో దాగిన స్వార్థము, కఠిన మనస్సును పూర్తిగా తొలగించుకో గల్గాను. నా హృదయ వాంఛ యితరుల సంక్షేమాన్ని కోరునట్లు క్రీస్తుప్రేమ నాలో ఉ ప్పొంగిపోయింది.

గత ప్రవర్తన మారి మరింత ప్రేమ పాత్రుడిగా మారిపోయాను. నా ప్రవర్తన ఎట్లు మారిందనగా ఉన్నపాటున యితరులను అంగీకరించి వారిని అతిదయతో ప్రేమతో చూడాలనే అవసరత నాకుందని నాలో ప్రేమజ్వాల రగిలి దహించివేయసాగింది.

నా కింత విశాల హృదయముంటుందని, ఎందరిలో ప్రేమించగలనని గతంలో గ్రహించలేకపోయాను. పాపస్థితిలో నున్నవారిని గద్దించి గాయపర్చేవాడిని గాని మార్పు తర్వాత వారిని ప్రేమతో సరిచేయుటకు ప్రేమించుటుకు కారంభించసాగాను.

యిదే నా గొప్ప మారుమనస్సు అనుభవము. ఏ కొలతతో యితరులను ప్రేమిస్తామో దేవుడు కూడా అంతే ప్రేమిస్తాడు. దేవునినే ప్రప్రథమంగా హృదయంలో ప్రతిష్ఠించుకొని ప్రథమస్థానాన్నిచ్చి రెండవదిగా యితరులను ప్రేమించుట అవసరమని తెలిసింది.

ఆమార్పు తర్వాత క్రీస్తు స్వరూపము నాలో ఏర్పడుచున్నది, దానికై ప్రసవవేదనగా నున్నదని పౌలు తెల్పినట్లుగా క్రీస్తు హృదయభారము నాలో నిలిచింది. ఆయనవలె ఆలోచించుట, భావించుట, ప్రేమించుట, ఆయన పాపాన్ని ద్వేషించిన రీతిగా ద్వేషించుట,

నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించాలనే అత్యాసక్తినాలో ఉద్భవించింది.

యితరులను ప్రేమించుట ద్వారా దేవుని ప్రేమించగలము. అవి విభిన్నాలయిననూ వాటిని విభేదించలేము. మనహృదయము దానిని విభజించి గీతగీయలేము. దేవుని స్వరూపాన్ని ప్రతిబింబించుట అనగా దేవునితో సహవాసముండుట వలననే అది సహజంగా లభిస్తుంది. టి.వి. ఛానల్స్ మార్చినట్లు మన సహజ మనస్తత్వాన్ని త్వరగా మార్చుకోలేము. చాలామంది అలవాట్ల ద్వారా, ఆటపాటలు టెలివిజన్ ద్వారా నేర్చుకోవాలనుకుంటారు. వారిలో ప్రేమ, శాంతి, ఆనందం, తృప్తి సమృద్ధిగా నిలిచివుండవు. కొందరు యితరుల జీవితాల ద్వారా తెలుసుకోవాలని ఆశిస్తారు.

కొందరు తల్లిదండ్రులు పిల్లలలో వారి ఆదర్శాలు నెరవేరాలని కోరుకుంటారు. చాలామంది ప్రయత్నించి ప్రేమశాంతి సంతోష సమాధానాలు పొందామని భ్రమలోనే వుంటారు. ఏదో కొరత వారి జీవితాల్లో నిలిచి వుంటుంది. అది తెలుసుకొని పరిపూర్ణ ఆనందం, శాంతి, ప్రేమ ప్రతివిశ్వాసి పొందాలంటే తెలుసుకోవలసిన కొన్ని సత్యాలున్నాయి.

1. క్షమించలేని జీవితం విషపూరితమైనది:– క్షమించలేని జీవితాన్ని బట్టి ఒకరి జీవితంలో ఒత్తిడి, ఆతృత, నిరాశ, కోపము, పగ నిలుస్తాయి. అది దేవుని స్వరూపంలో మారుటకు కుదిరే పనికాదు. క్షమించలేని మనస్సు ఎట్లుండుననగా విషం త్రాగినదానితో సమానము. తప్పక రోగిగా మారిపోతారు. క్షమించలేని వారమైతే మనలో చీకటి నిలిచివుంటుంది. ఎంత క్షమించగలమో దేవుడు మనలను అంతేక్షమిస్తారు.

ఒకవిధంగా మనలో సంశయం రావచ్చును. అదేదనగా మనము యితరులను క్షమించగలము గానీ వారుకూడా మనలను క్షమించాలికదా! నీవు క్షమించుట నీకే మేలుకరము. నీ మనస్సు ప్రశాంతంగా మారిపోతుంది. యితరులు క్షమాపణ అడగాలి అనే పంతంతో కూడిన భావాలు దూరమయిపోతాయి. గతంలో పాత నిబంధన కాలంలో యాజకుని వద్ద అమాయకమైన పాపరహితమైన జంతువును బలి అర్పించేవారు. పాపభారము ఆ గొర్రెపిల్లపై మోపి చంపి పాపపరిహారం పొందేవారు. పాపమునకు జీతం మరణము గనుక మన పాపాలకు ప్రతిగా జంతువు మరణించగా మనకు విమోచన లభించునని నమ్మిక. అదే సిద్ధాంతపరంగా మన పాపాలను సిలువలో తన రక్తము చిందించి క్రీస్తు మరణించి మనలను పాపములేని పవిత్రులుగా మార్చారు. ఇక మన పాపాలనెన్నటికీ గుర్తు చేసుకొనలేరు. మనలో క్షమించలేని మనస్సు వున్నచో ఈ ప్రార్థన చేయండి.

పరలోకపు తండ్రీ, నా ఎదుటివాడు నాపట్ల పాపంచేసాడు. గనుక యేసునామంలో మెస్సియ్యా,ఈ పాపన్ని నీకుమారుడైన యేసు సిలువలో స్వీకరించి శాశ్వతంగా నాకు క్షమ దయచేయండి. వారిని క్షమించండి. నీ కృపాసింహాసనాన్ని ఎదుర్కొనే వేళలో నిత్యత్వంతో వారిపట్ల ఎట్టి నేరారోపణ నేను చేయకుందును గాక. వారిని క్షమించి విడుదల చేయండి. వారికి సర్వసమృద్ధి ప్రసాదించండి. ఆశీర్వదించి సర్వదా మీరు కాపుదలనియ్యండి. నీవు ప్రేమామూర్తివి. నీ త్యాగం నీ మరణం ద్వారా గొప్ప క్షమ లభించినందున నీకు వందనాలు. యేసునామమున ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

యీ రీతిగా ప్రార్థిస్తే మన జీవితాలు మారిపోతాయి. యదార్ధంగా చేసే ప్రార్ధనలను బట్టి మధురమైన దేవుని ప్రసన్నత సన్నిధి అనుభవిస్తాము. అసాధారణమైన దేవుని కృపలో నిలిచి ఆనందంతో తృప్తితో జీవించగలము.

2. క్షమాపణ కొన్ని సందర్భాల్లో తక్షణ స్వస్థత నిస్తుంది:- క్షమాపణ ప్రార్థన చేసిన సమయాల్లో రోగగ్రస్తులు తక్షణము స్వస్థత పొందుట, అసాధారణ అద్భుత సంఘటనలు సంభవిస్తాయి. గతంలో పొందిన శాంతి, నెమ్మది ప్రార్ధనా ఫలితంగా పొందామని స్పష్టంగా సాక్ష్యము చెప్పగలరు.

నా జీవితంలో ఒక స్త్రీ పట్ల జరిగిన అద్భుత మేమనగా ఆమెకు చాలా విపరీతమైన వీపునొప్పి వుండగా ఆమెను నడిపించుటకు కనీసము కూర్చొనబెట్టుటకు సహాయము అవసరమయ్యేది. ఆమెతో పాటు ఎందరో భక్తులు ప్రార్థించారు. ఎన్నో రకాల వైద్య సహాయాన్ని ఆశ్రయించింది. ఆమె వయస్సుకు  మించి ఒంగిపోయిన వృద్ధురాలివలె కన్పించేది. ఆమె భర్తకు ఆఫీసులో పనిచేసే సెక్రటరీతో అక్రమసంబంధము వల్ల విచ్ఛిన్న కుటుంబంగా విడాకులద్వారా ఒంటరిగా జీవించేది. భర్త చేసిన మోసము ఆమెను తీవ్రంగా మానసికంగా వ్యధకు గురిచేసింది. క్షమించలేకుండా జీవించేది.

నేను ఆమెకొరకు క్షమాపణ పద్ధతి తెలిపి ప్రార్థించగా నాతో ఏకీభవించి తన భర్తను క్షమించమని నిజాయితీగా ప్రార్థించింది. అద్భుతంగా ఆమెలో పగచల్లారింది. నావైపు ఎంతో ప్రశాంతంగా ఆనందంతో చూడగా, గతంలో ఆమెముఖంలో విచార భయాలన్నీ సమసిపోయి ఎంతో యవ్వనంగా ప్రకాశవంతమైన వదనంతో కన్పించి ఆశ్చర్యం కల్గించింది. అత్యానందంతో కుర్చీనుండి లేచి గంతులు వేయసాగింది. ఆమె శారీరక నొప్పులన్నిటినుండి విడుదల పొందింది. ఆమె తన పిల్లలతో కూడా సమాధానపడి ఆనందంతో జీవిస్తుంది.

3.క్షమాపణ తీవ్ర అలసట నిరాశ నుండి విడుదల నిస్తుంది:- మరొక స్త్రీ తన భర్తకు దూరంగా జీవిస్తూ తన హృదయంలో ఖాళీ వుండగా ఏమీ కావాలో ఆమెకు అగమ్యగోచరంగా ఉండగా తన హృదయం చుట్టూ గోడ కట్టుకొని వుంది. అదే స్థితి జైలులో బంధించిన రీతిగా నిరాశ, ఒంటరి తనంతో నలిగిపోయింది. తన స్వకీయులందరికీ దూరంగా ఒంటరిగా నుండగా ప్రార్థించగానే గొప్ప విడుదల ద్వారా గొప్ప ఆనందం పెల్లుబికింది. ఆమె కుడా పశ్చాత్తాప ప్రార్థన క్షమించమనే ప్రార్థనకు జవాబు లభించింది. క్షమాపణ అనేక రీతులుగా బాధింపబడిన వారికి నెమ్మదినిస్తుంది. క్షమ కుటుంబ వ్యవస్థలో విచ్ఛిన్న వివాహాలను సరిచేస్తుంది.

ఒక స్త్రీ తన భర్తను మొదట ప్రేమించిన రీతిగా క్షమించలేక ప్రేమించలేక భర్తపై ఎన్నో నెపాలు చెప్తూ విసుగ్గా వుండేది. ఆమె కొరకై ప్రార్థించగా క్షమాపణ ద్వారా గొప్ప నెమ్మది శాంతి ఆనందం పొందింది. కొంతకాలము తర్వాత భర్తలో మార్పుకలిగింది. ఇద్దరూ అన్యోన్యతతో దేవునికి అతిసన్నిహితులయ్యారు.

మంచి పుస్తకాలు చదువుటద్వారా క్షమాపణ ప్రార్థన ద్వారా చాలామందిలో మారుమనస్సు క్షమను పొంది గొప్పనెమ్మదితో నున్నామని ఇమెయిల్ ద్వారా తెలియజేస్తున్న విషయాలు గ్రహించగల్గుచున్నాము.

4. దేవుని యందలి ఆనందం బలాన్నిస్తుంది:- దేవునితో అతి సన్నిహితంగా జీవిస్తే గొప్ప సంతోషంతో శాంతితో జీవించగలము. అపజయము పొందుతామన్న భయం దూరమవుతుంది. ప్రతి వ్యక్తిలో క్రీస్తుప్రేమ కన్పిస్తుంది. మన దగ్గరలోనున్న ప్రతివారిని సమృద్ధిగా ప్రేమించగల మనస్సు కల్గుతుంది. నా జీవితంలో క్షమాపణ ప్రార్థన చేస్తూ వుండగా తృప్తితో నా ఆత్మ నిండిపోయింది. దిగుళ్ళన్నీ ఎగిరిపోయాయి. అసాధారణ అద్భుత శాంతి ఆవరించింది. సమస్యలున్నాయి గానీ అద్భుతంగా దూరమయ్యాయి. ప్రతి ఒత్తిడి నుండి నిరాశ బాధ భయాందోళన నుండి ఆతృతల నుండి ప్రార్థన ద్వారా క్షమించుట ద్వారా విడుదల పొందగలమని స్వీయసాక్ష్యము ద్వారా నిరూపించగలను.

నా జీవితంలో నేను గ్రహించిన సత్యమేమనగా దేవుని రాజ్యము మన మధ్య మన హృదయంలోనే ఉంటుంది. సాధారణంగా మనుష్యులు ఉద్యోగము, ఆస్థిని బట్టి గుర్తింపు పొందాలి. ఆయన స్వరూపంలోకి మారాలి. ఆయనను బట్టి దేవుని బిడ్డలమనే గుర్తించుట చాలా విలువైనది. దేవుని కొరకు మనమేమి చేస్తున్నామోనని కాదు గానీ

దేవునితో మనమేమయి వున్నామో అది చాలా ప్రాముఖ్యమైనది. క్రీస్తు మన మెస్సియగా ప్రభువుగా నుండాలి అదే గొప్ప భాగ్యము.

నేను క్షమ దేవుని నుండి పొందగానే తృప్తిగల భావం నా ఆత్మను నింపేసింది. నిరాశ నానుండి దూరమైంది. సమస్యలు తప్పవుగానీ అసాధారణ అద్భుతరీతిగా దేవుని ద్వారా సమసిపోతాయి. దేవునితో నడుచుట చాలా సులభసాధ్యం కాగలదు. క్షమనుగూర్చిన ప్రార్ధన చేయుట ద్వారా అద్భుత నిరాశ, సందేహము, భారాలు నిద్రలేమి సమస్తము దూరమవుతాయి. ఒకసారి నేను రోడ్డుమీద నడుస్తూ, ఒక వ్యక్తిని కలిసాను. గతంలో ఏనాడూ నేను చూడలేదు. “అయ్యా దేనికి చింత వద్దు. అన్నీ సమగ్రంగా జరుగుతాయి భయపడకు” అని తెల్పాను. నా మనస్సులో ప్రేరేపణ వల్ల ఆరీతిగా చెప్పాలనిపించింది. ఆ వ్యక్తి ఏడుస్తూ ఆదరణ పొంది కృతజ్ఞత తెల్పాడు. దేవుని ప్రేమలేఖలే బైబిలు వాక్యంలో వాగ్దానాలుగా నమ్మి మన హృదయాలకు సందేశాలనివ్వగలది. బైబిలు మాత్రమేనని గ్రహించాలి.

ప్రతి దినము దేవుడిచ్చిన క్రొత్తదీవెన. క్రొత్త అవకాశంగా ఆనందించవలసిన దినము. ఈ లోకంలో ప్రత్యేక ఉద్దేశ్యముకై, మనలను పుట్టించారు. ఆయన నిన్నూ ప్రేమిస్తున్నారని నమ్మాలి. నా సేవలో 10 సంవత్సరాల వయసున్న బాలుడు స్వస్థత కూటాలకై వచ్చాడు. కాలు ఒక అడుగు పొట్టిగా నుండగా తొడుగు ధరించాడు. ప్రార్ధన తర్వాత అద్భుతంగా కాళ్ళు రెండూ ఒకే సైజుగా నిలిచి ఆశ్చర్యం కల్గించింది. ఒక అడుగు పొడవు పెరుగుట గొప్ప అద్భుతము. అవయవాలు నిర్మించగల అద్భుత దేవుడు మనకున్నాడు. మరొకసారి ఒకసారి చిన్నపాపకు కణితి ఏర్పడింది. ప్రార్ధన ద్వారా ఆ కణితి మాయమయింది. డాక్టర్లు ఆశ్చర్యపడ్డారు. మరొక స్త్రీ కళ్ళలో రెటీనాలో వ్యాధివల్ల గ్రుడ్డిదయింది. నేను కళ్ళను నొక్కిపెట్టి ప్రార్ధించాను. వెలుగు కిరణాలు కన్పించాయని తెల్పింది. రెండవసారి ప్రార్ధించగా మనుషులు నీడలాగా కన్పించారని తెల్పింది.

మూడవసారి ప్రార్ధించగా పరిపూర్ణంగా కళ్ళు తెరిచి బైబిలు ఆక్షణంలో చదువగల్గింది. ఊపిరిపిల్చుట ఎంత సహజమో స్వస్థతలు పొందుట అంతే సాధ్యమని దేవునితో సహవాసం చేసిన తర్వాత తేలిగ్గా గ్రహిస్తాము.

క్షమించుటకు యీ చిన్న ప్రార్ధన చేయండి

"పరలోక మందున్న మా తండ్రీ, నాలోనున్న ఆత్రుతలు, భయాలు, దిగుళ్ళన్నీ నీకు సమర్పిస్తున్నాను. నీ సిలువ చెంతనే నా బాధలన్నీ పెట్టుకొంటున్నాను. నీ అర్పణగా నీకే సమర్పిస్తున్నాను. ఇక నేనే విషయాలు నాలోనుంచుకొని బాధపడలేను. అవన్నీ మీకే యిచ్చేసాను. నా హృదయ మంతటిలో నిన్ను ప్రేమించి నీతో సన్నిహిత సంబంధము ఏర్పరచుకుంటున్నాను. నీవే నా చేయినందుకొని నాకు సర్వమూ బోధించండి. యేసునామంలో నిన్ను వెంబడించి మెస్సయ్యాగా నా హృదయ పీఠంపై ఆసీనులు కండి. నీ నామములో నా జీవితాన్ని సర్వస్వాన్ని నీకే సమర్పిస్తున్నాను. సర్వచిత్తమిక నీదే. యేసు పవిత్రనామంలో ప్రార్థిస్తున్నాను. నా సాక్ష్యము అనేకులకు మేల్కొలుపుగా దీవించండి". ఆమెన్.

మంచి స్కూలు వెదకలేము
మంచి డాక్టరు వెదకలేము
మంచి యిల్లు వెదకలేము
కొత్త వ్యాపారంలోమెళకువలు  వెదకలేము
సమాధానం సంతోషం సమాధానం వెదికితే రావు
వెదకి రక్షించడానికి వచ్చాడు
పాపమునుండి విడిపించి విశ్వాసంతో నడిపించాలని
మనల్ని వెదకి రక్షించడానికి వచ్చాడు
మనము వెదకకుండా ఆయనే వెదకుతున్నారు
మతంలో చేరారా?
కులం మతంకు చెందిన వారం కాదు
సంతోషాన్ని సమాధానాన్ని క్రీస్తుప్రభువు మనకిస్తారు

# మనోభావాల ఉద్రిక్తత నుండి విడుదల

**డాక్టరు ఆర్ట్ మేథియాస్**



"తెలివి గల వారికి వారి తెలివి జీవపువూట. మూఢులకు వారి మూఢత్వమే శిక్ష" -(సామెతలు 16:22)

క్రైస్తవ విశ్వాసంలో స్వస్థతలు పొందాలంటే క్షమించుట ప్రాధాన్యత వహిస్తుంది. దైవికమైన బైబిలు ఆధారంతో క్షమాపణా పద్ధతులను తెలివిగా అన్వయించుకో గల్గితే అసాధారణ అద్భుతాలు పొందగలము. ఈ సూత్రాధారంగా అంగవైకల్యము గలవారు, గ్రుడ్డివారు, చెవిటివారు స్వస్థత పొందుట. వింత అద్భుతాలు లభిస్తాయి.

డాక్టరు ఆర్ట్ మాథియాసి అనే క్రైస్తవ విశ్వాసి. తన స్వస్థతా ప్రయోగ యాత్ర ఆరంభించక ముందు అనారోగ్యము పాలయ్యాడు. బైబిలులో స్వస్థత గూర్చిన వాగ్దానాలన్నిటిని తరచి చూచాడు. మానసిక శారీరక ఆరోగ్యం గూర్చి సరియైన అవగాహన కల్గి దేవునికి అత్యంత సన్నిహితుడయ్యాడు.

ఆయన చేసిన పరిశోధనలో గ్రహించిన సత్యమేమనగా పశ్చాత్తాపము క్షమ రెండు ద్వంద్వ విషయాలుగా శారీరక స్వస్థతనిచ్చుటలో ప్రముఖ పాత్ర వహిస్తాయి. వీటి వలన సాతాను ఆరోగ్యంపై దాడిచేస్తూ పగ, అవమానము, విచారము, నిరాశ కల్గించేందుకు ఆధారమవుతాయి. యీ విభిన్న విచ్ఛిన్న శక్తులను జయించాలంటే క్షమించుట పశ్చాత్తాపపడుట ప్రధాన ఆధారాలని గ్రహించి ఆయన బలహీనతలనుండి సంపూర్ణంగా విడుదలపొందారు.

ఆ తదనంతరము వెల్‌స్ప్రింగ్ మినిష్ట్రీస్ (Well Spring Ministries) ఆరంభించి అనేకులకు ఆలంబనగా, ఆదరణ స్వస్థతనిచ్చే ఆశ్రయ స్థానంగా ఆయన సంస్థ గణనీయ సేవలందిస్తుంది.

ఆర్డ్ మేధియాస్ గతానుభవం:- అది 1997వ సంవత్సరము ఆర్ట్ గారికి మెడ చాలా గాయపడింది. ఆ తర్వాత కొన్ని నెలలలో మెడనొప్పి చాలా తీవ్రమయింది. అతని చేయి

క్షీణించింది. ఆపరేషన్ చేసినను 4 ప్రాంతాలలో వింతబాధతో బాధింపబడ్డాడు. చాలా విపరీతమైన బాధలకు దారి తీసిందని చాలా శ్రమ పడ్డాడు. కనీసం తినాలంటే చాలా శ్రమపడవలసి వచ్చేది. భోజనములో తినే పదార్థాలు పదేవికాదు. నాలుగు రకాల పదార్థాలు మాత్రమే తినగల్గేవాడు. శరీరములో చర్మము బలహీనమై బాధించగా బట్టలు ధరించుట కూడా బాధించేది. కాలివ్రేళ్ళు మంటగా ఉండేది. స్పర్శ లేకుండా వుండేది. స్పర్శలేని స్థితి చేయంతా ప్రాకిపోయింది. దగ్గరలో నున్న ఆస్పత్రికి వెళ్ళాను. డాక్టర్లు ఆయన రోగానికి క్రొత్త పేట్టారు "Small fiber neuropathy" చిన్న నరాల న్యూరోపతి బలహీనత శరీరమంతా ఆవరించగలదు. 2 సంవత్సరాలలో వ్యక్తిని మరణానికి అప్పగించగలదు. సంఘంలో పెద్దలను ప్రార్థించమని ప్రాధేయపడ్డాడు. వేర్వేరు వైద్యుల ద్వారా విభిన్నమైన వైద్య సహాయము ఆశ్రయించిననూ ఏమాత్రము నెమ్మది రాలేదు. భయంకర బాధ నొప్పితో పాటుగా భయం, ఆందోళన ఆవరించాయి.

దేవునికి ప్రతివ్యక్తి పట్ల ప్రత్యేకమైన ప్రణాళిక ఉంటుంది. ఆయన కొరకే ప్రత్యేక స్వస్థత సాక్ష్యముగా ఆయన సోదరి దైవిక స్వస్థతాశక్తితో మెదడులో కణితలు నుండి విముక్తి పొందింది. ఆమెకు కల్గిన స్వస్థత కేవలము క్షమించమని ప్రార్థించుట ద్వారా పొందిన అనుభవం ఆమె సోదరుడు పొందాలని ప్రోత్సహించింది.

ఆర్ట్‌గారు బైబీలు లేఖనాల్లో స్వస్థతను గూర్చి తరచి తరచి పరిశోధించసాగాడు. స్వతహాగా మంచి క్రైస్తవుడిగా జీవించి, క్రైస్తవ సంస్థలో అధిక ప్రాధాన్యత పొందగా చనిపోవు స్థితి తనకే ఎందుకు సంభవించిందని కుమిలిపోయాడు. క్రీస్తును రక్షకునిగా స్వీకరించిన వెంటనే క్రీస్తు యొక్క క్షమాపణపొందినని నమ్మాడు. క్రీస్తు రక్తం ఆయనను ఆవరించి యుండగా ఆయనకు బాధ ఎందుకు సంభవిస్తుందని వాపోయాడు.

ఒకరి ఆత్మీయ జీవిత స్థితిని బట్టి శరీరంలో లోటు సంభవించగల పరిమాణం సూచించే భారముగా గ్రహించగలమని బైబిలు స్పష్టంగా బోధిస్తుంది. బైబిలు వాక్యం

(1 యోహాను 1:2)

(హెబ్రీ 12:12-15)

మన మనస్సులో దాగిన పగ, యితరుల పట్ల కోపంగాని ఏహ్యాభావం గాని అది శరీర ఆరోగ్యం పై ప్రభావము చూపిస్తుంది. ఆ చెడు ప్రభావాన్ని త్రవ్వి తీసివేసుకొనకపోతే దేవుని కృప మనల్ని తాకదు. పరిశుద్ధాత్మ సహాయంతో ఆయనలో నున్న భావాల్ని గుర్తించి దాగిన భయాల్ని, మర్చిపోయిన క్షమించరాని అపరాధాలన్నీ

దేవుని ఎదుట ఒప్పుకొని విడిచిపెట్టదలచాడు. దేవునికి ఆయన నిర్ణయించిన సదుద్దేశమును గ్రహించినందున ఆయన ఆరోగ్యం క్రమంగా మెరుగయ్యింది. అంతేకాదు సైతాను మనపై దాడిచేసే పరిస్థితుల గూర్చి సరియైన అవగాహనతో బైబిలులో దాగిన సత్యాలు వెదికాడు. (ఎఫెస్సీ 6:12)

క్రీస్తు జీవించిన కాలంలో సైతాను ప్రభావంతో బాధింపబడిన వారిని విడిపించారు. ప్రతి క్రైస్తవుడు సైతాను శక్తులనుండి విడుదలపొందాలి. (2 తిమోతి 1:7)

పిరికి ఆత్మ ఉండరాదని పౌలు తెల్పాడు. సైతానును ఎదిరించాలి అతను పారిపోతాడు అని తెల్పాడు. సరిగ్గా 1999 జనవరి నాటికి అతనిలో బలహీన పాపములన్నీ సమసిపోగా సంపూర్ణ స్వస్థత లభించింది. యేసునామంలో సైతాను శక్తులనెదిరించి, పిరికి ఆత్మను తొలగించుకోగానే అతనిలోనున్న శారీరక బలహీనతలన్నీ పోయి సంపూర్ణ ఆరోగ్యం లభించింది.

ఆర్ట్ మేథియాన్ గారు ఎరిగిన వారందరూ ఆయన పొందిన స్వస్థతను చూచి అమితాశ్చర్యంతో నిండిపోయారు. నాలో ప్రకాశవంతమైన ఆరోగ్యకరమైన వికసించిన ముఖమును గమనించి అవసరతలో నున్న వారికోసం ప్రార్థించమని వేడుకున్నారు.

స్వస్థతకు రెండు కారణాలు చెప్పుకోవాలి. ఒకటి పశ్చాత్తాపము, రెండవది క్షమాపణ అనే చెప్పాలి. ఆయన పరిచర్యలో వీటిని ప్రయోగించి యేసునామంలో క్యాన్సర్లు, మూర్ఛలు, గుండెజబ్బులు, అనారోగ్యము మొదలగు అనేక రోగాల నుండి స్వస్థత పొందగల్గారు. మన హృదయము దేవునితో సరియైనప్పుడు నివారణ చెందని రోగాలుండవు. సకల రోగాలతోపాటు భయాలు, పగ, మానసిక గాయాల నుండి కూడా విముక్తి పొందగల్గారు.

ఒక వ్యక్తికి ప్రమాదంలో కళ్ళు పాడయి దృష్టిలోపం కలుగగా ప్రార్థన ద్వారా తక్షణ స్వస్థత లభించింది.. మైగ్రేన్ తలనొప్పి గల వ్యక్తికి ఆ బాధ నుండి విడుదల కల్గింది. కొందరు చెవుడుగలవారు స్వస్థత పొందారు. ఎనిమిదిమంది గ్రుడ్డివారు చూడగల్గారు. క్షమించుట ప్రేమించుట ద్వారా గొప్ప స్వస్థతలు లభించాయి. విధేయత అవసరము. పాపము దేవుని నుండి మనల్ని దూరపరుస్తుంది. కొందరు మానసికంగా బాధించి గుండె గాయాల్ని చేయుట ద్వారా గుండె జబ్బులు ఏర్పడుట గ్రహించారు. కొందరు వారికి కల్గిన అస్వస్థత బాధను బట్టి దేవుని నిందించుట ద్వారా వ్యాధి కల్గుట జరుగుతుంది. వ్యాధులకు కారణము సైతాను శక్తి ప్రభావమే. 3 యోహాను 1:2

## మన జీవితాల్లో పగను దూరపర్చుకొనుట చాలా అవసరము.

1. స్వస్థతకై సోపానాలు :- శారీరక, మానసిక, భావోద్రేకం పాపాల పర్యవసానమే అనారోగ్యము. క్షమించలేని స్థితిని బట్టి దేవుని శక్తి ప్రభావము శరీరంలో ప్రవేశింపనేరదు. దేవునికి విధేయులము కానిచో దేవుని శక్తి ప్రభావానికి తీవ్ర ఆటంకం కల్గుతుంది. చిన్న తప్పులు కూడా మనలో చేరనీయరాదు.

ఎపెస్సీ 4:27

అపవాదికి చోటియ్యరాదు. పాపపు తలంపులన్నీ పారద్రోలిన తర్వాత పరిశుద్ధాత్మను ఆహ్వానించాలి. పరిశుద్ధాత్ముని నడిపింపు ద్వారా మన పరిస్థితిని స్పష్టంగా గ్రహించాలి. ఎన్నో అవరోధాలతో వచ్చిన వారికి సరియైన పద్ధతిలో క్షమ పశ్చాత్తాపం గూర్చిన పూర్తి వివరణ నందించుట ద్వారా అనేకులు స్వస్థత పొంది క్రీస్తును ఘనపర్చి మహిమ పర్చుట ద్వారా చాలా గొప్ప అద్భుతాలను అనుభవించ గల్గుచున్నారు. చింతించుట, ఆతృత, ఒత్తిడులు, పగ మనస్సులో దాచుట వ్యాధులకు మూలకారణము. పగ ద్వారా శారీరకంగా ఎన్నో బలహీనతలు ఆవరిస్తాయి. నరాలు నీర్సమయి పోతాయి. నాలోనున్న మానసిక బాధ నన్ను మరణానికి దగ్గరగా చేర్చింది.

హెబ్రీ 12:15

క్రీస్తు క్షమాపణ పొంది తర్వాత శాంతి లోపల నది వలె ప్రవహిస్తుంది. అదిలేనిచో లోలోపల నున్న పగ, క్షమించలేని బలహీనతలు, అవమానాలు, నేరభావన వల్ల కల్గుతాయి. సైతానును నమ్మితే ధైర్యంగా జీవించే అనుభవాన్ని పడగొట్టాలని చూస్తుంది. నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించాలనే ఆజ్ఞను అందరమూ పాటించాలి. అప్పుడే మనలో గౌరవము పొందగలము. స్వస్థత త్వరితగతిని పొందగలము. డయాబిటీస్ రక్తపోటు రోగాలు దూరం కాగలవు.

2 నా అనుభవంలో బార్బరా అనే స్త్రీ శరీరంలో ద్రవాల అలజడితో అలసట ఉండేది. అడ్రినల్ గ్రంధి పని అధికమగుట వలన అలసిపోయేది. సైతాను అబద్ధాలను దూరం చేసుకొని దేవుని వాగ్దానాలు నమ్మిన వెంటనే ఆత్మ వర్ధిల్లుట కారంభమై శారీరకంగా సంపూర్ణ స్వస్థత పొందింది.

ఆదికాండంలో ఆరంభమై దేవుని నిందించుటకై సైతాను ఆనాటినుండి ఈనాటి వరకు ప్రయత్నిస్తూనే ఉంది. దేవుడు అందరినీ తన బిడ్డలుగా తననే నమ్మి ఆయన వాగ్దానాలాధారంగా సుఖజీవితాన్ని జీవించాలని కోరుకుంటారు.

3. మరొకసారి 80 సంవత్సరాల వృద్ధుడు 40 ఏళ్ళుగా కాళ్ళు చేతులు వంకరలుగా బాధతో తీవ్ర తలనొప్పితో నుంటూ గతంలో జరిగిన ప్రమాదం గూర్చి తనను తాను నిందించుకుంటూ బాధపడేవాడు. చాలామంది నేరభావంతో లోలోపల బాధపడుట పరిపాటి. గత బాధల జ్ఞాపకాల్లో నలిగిపోయేవాడు. ప్రార్ధన, వాక్యధ్యానం ద్వారా క్రమంగా తన బాధల నుండి విడుదల పొందాడు.

నొప్పులన్నీ మాయమయ్యాయి. చాలమంది బాధలకు కారణము బాల్యము నుండి పొందిన మానసిక గాయాలు, అవమానాలు నిందలు, చేదు అనుభవాలమధ్య ఒంటరిగా బాధల ఒత్తిడి ఫలితమే రకరకాల రుగ్మతలకు ఫలితాలని గ్రహించలేని వారిగా వుంటున్నారు. గుప్తంగా దాచబడిన జ్ఞాపకాల బాధలను గుర్తించి అవగాహనతో సకారణాలన్నీ ఎవరైనా విశ్వాసితో పంచుకొని ప్రార్థించి స్వస్థత పొందుటకు పశ్చాత్తాపంతో దేవుని దగ్గర సరిచేసుకోగల్గితే సంపూర్ణ స్వస్థత లభించగలదు. మరపు అనేది సమస్యలను దూరపర్చును. క్రీస్తు నేర్పిన ప్రార్ధనలో యితరుల పాపాలు క్షమించిన రీతిగా మా అపరాధాలు క్షమించుమనే మాట అర్ధవంతం కావాలి.

మత్తయి 6:15, 15  మార్కు 11:25 మన పాపాలు ఒకరితో నొకరము ఒప్పుకోవాలి. లేనిచో దేవుడు మనల్ని క్షమించుట అసాధ్యము. దేవుని ప్రేమలో తేలియాడు అనుభంలోకి రావాలి. పరిశుద్ధాత్ముడే గుప్తంగా దాగిన భయాలు బాధలు గుర్తింపజేసి అవి తొలగించినపుడు దేవుని ప్రేమ పొంగి ప్రవహిస్తుంది.

ఎపెస్సీ 4:26 సూర్యాస్తమయం నాటికి మనలో కోపాలన్నీ సమసి పోవాలి. దేవుని ప్రేమతో నింపబడాలి. ఇతరులచే బాధించబడుట గానీ యితరులను బాధపెట్టుట గాని మానవనైజము. గాయపడిన అనుభవంతో ఇతరులను త్వరగా నిందిస్తారు.

క్రీస్తు వాక్యము రెండంచుల ఖడ్గము. ఇతరులకు మనకు ఒకేసారి పని చేసి సరి చేస్తుంది. మన మనస్సులను రూపాంతర అనుభవాలలో నూతన పర్చుకోవాలి. ఈ లోకానుభవాలతో రాజీపడక పైనున్న తలంపులతో నింపబడాలి.

4. ఒకసారి ఒక స్త్రీ నా దగ్గరకు సమీపించి తన తల్లిదండ్రులు సైతాను అనుచరులని తెల్పింది. ఆమెలో చాలా ప్రమాదకరమైన వ్యాధులున్నాయని ప్రభువు బయలు పర్చారు. ఆ పరిస్థితుల్లో వారు కోపంగా మొండిగా హింసాత్మకంగా కన్పిస్తారు. చాలా అవమాన పర్చబడ్డామనే భావంతో నిందిస్తారు. ఒక్కొక్కసారి నేరభావంతో నలిగిపోతారు. ఆమెతో

చాలా సమయం గడిపి ప్రతి అనుభవంలో ఏ కారణం వల్ల బాధకల్గిందో వివరంగా ఒక్కొక్క సంఘటన ప్రభువుకు అప్పగించి క్రీస్తు రక్తాన్ని ఆశ్రయించి క్షమ కొరగా ప్రతి పాపము ఒక్కొక్కటి క్రమంగా తొలిగిపోయాయి. ఆమెకు అన్ని బాధలనుండి విడుదల కలుగగానే గొప్పశాంతి ఆనందం పెల్లుబికి స్వస్థతానుభవం పొంది దేవుని స్తుతించి ఘనపర్చింది.

(యోహాను 10:10) దొంగ, మనశ్శాంతిని దొంగిలించి పేరును చెడగొట్టి మనసాక్షిని చంపునట్లు సైతాను క్రియ జరిగిస్తుందని గ్రహించి జాగ్రత్తపడాలి.

అందుకే క్రీస్తు సైతాను క్రియలను లయపర్చుటకై విచ్చేసారు. మనము పోగొట్టుకున్న ఆనందం ఆరోగ్యం శాంతిని తిరిగి దేవుడే మన హృదయాల్లో నింపుతారు. సైతాను చాలాసార్లు మన బిడ్డలపై తల్లిదండ్రులపై దాడిచేస్తారు.

5. ఒకసారి ఇండియాలో సదస్సులో నుండగా పాస్టరు గారి భార్య తన బిడ్డ ఉబ్బసం ద్వారా చాలా ఆయాస పడుచున్న 5 సం॥రాల వయస్సు గల బాబును 300 మైళ్ళ దూరం నుండి ప్రార్ధించమని తీసికొని వచ్చింది. ఆమె పశ్చాత్తాపంతో దేవుని చేరి పిల్లల పట్ల తగిన శ్రద్ధ వహించలేనందున సిగ్గుతో ఒప్పుకొని ప్రార్ధించింది. ఆ బిడ్డ పుట్టినప్పుడు భర్తా భార్య మధ్య సఖ్యతలేదు. ఆర్ధికంగా సరిలేదు. బిడ్డను పెంచలేమనే అసహాయతలో నున్నారు. ఆమె తన బిడ్డ కొరకు గతంలో తన బలహీన తలంపులకై ప్రార్ధించగా ప్రభువు స్వస్థతనిచ్చారు. బాధకరమైన జ్ఞాపకాలు అవి. ఏమైనా సరే క్షమించలేనివి గాని, మరి ఏమైనా లోపల నిలిచి ఉంటే అవి లోపల లోతైన మానసిక గాయంగా మిగిలి అనారోగ్యం కల్గిస్తాయి. మానసికంగా శారీరకంగా అతి స్పష్టంగా ప్రతిపాపం దేవుని దగ్గర ఒప్పుకొని విడిచిపెట్టి విడుదల పొందగలము. బైబీలు నందు జ్ఞానంలేక ప్రజలు నశిస్తున్నారని హోషియా చెప్పారు.

ప్రతి ఒక్కరము అన్ని అనుభవాల్లో స్వచ్ఛతతో, ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో జీవించాలిన దేవుడి అభిలాష అయి వున్నది.

మొదటిగా క్షమించి పశ్చాత్తాపపడాలి.
మత్తయి 6:14, 15, యాకోబు 4:7, 1 యోహాను 1:9

2. సైతాను అధికారం నుండి తొలగింప బడాలి. యేసు రక్తం వల్ల యేసు నామంతో సైతానును జయించాలి.

ఎఫెస్సీ 4:2, యాకోబు 4:7

3. పరిశుద్ధాత్ముని స్వస్థతకై అడగాలి. విరిగిన హృదయము, విరిగిన శరీరము, అవమానము, కోపావేశము, నేరభావన, తృణీకరింపబడిన అనుభవం, పగ, భయాలన్నీ తొలగింపబడాలని ప్రార్థించాలి. మన మనస్సును నూతన పర్చబడాలి.

కీర్తన 103:3, రోమా 12:1-2 లూకా 4:18,19, హెబ్రీ 9:14

4. ప్రతి సమస్యకు బైబీలు వాగ్దాన సత్యాలు ధ్యానించాలి. పరిశుద్ధాత్మ నడిపింపులో ప్రార్థించగా మెల్లని స్వరంతో కలలు దర్శనాలు ద్వారా జవాబు శాంతి లభిస్తుంది. (యోహాను 14:26)

క్షమించుటకై ప్రార్థన పాపపశ్చాత్తాపముకై ప్రార్థన చేసి అన్ని విధాల విడుదల పొందు ధన్యత చదువరులంతా పొందాలని నేను ప్రార్థిస్తున్నాను. అన్ని సమస్యలకు క్రీస్తే జవాబు. నా జీవితంలో సైతాను వల్ల, మన పాపాల వల్ల ఎన్నో అనారోగ్యాలు మానసిక క్షోభలనెదుర్కొంటాము. ఆ కారణ లోతుల్లో సరియైన అవగాహనతో సూటిగా ప్రార్థించి జవాబు పొందవచ్చునని నేను నా అనుభవంలో నేర్చుకున్నాను. క్రీస్తు సర్వశక్తిమంతుడు. మీ కున్న బాధలు శోధనలపై విజయాన్నిచ్చుగాక. ఆమెన్.

# దైవ దీవెనల ద్వారా స్వస్థత లభిస్తుంది

**గ్రెగ్ హిల్**



"నా తండ్రీ, నన్నును దీవించుము అని తన తండ్రితో చెప్పెను". -ఆది 27:34

నేను దేవుని సేవలో గమనించిన నిత్య సత్యమేమనగా తండ్రి దీవెన విజయవంతమైన జీవితానికి శక్తి వంతమైనది. ఏ వయస్సు వారికైనా ఆ శక్తిగల దీవెన ప్రభావము తప్పక కన్పిస్తుంది. ఇస్సాకు పెద్దకుమారుని బాధతో కూడిన కేక మానవ హృదయ ఘోషను తెలియజేస్తుంది.

హెబ్రీయుల తల్లిదండ్రులు తమ బిడ్డలపై చేతులుంచి ఆశీర్వాదకరమైన ప్రార్ధన చేయు మాటలు చాలా విలువైనవి. ఇస్సాకు ప్రార్ధన ఆయన తన బిడ్డలకిచ్చిన దీవెనలు. చాలా ప్రాముఖ్యత గలవి.

మొదటి బిడ్డ పట్ల ప్రత్యేక దీవెన ఉంటుందనియు ఆ తరము వారు అతని వల్ల దీవెన పొందగలరని వ్రాయబడియుంది. ఆ దీవెన కొరకై యాకోబు అతని తల్లి అబద్ధాలు, మోసము ద్వారా అన్నకు చెందవలసిన దీవెనలన్నీ యాకోబు అందుకోగల్గాడు.

ఏశావు పరిస్థితి గ్రహించినవాడై ఒక్క ఆశీర్వాదమైనా నాకు లేదా అని విలపించాడు. ఆదికాండము 38:41 "ఏశావు తన తమ్ముడిని చంపాలన్నంత బాధ కల్గి వున్నాడు. ఏశావు అంతకోపం తెచ్చుకున్న వాడయినందులకు గల కారణమేమనగా ఆ దీవెన విలువైనదని గ్రహించాడు. నేటి ఆధునిక యుగంలో అవగాహన కలవారు చాలా కొద్దిమంది మాత్రమే వున్నారు. కాలక్రమేణా గ్రహించిన సత్యమేమనగా యాకోబు సంతానము దీవించబడి, ఏ రోగాలు దరిచేరనివారై, శత్రువులను జయిస్తూ తరతరాలుగా ఆ దేశాన్ని పాలిస్తూ విజేతలుగా నుండగా ఏశావు సంతతి అధికము కాలేదు. సంపన్నులుగాలేరు. శత్రువులచేతిలో అపజయం పాలయ్యారు.

"హృదయాలోచన బట్టి జీవితం ఫలిస్తుంది. ఆంతర్యములో లెక్కలు చూచుకొనేవాడిగా ఉంటాడు". -సామెతలు 23:7

యూదుల ఆచారంలో నేటికినీ శుక్రవారం సాయంత్రం కుటుంబీకులతో విందులో పాల్గొని దీవెన కరమైన వాక్కులు, ప్రవచనంగా ప్రతి బిడ్డపై చేతులుంచుట, పలుకుట పరిపాటి. తండ్రి కోరినట్లు జరుగునని నమ్ముతారు.

ఉదాహరణకు 15 సంవత్సరాలు గల యవ్వనంలో నున్న కుమార్తె వస్త్ర ధారణను బట్టి తండ్రి హెచ్చరిస్తాడు. "అమ్మా నీవీస్థితిలో బయట తిరిగితే నీ యవ్వనము నాశనమై పెండ్లి కాకుండా గర్భవతివై యింటికి అవమానము తేగలవు జాగ్రత్త" యిట్లు హెచ్చరిస్తారు. ప్రతి జీవితంలో ఏడు దిశలుంటాయి.

1). గర్భములో నుండుట, 2). గర్భములో పిండము పెరుగుట, 3). పుట్టుక , 4). బాల్యము 5). యవ్వనము, 6). వివాహము, 7). వృద్ధాప్యము

అన్ని వయస్సులలో వేడుక చేసికొనుట అలవాటుగా నుంటుంది. దేవుని దీవెనలు కోరుకుంటాము. నా వ్యక్తిగత జీవితములో ఆశీర్వాదం కల్గించిన అనుభవాలను బట్టి నేనిచ్చు సలహాలను పాటించి దీవెనలు పొందండి.

1) ప్రతి శుక్రవారం సాయంత్రం బిడ్డలతో కలిసి ప్రార్థించాలి. ప్రతి బిడ్డతో సమయం గడిపి వారిసమస్యలు వారి అపజయాలు, అవసరాలు గమనించి అవసరమైతే ప్రార్థించి పశ్చాత్తాపంతో క్రీస్తు క్షమాపణ కోరాలి. ఈ సమయంలో కంటిలోకి సూటిగా ఒకరినొకరు చూస్తూ మాట్లాడాలి. వ్యక్తిగతంగా దీవెనలివ్వాలి.

2) భార్యాభర్తలు కూడా రోజూ 6 నిమిషాలు గడుపుట అలవాటు చేసికొనుట మంచిది. ఒకరికొకరు ప్రార్థించాలి. ఎదురుగా నిల్చి కళ్ళల్లోకి చూస్తూ మాట్లాడాలి.

ఎ). గత 24 గంటలలో ఏ విషయములోనైనా ఒకరినొకరు నొప్పించారేమో తెలిసికొని సరిచేసుకోవాలి.

బి). ఒకరి పట్ల ఒకరు అభిమానంతో మంచి లక్షణాలను గుర్తించి అభినందించుకోవాలి.

సి). ఒకరికొకరు దీవెనలు పరస్పరము అందుకోవాలి. ప్రార్థించాలి.

3) ఆ వారమునకు తగిన వాక్యభాగాన్ని ఎన్నుకొని బిడ్డల జీవితాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లుగా చదివి అందరూ ధ్యానించి దీవెనలు పొందాలి.

**2. ఆశీర్వాదము, ఆరోగ్యము :-**

ఆశీర్వాదమనగా సంపదతో నింపబడుట, దేవుని స్వరూపము ఆత్మతో రూపొందించబడుట. శారీరకంగా మానసికంగా అన్ని విధాల ఆశీర్వదించ బడుట, వర్ధిల్లుట అని అర్ధము.

**3. అనుభవ సాక్ష్యాలు :-**

ఫిలిప్పీ ప్రాంతంలో జరిగిన సంఘటనలు

విలియం మరియు రూచేనుల జీవితంలో నాతో చేస్తున్న సేవలో జరిగిన సంఘటనలు:-

20 సంవత్సరాలు వయస్సుగల ఒక స్త్రీ సెమినార్‌కు విచ్చేసింది. గర్భసంచికి సంబంధించిన ప్రత్యేక రోగం వల్ల నెలసరి సరిలేదు. గతంలో బాల్యంలో తండ్రి బాధించేవాడనే పగ మనస్సులో నుండేదట. ఆ పాపం గూర్చి అవగాహనతో ప్రార్ధించి క్షమాపణ కోరగానే శక్తివంతమైన ఆశీర్వాదం ఆమెపైకి అవరించింది. లోటైన అవయవాలన్నీ సరిగ్గా స్వస్థత పొందాయి. డాక్టరు పరీక్షలతో లోపాలన్నీ సరియైన వన్నారు. కేవలము క్షమద్వారా స్వస్థత ఆశీర్వాదం లభించింది.

తండ్రిని క్షమించి ఆయన అందించిన దీవెనలను పొందినప్పుడే ఆశీర్వాదము లభించింది. ఆమె నడుములో నున్న తీవ్రమైన నొప్పికి నివారణ లభించింది.

2. మరొక ద్వీపప్రాంతంలో 52 సంవత్సరాలు వయస్సు గల స్త్రీ బాల్యంలో నుండగా తండ్రి చాలా క్రూరంగా కొట్టేవాడట. ఆమె చేయని నేరాలకు నిందలు భరించేదట. చాలా వృద్ధుడైన తండ్రి ఆమె యింటిలో నివసించుటకు వచ్చినపుడు ఆయనను పూర్తిగా క్షమించి, ఆశీర్వాదం కోరుకొనగా ఆయన దీవెనల ఫలితముగా చాలాకాలం నుండి నడుము నొప్పితో తీవ్రంగా బాధపడిన ఆమె బాధ పూర్తిగా సమసిపోయిందట. మెడపైనున్న వంపు కూడా ఆక్షణంలో తిన్నగా మారుట చూచిన వారు ఆశ్చర్య పడ్డారట.

3. మరొక సందర్భములో ఒక యవనస్తురాలు తన తండ్రిని చాలా ద్వేషించేదట. ఆడపిల్లని ఆమెను తృణీకరించి, శపించి, దూరపర్చాడట. ఆ తండ్రి మరణించిన తర్వాత కూడా ఆమెకు అసహ్యత పోలేదట. క్షమించలేక పోయిందట. ఆమెకు పక్షవాతం వచ్చినందున ఒక కాలు చేయి వంకరగా తిరిగి పోయిందట. నా దగ్గర ప్రార్ధన ద్వారా సంప్రదించుట ద్వారా తండ్రిని క్షమించమని కోరగా పశ్చాత్తాపంతో ప్రార్ధించి ఆమె తండ్రిని సంపూర్ణంగా క్షమించింది. దాని ఫలితంగా ఆ తండ్రిని జ్ఞాపకం చేసుకొని

ఆయన చనిపోయిన రోజు జ్ఞాపకార్ధ కూటాన్ని జరిపించింది. ప్రార్ధనలో ఆమె కన్నీటితో గతంలో తండ్రిపట్ల ఏహ్యాభావాలన్నీ తొలగించుకొనిన వెంటనే, ఆమె శరీరంలో నున్న అంగవైకల్యము రూపుమాసింది. తన శారీరక బాధలన్నీ పూర్తిగా తొలిగిపోయాయట. చెప్ప నశక్యముగాని ఆనందంతో లేచి గంతులు వేసి స్తుతించిందట. నిజానికి దేవుని కృప గొప్పది. చాలా కుటుంబాలలో తల్లి యొక్క దీవెన శాపము నెరవేరగలవని నిరూపించబడింది.

4. ఎమిలీ అనే ఒక స్త్రీకి వివాహము తర్వాత 13 సంవత్సరాలుగా బిడ్డలు లేరు. ఎన్నో వైద్య పరీక్షలు  ఫలితంగా ఆమె గర్భవతి కాదన్నారు. తల్లి కావాలని చాలా ఆశించేది. దేవుని ప్రార్ధించి కారణము తెలిసికోవాలని చాలా కనిపెట్టింది. బాల్యంలో తన తల్లి సైతాను ప్రభావంతో తల్లివి కాలేవని శపించుట జ్ఞాపకము వచ్చింది. ఆ మాటవల్ల ఆమె శరీరం బిడ్డను పొందు అర్హత కోల్పోయింది. వెంటనే తల్లిమాటల్ని బట్టి ఆ బావాల్ని ఆ తల్లిని క్షమించింది.

ఆమెలో క్షమాపణ పని చేయగానే శరీరంలో తేలిక భావం కల్గింది. ఆ తర్వాత నేను నిర్వహించిన సెమినార్‌కు వచ్చి ఆసక్తితో పాల్గొని ప్రార్ధించింది. సరిగ్గా 15 రోజులలో ఆమె గర్భవతిగా గుర్తించబడి దేవుని స్తుతించింది. నేడు మంచి తల్లిగా యిద్దరి బిడ్డలను పెంచుకొంటూ దేవుని స్తుతిస్తుంది.

5. పాబ్లో అనే వ్యక్తి జీవిత గాధ చాలా సత్యాలను వివరించ గలదు. పాబ్లో తండ్రి తల్లి ప్రేమ వివాహము చేసుకొని కొంతకాలం తర్వాత “మీ అమ్మ నానుండి విడిపోయి 9 నెలలయింది. తిరిగిరానని చెప్పింది. విడాకులు కోరుకుంటుందని తెల్పాడు. పాబ్లోకు ఏమిచేయాలో తెలియలేదు. చాలా భారంతో ప్రార్ధించాడు. చాలా కాలం నుండి యిది బాధిస్తూనే ఉంది. పాబ్లో కుమారుడు 21 సంవత్సరాల వయస్సు వచ్చాక అతని కళ్ళల్లో నిరాశ కన్పిస్తుంది.

బైబిలు కాలేజీకి వెళ్ళాలని ఆశించి నిర్ణయించుకోలేని అసహాయత కల్గియున్నాడు. కనీసము  ఉద్యోగం చేయడు నిరాశగా యింట్లో ఖాళీగా కాలము గడిపేస్తున్నాడు. పాబ్లో నేను సేవలో నుండగా నన్ను కలిసికొని తన కుమారుని అసహాయ స్థితిని వివరించాడు. అంతేకాదు, అతని కళ్ళల్లో పసిపిల్లవాని అమాయకత్వాన్ని అసహాయత స్పష్టంగా కన్పిస్తున్నాయని తెల్పాడు.

కొంతకాల మయ్యాక పాబ్లో అతని భార్య మా ఉజ్జీవ సభలకు విచ్చేసారు. పాబ్లో బాల్యంలో అతని తండ్రి ఆశీర్వాదాన్ని అందుకోనందున ఆశీర్వాదం లేక తన కుమారుని పరిస్థితి ఆ రీతిగా మారిందని గ్రహించాడు.

వెంటనే పాబ్లో తన కుమారుని కొరకై ఆశీర్వాదపు పండుగ వేడుకగా జరిపించాడు. ఆ వేడుక ప్రార్ధనలో తన కుమారుని మనస్సారా దీవించాడు. ఆ తర్వాత అతని కుమారున్ని కళ్ళల్లోకి చూచినప్పుడు చిన్నపిల్లవాడి అమాయకపు ముఖం కాక యవ్వనంగా నిబ్బరంతో ధైర్యంతో నున్న ముఖాన్ని కాంతితో నుండుట గమనించాడు. అదే అనుభవాన్ని నాతో పంచుకున్నాడు. ఆ తర్వాత దేవుడు నిర్ణయించిన రీతిగా మంచి భవిష్యత్తు ఎదుర్కొన్నాడు.

పాబ్లో తన ఆలోచనలను బట్టి వాళ్ళనాన్న లూయిస్ భార్యతో విడాకుల బాధలు, తన పరిస్థితులలో పాబ్లోను దీవించి ప్రార్ధించనందున తన బిడ్డలు ఆశీర్వదింప బడలేదని ప్రార్ధన తర్వాత దీవెనలు పొందాడని గ్రహించాడు. అంతేకాదు 87 సంవత్సరాల తాతగారికి ఫోన్ చేసాడు. తాతగారు దీవెన లూయిస్ నాన్నగారు ఆశీర్వాదించలేదని చాలా దిగులు చెందాడు. వివరంగా వాళ్ళనాన్న లూయిస్ ద్వారా తాతగారి ప్రాంతం కనుగొన్నాడు. వెంటనే తాతగారితో చెప్పాడు.

తాతగారూ, మా నాన్న లూయిస్ గారికి మీ దీవెనలు ప్రార్ధన బాల్యంలో పొందలేదు. ఒక ప్రత్యేక వేడుక ప్రార్ధనలు జరిగించి మీరు ప్రత్యక్షంగా మా నాన్నను దర్శించి తలపై చేతులుంచి దీవించి ప్రార్ధించాలని నా కోరిక అని తెల్పాడు. అప్పటికే పాబ్లో నాన్న లూయిస్ గార్కి 65న పుట్టిన రోజు పండుగ నిర్ణయించి ఆరోజు తప్పక రావాలని కోరాడు. ఎట్టకేలకు పాబ్లో తాతగారు వచ్చి పాబ్లో యింట్లో తన నాన్నగారైన లూయిస్ గారి పుట్టిన రోజు జరుపుటకు నిర్ణయించారు. ఆ తాతగారు తప్పక వస్తానని మాట యిచ్చారు.

వాళ్ళ నాన్న లూయిస్ తల్లిని అంటిపెట్టుకొని తండ్రి దీవెనకై ఏశావు ఎలుగెత్తి ఏడ్చి నా దీవెన నాకేది తండ్రీ అని బాధలోనున్నాడని తెలిపాడు. పాబ్లో చాలా వివరంగా తండ్రి ఆశీర్వాదాల విలువగల ప్రార్ధనలు దీవెనల గూర్చి తెలియజెప్పగా అతని తాత చాలా ఆశ్చర్యపడ్డాడు.

65వ పుట్టిన రోజు ఆయన తన దీవెన ఆశీర్వాద ప్రార్థనలందిస్తానన్నాడు. ఆరోజు వచ్చింది. అందరూ కలిసి భక్తితో దేవున్ని ఆరాధించారు. తాతయ్య పాబ్లో

నాన్నగారు ఎదురెదురుగా కుర్చీలలో కూర్చున్నారు. తన కుమారుని కళ్ళల్లోకి చూస్తూ "నేను నిన్ను ప్రేమిస్తున్నాను అని చెప్పుటకు నోరుతెరిచి చెప్పుటకారంభించగానే దు:ఖ భారంతో నోరు పెగలలేదు. కన్నీరు కార్చసాగాడు. పాబ్లో తండ్రి లూయిస్ కూడా భోరున ఏడ్వసాగాడు. యిద్దరూ చాలాసేపు ఏడ్చారు.

కనీసం మౌనంగా 10 నిమిషాలు ఏడ్చిన తర్వాత బాబూ నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నీ జీవితం పట్ల చాలా సంతోషిస్తూ గర్వంగా భావిస్తున్నాను.

నీ బిడ్డలు ముగ్గురూ కూడా దేవుని తెలిసికొని దేవుని ప్రేమిస్తూ దైవసేవలో గడుపుట చూచి ఎంతగానో ఆనందిస్తున్నాను. మీరు ముగ్గురు దేవునిని తెలిసికొన్న భార్యలను పొందారు. నా కుమారుడు లూయిస్ బిడ్డల సంతానము కూడా క్రీస్తును రక్షకునిగా ఎరిగియుండు భాగ్యము పొందారు. దేవుని సేవిస్తున్నారు. నాకింతటి భాగ్యం దేవుడిచ్చినందుల కెంతో ఆనందిస్తున్నానని పాబ్లో నాన్న గారిని గూర్చి చాలా సంతోషాన్ని వ్యక్తపరుస్తూ కళ్ళు మూసుకొని ప్రార్థించి దేవుని స్తుతించారు.

పాబ్లో తాతగారు ఉద్రేకంతో చాలా చాట్లాడసాగారు. ఆయన చాలా పెద్దవయస్సు 87 సం॥లకు పైగా వృద్ధుడే. ఆ క్షణము గత జ్ఞాపకాలను నెమరువేస్తూ పాబ్లో తండ్రి లూయిస్‌తో చెప్పసాగాడు.

బాబూ లూయిస్, నీకు 15 సంవత్సరాల వయస్సులో జరిగిన సంఘటన గుర్తుందా? వెంటనే లూయిస్ కళ్ళనిండా నీరు కదిలింది. గుండెల్లో గంపెడు భారం వున్నదన్నట్లు బాధతో చూచాడు.

ఒకరోజు పాబ్లో తాతగారికి వాళ్ళనాన్న లూయిస్ గార్కి 15వ ఏట గొప్ప గొడవ సంభవించింది. చాలా ఉద్రేకముతో ఊగిపోయారట. చాలా కోపంతో చెడ్డమాటలుతో తిట్టుకొన్నారట, లూయిస్ గారితో ఓరేయ్ నీవు చెత్తగాడివి, దద్దమ్మవు, చేతగాని వాడివని యింట్లో నుండి బయటకు నెట్టివేసాడట. అంతేకాదు నీవు నా కుమారుడవే కాదు, నీ వంటే నాకసహ్యాము. నీ ముఖం నాకు చూపించకు అంటూ చాలా బాధించాడట. గాయపడిన లూయిస్ కూడా రెచ్చిపోయి ఎదురు తిరిగాడట. ఆక్షణంలో ఉన్నపాటున మనోవ్యధతో యిల్లు వదిలి వచ్చేసాడట. తిరిగి 50 సంవత్సరాల తర్వాత ఆ సంఘటన జ్ఞాపకం తెచ్చుకొని మనస్సులో బాధ కోపము అసహ్యాత ఒక్కసారి గుర్తు తెచ్చుకున్న లూయిస్ మృదుమధుర స్వరంతో చాలా ఆప్యాయతతో "నాన్నగారూ, నేను ఎప్పుడో

మిమ్ములను క్షమించాను అనగానే, గుండెల్లో చేసిన బలమైన గాయపు జ్ఞాపకాలతో తండ్రి గుండెపై వాలిపోగా ఎంతో దు:ఖంతో ఏడ్చుట కారంభించారు. తండ్రి కుమారులు దు:ఖభారంతో చాలాసేపు ఒకరి కౌగిలిలో ఒకరు ఉండిపోయారు.

"బాబూ లూయిస్, నేను చాలా పెద్ద తప్పుచేసాను. నేను చాలాచింతిస్తున్నాను. నన్ను దయతో క్షమించు. నిన్ను చాలా కోపంగా దూషించాను. నిన్ను దీవించి ఆశీర్వాదాల కొరకు ప్రార్థించ వలసిన తండ్రినై యుండి నిన్ను కష్టపెట్టి శపించాను.

నన్ను దయతో పెద్దమనస్సుతో క్షమించు. యీ మాటలు మరింత దు:ఖాన్ని పెంచాయి. ఆ తర్వాత ఒకరినొకరు సూటిగా కండ్లలోకి చూడగల్గారు. నీవు యిల్లు వదలి వెళ్ళిపోయావు. పెద్దవాడివయ్యావని గుర్తించలేకపోయాను. నీవు క్షమించానని మరలా చెప్పు అన్నాడు.

అంతలో కుమారుడు లూయిస్ "నాన్నా, నేను కూడా తండ్రినైన నిన్ను గౌరవించలేక పోయాను. ఎదురించాను. నన్ను కూడా నీవు క్షమించు" అన్నాడు.

50 ఏళ్ళ క్రితము మనమీమాటల్ని చెప్పుకొని క్షమాపణ పొంది దీవెనలకు అర్హులము కావలసి వున్నది. నేడు నిన్ను బట్టి చాలా ఆనందముతో గర్వపడుచున్నాను. నీవు ఎంత మాత్రం గతంవలె బుద్ధిలేనివాడిగా లేవు. సమర్థుడవయ్యావు. నేడు నిన్ను పూర్ణమనస్సుతో దేవుని ప్రార్థిస్తూ సమస్త దీవెనలు ప్రాప్తించాలని దీవిస్తున్నాను. వీరిద్దరిని గమనిస్తూ పాబ్లో ఆశ్చర్యంతో ఆనందించాడు.

పాబ్లో అసాధారణ అనుభవమేదో సంభవించిందని తన తండ్రి లూయిస్ ఆయన తండ్రి నుండి ఆశీర్వాదం పొందగానే అతని కండ్లలో చిన్న పిల్లవాని ముఖఛాయలకు బదులుగా, కోపంగా ఉన్న 15 సంవత్సరాల ఉగ్రరూపం బదులు శాంతంతో నున్న పెద్దరికంతో కూడిన ఆనందం కన్పించాయని తెల్పాడు.

లూయిస్ తన భార్యతో విడాకులు తీసుకొన్నందున ఆ విడాకులను రద్దు చేసుకొని రెండు వారాల తర్వాత యిల్లు చేరింది. గతంలో 45 సంవత్సరాల క్రితము పెండ్లి చేసుకొన్న నా భర్త తన బాధలకు నేను బాధ్యత కల్గియున్నానని నిందించేవాడు. నా భయము, కోపము నిందలు అన్నీ మర్చిపోయి తిరిగి నా భర్తతో జీవితాన్ని గడపదలచాను. నా శేష జీవితం నా భర్తతోనే ఆనందంగా గడపాలని కోరుకుంటున్నానని పాబ్లో తల్లి చెప్పింది. లూయిస్ అతని భార్య ఆనందంతో దైవసేవలో గడపసాగారు.

వారివలె విడాకుల సమస్యగల వారిపట్ల ప్రేమకల్గి వారిని సంప్రదించి ప్రార్థించ సాగారు. నా తండ్రి వృద్ధాప్య దీవెనకు ఎంతో విలువవుందని గ్రహించానని లూయిస్ ఒప్పుకున్నారు. అదే దీవెన ఆశీర్వాదం సుఖజీవితానికి సరియైన తాళంచెవి అని సాక్ష్యమిస్తున్నాడు.

పాబ్లో తాతగారు మాటల్లో నా ప్రార్థన దీవెన ద్వారా నా బిడ్డకు గొప్ప ఐశ్వర్యము దీవెన యివ్వగలవని నేను గ్రహించుకోలేకపోయానని 87 వయస్సున లూయిస్ తండ్రి తెల్పాడు. కొన్ని దశాబ్ధాలుగా చేరవలసిన దీవెన ఆలస్యంగానైనా అందుకున్నామని లూయిస్, పాబ్లో గ్రహించి దేవుని స్తుతించారు.

నా సేవానుభవంతో తండ్రి తల్లి బిడ్డలపై చేతులుంచి దీవెనలు తెల్పి ప్రార్థించుట చాలా ప్రాముఖ్యమైనదని ప్రతి వ్యక్తి గ్రహించి ఏశావు వలె దుఃఖపడు స్థితికి దూరమై యాకోబు దీవెనలు పొంది అనేక తరాలకు దీవెనకరంగా జీవించాలని నా దీన ప్రార్థన. అట్టి దీవెనలు చదువరులు పొందెదరు గాక. ఆమెన్.

# దేవుని న్యాయ తీర్పుల పద్ధతి సరియైనది

**డాన్ డిక్కర్ మేన్**



"నా నామమున దయ్యములను వెళ్ళగొట్టెదరు" – (మార్కు 16:17)

నేను దేవుని నమ్మిన విశ్వాసిగా జీవించుచున్న యీ రోజుల్లో సైతాను శక్తులచే పీడించబడుచున్న అనేకమంది జీవితాల్లో దేవుడు చూపిన న్యాయతీర్పుల గూర్చి అవగాహన కల్గియున్నాను. దయ్యాల శక్తులు వాస్తవమైనవి. అవి మనుష్యుల కేమి చేయగలవు? ఎలా స్పందించగలవో వివరించగలను. చాలా ప్రావీణ్యతతో యేసునామంలో ఆయన యిచ్చిన శక్తి ప్రభావంతో 850 జైళ్ళలలో సేవ చేసాను. 25000 మంది స్త్రీలు, పురుషులు దయ్యపు శక్తితో పీడించబడినవారి సమస్యలలో దేవుని శక్తితో విడిపించు ధన్యత పొందాను.

సాధారణంగా క్షమించలేని స్థితి, పాపాలను ఒప్పుకొనలేక పోవుట, భూత వైద్యము వంటి క్షుద్రశక్తులతోను ఆల్కహాలు సేవించుట యీ రీతిగా అసభ్యకరమైన వ్యభిచార పాపాలలో నున్నవారిని బట్టి సైతాను శక్తులు పనిచేస్తాయి.

నిజానికి ఎవరైనా దేవుని సన్నిధిలో పశ్చాత్తాపపడినచో దయ్యము శక్తి దూరమగును. సత్యము నాశ్రయిస్తే దయ్యములు పారిపోతాయి. నేను కూడా దేవుని న్యాయతీర్పులలో ఒక భాగంగా నున్నాను. సత్యమెన్నడూ స్వతంత్రుల్ని చేస్తుంది.

జైలు పరిచర్య ప్రోత్సాహకరంగా లేకపోవుటకు కారణం ప్రభువు పాదాల చెంత చేరి సంప్రదించాను. ఎందువల్లననగా ఎందరో జైలులో నున్నవారు రక్షణ పొందిననూ, బయట ప్రపంచానికి విడుదల పొంది వెళ్ళి సాక్షులుగా జీవించక తిరిగి నేరస్తులుగా జైలుపాలగుట నిరుత్సాహం కల్గించింది. "ప్రభువా నా పరిచర్యలో లోపముందా? ఎందుకిట్లు బలమైన విశ్వాసులుగా నిలుచుట లేదని ప్రార్ధించాను.

1. ప్రవచనాత్మకంగా జవాబు వచ్చుట:– నేను దేవుని చిత్తము నా పరిచర్యపట్ల స్పష్టంగా తెలుపమని ప్రార్ధించిన తర్వాత మూడు రాష్ట్రాలలో జైళ్ళను దర్శించాను. ఒకసారి

ప్రసంగిస్తున్న సమయంలో ఒక ఆఫీసరు నా మాటల్ని విన్నారు. ఆయన నాతో కలిసి కారును సమీపించారు. ఒక్కక్షణంలో నా కారు కిటికీని చేరారు. పాస్టరు గారు జైలులోనున్న ఖైదీలతో సంప్రదించే కోర్సుకొరకు సిద్ధపడుచున్నానని చెప్పి, నేను ప్రసంగించే సమయంలో ఒక దర్శనము వచ్చిందన్నారు.

నేనొక కుండలో నూనెను మరగబెట్టుచుండగా నూనె పొంగి పొర్లుతుందట. ఆ పొర్లిన నూనె పొంగి పొరలి చుట్టూనున్న ఖైదీలపై చిందుచున్నదట. ఆ నూనె పడిన వ్యక్తులకు స్వస్థత లభించుట చూచాడట. పాస్టరుగారూ నిన్ను ప్రత్యేక స్వస్థత సేవకై దేవుడు సిద్ధపరుస్తున్నారు. సిద్ధపడమని చెప్పారు.

2. అద్భుతాలు ఆరంభము:- నాతో దర్శనాన్ని పంచుకున్న సోదరుడు ఒక ఉత్తరము వ్రాస్తూ ప్రసంగం చేసే సమయంలో ఆయనకు స్వస్థత లభించిందని వ్రాసారు. గతంలో ఖైదీలతో ప్రసంగించిన రీతిగా సేవను కొనసాగించగా క్రొత్త అనుభవాలు పొందాను. గొప్ప స్వస్థతలు ఆరంభమయ్యాయి.

ప్రసంగ సమయంలో పరిశుద్ధ అగ్ని తాకిడివల్ల వెచ్చదనాన్ని కొందరు పొందామన్నారు. సేవలో గొప్ప ఫలితాలను చూచి స్వస్థతలు, జీవితాలలో మార్పును గ్రహించి నాలో ధైర్యము కల్గించిన దేవుని ఆత్మకై ఆనందంతో కృతజ్ఞతతో దు:ఖభారం కల్గేది. మరింత వినయ విధేయతలతో మరింత బాధ్యత భారంతో ప్రార్ధన సేవను కొనసాగించాను.

1. కడుపులో కేన్సరు స్వస్థత :- ఒకరోజు టెక్సాస్‌లో హంట్‌విల్లె (Hunt Ville) లో నున్న జైలులో నెలకొకసారి సేవకై వెళ్ళి ప్రసంగించుట పరిపాటి. ఆరోజు ప్రార్ధన వాక్యపరిచర్య ముందుగా ఆరాధన జరుగుచుండగా మౌనంగా ప్రసంగించుటకు సిద్ధపడు సమయంలో ఒక దర్శనాన్ని చూచాను.

ఒకవ్యక్తి కడుపులో పేగులలో ఒక నల్ల ఎలుక పళ్ళతో అసహ్యంగా కదులుచూ కన్పించింది. కడుపులో పేగులలో బాధనుండి ఎవరికైనా స్వస్థత లభించగలదని ప్రభువు చూపించారని తలంచాను.

నేను జైలులో ఖైదీలకు వాక్యం బోధించి మీలో ఒకరికి కడుపులో బాధ ప్రభువు స్వస్థత ద్వారా తీసివేస్తున్నారు అని చెప్పారు. అది నేనేనండి, అని ఒక వ్యక్తి అరచాడు. నేను ప్రత్యేక ప్రార్ధన చేసాను గానీ అసలు స్వస్థత అతనికి కాదని ప్రభువు తెల్పుచున్నారు.

ప్రార్ధన పూర్తికాగానే ఎవరిసెల్‌కు వారు వెళ్ళుచుండగా ఒక వ్యక్తి ఒక చీటీపై ఏదోవ్రాసి నా జేబులో పెట్టాడు. మీరు స్వస్థత గురించి చెప్పిన వ్యక్తిని నేనే. నాకే కడుపులో నొప్పి వుందని వ్రాసాడు.

అతనికి ఆస్పత్రిలో ఆపరేషన్ చేయుటకు సిద్ధంగా లేదు. కడుపు పెద్దగా ఉబ్బిపోయి వుంది. ముడిపడిన పేగులు కనిపిస్తున్నాయి. అతని కడుపు చూపించాడు. నేను ఆ భాగంపై చేయిపెట్టి సైతాను శక్తులను దూరపర్చి మరి యేసునామంలో ప్రార్ధించాను. అతని నోటినుండి రక్తము వాంతిగా వచ్చింది. టవల్‌తో తుడిచారు. సెల్‌లోనికి వెళ్తూ పాస్టరు గారూ, నాలో నొప్పి పూర్తిగా పోయిందండి అన్నాడు. తర్వాత నెలలో ప్రార్ధనకు వెళ్ళగానే "నాలో పూర్తిగా స్వస్థత లభించింది. సైతాను శక్తి ప్రభావము దూరమయింది. కేవలము దేవుని కృపతోనే". అని సంతోషంగా తెల్పిన ఖైదీని బట్టి స్తుతించాము.

3. నా సేవలో యేసునామంలో వింతైన అద్భుతాలు :- నా జీవితంలో దర్శనాలు స్వస్థతలు పరంపర ఆరంభమైంది. అవి చక్కగా నెరవేరేవి. ఒకసారి కెనడాలో జైలు దర్శించగా ఒక స్త్రీ నాకు సైతాను శక్తులచే పీడించబడుచున్నాననియు స్వస్థత కావాలని నాకు ఉత్తరము వ్రాసింది.

నేను జైలు దర్శించాలంటే ఎందరో వ్యక్తుల అనుమతితో రావలసి వచ్చింది. ఒకరోజు నిర్ణయించగా కాథీపేరు గల స్త్రీని దర్శించాను. ఆమెను తరచుగా దర్శించే పాస్టరు సకాలమునకు రానందున నేనే ప్రార్ధించుట కారంభించగానే మగవాని స్వరంతో మాట్లాడసాగింది. నేను ఈరోజు నిన్ను చంపేస్తాను. ఎవరో ఒకరైనా నా చేతిలో చావాలి అది నీవే అంటూ నాపై దౌర్జన్యము చేయగా, నీ చేతిలో మరణించుటకు నేను యేసునామంతో వచ్చిన యేసుప్రతినిధిని. జీవమరణములు దేవుని స్వాధీనములో నుంటాయి. యేసురక్తము నామములో ఆజ్ఞాపిస్తున్నాను. నీ పేరేమి? అని ప్రశ్నించాను. గతంలో క్రీస్తు విడుదల చేసిన సైతాను శక్తులు పేరు సేన అని చెప్పాడు.

నేను బలమైన ప్రార్ధన కొనసాగించగా సైతాను పారిపోయింది. కాథీ ముఖము పసిపిల్లవలె అమాయకంగా మారింది. ఆమెలో ఆనందము శాంతితో దేవుని స్తుతించింది. మత్తయి 10:1-8 "క్రీస్తు పరిచర్యలో తన శిష్యులకు రోగులను స్వస్థపర్చుటకు, కుష్టురోగులకు స్వస్థత సైతాను శక్తులనుండి విడుదల చనిపోయిన వారిని బ్రతికించుట నావలె మీరును చేయగలరని తెల్పారు.

లూకా 10:1-9, 17-19 "క్రీస్తు 70 మంది శిష్యులను సేవకు పంపినప్పుడు అధికారంతో సైతాను శక్తులపై విడుదల అనుభవమును బట్టి ఆశ్చర్య పడేవారు.

మార్కు 16:17 లూకా 8:2, 13:11 "దుష్ట శక్తులు యేసునామములో దూరమగునని క్రీస్తు స్పష్టంగా తెల్పారు.

కనీసం 100 సార్లకు పైన సైతాను శక్తులపై జయము కల్గుట, క్రీస్తు మంచి కార్యములు చేయుచూ సైతానుచే పీడింపబడిన వారికి విడుదల కలుగజేసారు. సరియైన ఆత్మఏదో సైతాను శక్తిఏదో వివేచించాలి.

ఎపెస్సీ 6:13 "సర్వాంగ కవచము ధరించి అంధకార శక్తులను ఎదిరించాలని ప్రభువు తెల్పారు.

సైతాను శక్తులు వ్యక్తిలో ప్రవేశించుటకు తెలిసిగాని తెలియకగాని అనుమతి పొందుతాము. ఒక వ్యక్తిలో త్రాగుడు భూతశక్తులు చేతబడి మనస్సులో పగ, నిరాశ చేరినప్పుడు సైతాను హృదయద్వారం తెరిచి యుండుటను బట్టి ప్రవేశిస్తాయి.

ప్రకటన 3:20 "అందుకే క్రీస్తు తలుపు యొద్ద నిలిచి తట్టుచున్నారు. ఎవరైనా క్రీస్తును ఆహ్వానిస్తే వచ్చి నిలిచివుంటారు.

ఏసునామంలో ప్రతివ్యాధి నివారణకాగలదు. కీళ్ళవాతం, కేన్సరు, కడుపులో అస్వస్థతలు మరెన్నో వ్యాధులు ప్రార్ధన ద్వారా స్వస్థత పొందవచ్చును.

ఒక వ్యక్తి వింత వ్యాధి హెపటైటీస్ (Hepatitis C) వల్ల త్వరలో మరణము రావచ్చునని డాక్టర్లు తెల్పారు. ప్రార్ధన ద్వారా అతనిలో ఐదు దయ్యాలనుండి విడుదల లభించగా డాక్టర్లు రిపోర్టులో స్వస్థత గ్రహించి ఆశ్చర్యపడ్డారు. యీ అనుభవాల్లో కోర్టురూములో జడ్జి దేవుడే. న్యాయశాస్త్రము దైవవాక్యము. సైతాను నుండి విడుదల చేయుటలో సరియైన నియమాలుంటాయి.

కోర్టురూములో నిరూపించబడేది సత్యమనే పునాదిమీదనే. సైతాను అబద్ధికుడు చెప్పేవన్నీ అసత్యాలే. మోసము ఏలుబడి చేస్తుంది. ప్రతి విశ్వాసి న్యాయము కాపాడే లాయరుగా వర్తిస్తాడు. దేవుని దూతలు సాక్షులుగా నిలుస్తారు. ప్రతిసారి న్యాయమునకే విజయము లభిస్తుంది. న్యాయమనగా సైతాను అబద్ధాలు అపజయమగుట క్రీస్తురక్తములో కడుగబడిన విశ్వాసి మాత్రమే ఈ కోర్టులో న్యాయము గూర్చి నిలువగలడు.

ఒకప్పుడు న్యూయార్క్ జైలులో ఎన్నో హత్యలు చేసిన సేమ్ కుమారుడు డేవిడ్ (David Berkouitz) గురించి విన్నాను. 1978వ సంవత్సరములో నేను ఒక ఉత్తరము వ్రాసాను. ఆ తర్వాత యావజ్జీవ ఖైదీగా నిలిపారు.

నేను వ్రాసిన ఉత్తరములో "నీవు పశ్చాత్తాపపడితే దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు. యేసు నిన్ను రక్షించగలరు" అని వ్రాసాను. వెంటనే జవాబు వచ్చింది. "పిచ్చి పిచ్చి వ్రాతలు వ్రాయుట మానుకో. నేను ఒకవేళ బయటకు వస్తే నిన్ను చంపేస్తాను జాగ్రత్త" అని జవాబిచ్చాడు.

సరిగ్గా 12 సంవత్సరాలు గడిచాయి. ఒకజైలులో నేను పరిచర్య చేయుచుండగా ప్రసంగ సమయము గడిచిన తర్వాత ఒక వ్యక్తి నన్ను చేరాడు. అతని చేయి ఆప్యాయంగా నా భుజముపై నుంచాడు. అయ్యా పాస్టరుగారూ, మీరు ఎంతో ప్రేమతో సాహసంతో జైలుపరిచర్య చేయుట నాకెంతో ఆనందం తృప్తి ఆశ్చర్యం కల్గిస్తుంది. అందరూ యీ స్థలాలకు వచ్చి సేవ చేయలేరు. నేనెవరినో గుర్తించగలరా? 12 సంవత్సరాల క్రితం నా క్షేమము కోరి ఉత్తరం వ్రాసిన డేవిడ్ అనే హంతకుడిని నేనేనండి".

చీకటిలో కాంతిరేఖను మీరు వెలిగిస్తున్నారు వందనాలు అన్నాడు. "డేవిడ్, నీవు రక్షింపబడ్డావా?" ఔనండి కొన్ని సంవత్సరాల క్రితము క్రీస్తు నా భయంకర పాపాలనుండి రక్షించారు. పత్రికలవారు తన చరిత్ర మార్చి తెల్పారు. నావలె రక్షణ పొందుటకు ఐరిష్ జైలులోనున్న ఒక యవ్వనస్తునికి ఉత్తరము వ్రాయగలరా. న్యూయార్క్ జైలువారు వేరే వ్యక్తులకు ఉత్తరము వ్రాయుటకు అనుమతిలేదు. డేవిడ్

ఉత్తరము వ్రాయమని కోరిన యవ్వనస్తుడు గొప్ప నేరస్తుడు. తన 15వ ఏట 15 మందిని చంపాడు. అతని పేరు ఎడ్డి (Eddie Ferncombe)

అతను ఐర్లాండులో అతిక్రూరమైన నేరస్తుడుగా నున్నాడు. గ్యాంగ్‌లీడర్, మాదక ద్రవ్యాలు సేవిస్తూ అందరికీ భయం కల్గించే హంతకుడు. ఐర్లాండు చెరసాలలో అత్యంత గొప్ప సెక్యూరిటీ నిచ్చి లోపల సెల్‌లో ఇనుప సంకెళ్ళతో బంధించేవారు. డేవిడ్ సలహా మేరకు ప్రతి వారము అతనికి ఉత్తరాలు వ్రాసేవాడిని. యీ రీతిగా కొన్ని వారాలు వ్రాసాను.

అద్భుతంగా అతను కూడా క్రీస్తును రక్షకునిగా స్వీకరించాడు. నా ప్రసంగాల సిడిలు వినాలని కోరాడు. కొన్ని వారాల తర్వాత వచ్చిన జవాబు ఆనందం ఆశ్చర్యం

కల్గించింది. మూకుమ్మడిగా సైతాను శక్తులను బంధించే ప్రార్ధన దైవశక్తితో యేసునామంలో ఆయన రక్త శక్తితో ప్రార్ధించిన టేపులు విన్నాడు. ఆ టేపులో నా మాటలను విన్నవెంటనే శరీరంలో గొప్ప స్పందనకల్గి వణుకు పుట్టిందన్నాడు. చెమటలు పట్టిన శరీరముతో కంపించసాగాడట. ఒళ్ళంతా వేడిగా మారగా చల్లని నీళ్ళు ముఖంపై జల్లుకున్నాడట.

అది చలికాలము. అయినను వేడి కల్గిందట. అతనిలో చాలా దయ్యాలు కాపురమున్నట్లు ఆ జైలు పాస్టరు గారికి తెలిపారట. ఆయన బిగ్గరగా నవ్వాడట. నన్ను అతని జైలు దగ్గరకు రమ్మని ఆహ్వానించాడు.

దేవుడు ఆశ్చర్యంగా నా ప్రయాణము విజయవంతం చేసాడు. ఐర్లాండు చేరాను. అది డబ్లిన్ సమీపంగా ఉంది. నేను చూచిన జైళ్ళన్నింటిలో అతి భయంకరంగా అతి చీకటిగా చాలా బందోబస్తుతో నిలిచింది.

ప్రైవేటుగా విజిటర్స్ కొరకు ప్రత్యేకించబడిన చిన్న స్థలంలో ఎమ్డ్డీని ప్రప్రథమంగా కలిసాను. అతని చేతికి కాళ్ళకుంచిన సంకెళ్ళు సడలించారు. సైతాను ప్రవేశించగల ద్వారాలగూర్చి వివరించాను. క్షమించలేని కఠిన హృదయంతో నున్నాడు. నీ మనస్సులో నున్న పగ, కోపం తొలగించి క్షమించనిచో నీలోనున్న దయ్యాలను విడుదల చేయుట నాకు అసాధ్యమని తెల్పాను.

“నేను బయటపడితే నాపైకి లేచిన వాడిని చంపితీరతానన్నాడు. నీవు మారకపోతే నేను వెళ్ళిపోతానని లేచి వెళ్ళి తర్వాత వస్తానని రెండు రోజులు తర్వాత తిరిగి ఎడ్డీని కలిసాను. నేను ఎడ్డి చాలా ప్రత్యేకించబడిన స్థలంలో పోలీసులు కాపలా ఉండగా కలిసాము. నలుగురు ఆఫీసర్లు కాపలాతో పాటు నడుము భాగములో గొలుసులుంచారు. కాళ్ళకు బంధాలుంచారు. చేతికి బేడీలున్నాయి. అతని ముఖములో చక్కని ప్రశాంతమైన చిరునవ్వు చూచి ఆశ్చర్యపడ్డాను.

డాన్‌గారు మీరు చెప్పినట్లు నాకు చాలాకోపమున్న వ్యక్తిని క్షమించలేనని తలంచాను గాని క్షమించగల్గానండి అన్నాడు. అతని కండ్లల్లో నిజాయితీ కన్పించింది. సైతానునుండి విడుదలకు ప్రార్ధన యేసునామంలో చేయగా సంపూర్ణ విడుదల పొందాడు. జైలునుండి కూడా ఆతర్వాత విడుదల లభించిందని తెలిసికొని దేవుని స్తుతించాను.

ఆ తర్వాత టెలిఫోను ద్వారా మెస్సియానిక్ విజన్ రేడియో ద్వారా సాక్ష్యాన్ని ఇంటర్వ్యూ చేయగా సైతాను శక్తులపై జయమెట్లు లభించిందో వివరించాడు.

నేను హంతకుడను దూషకునిగా రోడ్డున పడ్డాను. నాశనకూపంలో దిగాను, లోపల చాలా క్షోభతో నిండియున్నాను. నెమ్మది లేదు. చాలా చెడుతనంతో నిండియుండి చాలా హింసాయుతంగా నిలిచాను. మానసికంగా చాలా దుష్ప్రవర్తనతో నిండిపోయాను. నేనీ బాధలన్నిటినుండి సైతాను శక్తులనుండి విడుదల పొందగానే వింతశాంతి నాలో నిండింది. చెప్పనశక్యమైన అసాధారణ వింత నెమ్మది లభించింది.

నేను రాళ్ళచే కొట్టబడకుండా నా మనస్సు మత్తులో తేలిపోయింది. నాలో చీకటి క్షణంలో తొలగిపోయింది. బాధించిన వ్యక్తిని తిరిగి చంపాలన్న భారం తొలగిపోయి దేవుని ప్రేమలో తేలిపోయింది. దేవుడు మంచి దేవుడు. బంధకాలనుండి దేవుని నామంలో విడుదల లభించిన వారంతా అద్భుత అనుభవం పొందగరని తెలిపింది.

చివరిగా ఒకవ్యక్తి దుష్టశక్తుల ప్రభావం నుండి విడుదల పొందాలంటే దేవుని వాక్యానికి లోబడాలి. ప్రతి ఆత్మ దేవుని చిత్తానికి లోబడాలి. క్రీస్తు రక్తం ద్వారా భద్రత లభిస్తుంది. నిజానికి సైతాను శక్తుల నుండి విడుదల పొందాలనే ఆశ కల్గి యుండాలి. దేవుని చిత్తంలో ఏ భాగంలో సైతాను పనిచేస్తుందో గ్రహించాలి. ఏ ద్వారం గుండా బలహీనతల ద్వారా ప్రవేశించిందో గ్రహించాలి. యేసునామంలో క్రీస్తు కార్చిన రక్త ధారలలో విడుదల గలదని నమ్మాలి.

నా సేవలో ఎందరో సైతాను శక్తుల బాధితులను ప్రార్థన ద్వారా విడుదల కలుగుట ద్వారా దేవుని నామము రక్తమునుచ్ఛరించి సాధించగల్గాను. ప్రతి విశ్వాసి యేసునాశ్రయించి విడుదలతో పాటు సైతానును పారద్రోలు ధన్యత పొందగలరని నమ్మాలి. అట్టి కృప మీకు లభించుగాక ఆమెన్.

# మెస్సీయ్య స్వస్థతాకాంతి

**కేటి సాజా**



(యోహాను 1:4) "ఆయనలో జీవముండెను. ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను"

ఏ విశ్వాసియైనను లేఖనాలను బట్టి క్రీస్తులో నున్న శక్తిని మహిమను స్వస్థతను పొందాలంటే వాగ్దానాలు అనుభవంలోకి రావాలి.

నా జీవితానుభవాల్లో స్వస్థతకు కొన్ని తాళము చెవులను దేవుడందించారు. రోజూ ఎదుర్కొనే మన సమస్యలకు సకారణాలు మరము చాలాసార్లు తెలిసికొనలేము. దేవుని మహిమను శక్తిని గుర్తించలేని వారిగా నుంటాము. ఆ శక్తి లోపలి మానసిక గాయాలను దాగిన పాపాలను సరిచేయగలదనియు, అపారశక్తితో నింపగలదని గుర్తించలేము. నా అనుభవాల ద్వారా యేసులో సంపూర్ణ స్వస్థత, ఆయన వెలుగులోని మహిమను గుర్తిస్తూ ఎన్నో అవరోధాలను ఎదుర్కొన గల్గాను.

క్రీస్తు ఒక సందర్భములో పాపపు స్త్రీతో విస్తారముగా ప్రేమించినందున విస్తారపాపాలు క్షమించబడ్డాయని తెల్పారు.

నా జీవిత సాక్ష్యము :- నా బాల్యము నుండి హాలీఉడ్ చేరి సినిమాలో నటించే తారగా జీవించాలని ఆశించాను. ప్రారంభంలో నటిగా సినిమాల్లో రాణించగల్గాను. టెలివిజన్‌లో కన్పించే దాన్ని. వ్యాపార రీత్యా ప్రకటనలతో అందరూ ఎల్లకాలము నటనా జీవితంలో నిలువలేరు గనుక తెరదిగిన వెంటనే చెడు అలవాట్లకు పూర్తిగా లోనయ్యాను. మాదక ద్రవ్యాలు సేవించుట వాటి వ్యాపారములో లీనమైపోయాను. చివరకు డబ్బుకోసము కార్లు దొంగతనము చేస్తూ, పోలీసులు వెంటాడగా తప్పించుకొనేదాన్ని. వ్యాపారంలో డబ్బు చెల్లించని వారిని బెదిరించి తుపాకి చూపించేదాన్ని. దొంగతనము, హింస ఆరంభమయినది. 12 కేసులలో చిక్కుకున్నాను. చివరకు న్యూ మెక్సికో పారిపోయి మత్తు పదార్థాల తయారీలో మునిగిపోయాను.

1999వ సంవత్సరంలో పోలీసులచే పట్టుబడి తప్పించుకొని మత్తుమందు తయారీలో ఒక గదిలో నుండగా ఆ రసాయనిక పదార్థాల తాకిడికి గది నేలపైకి ఒరిగింది. ఆ జిడ్డు పదార్థము కాలి బూట్లకి తగిలింది. ఆ తయారీలో మంటలు, వాసనల ఫలితంగా నేను అనారోగ్యంతో బాధపడ్డాను. అప్పుడే పోలీసులు చుట్టూముట్టేవారు. ఆ ప్రాంతంలో జీవించుట క్షేమము కాదని ఎంచాను. అంతలో పోలీసుల చేతికి చిక్కాను. ఆ జబ్బు ప్రభావంతో జైలులో సొమ్మసిల్లి పడిపోయాను. ఆస్పత్రిలో చేర్చగా అక్కడ నుండి తప్పించుకొని పారిపోయాను. బయటకు వచ్చినను పక్షవాతం వచ్చినట్లు శరీరము వశం తప్పి పడిపోయాను. తిరిగి ఆస్పత్రికే చేరాను.

నా తలనుండి వింత స్వరాలు తిరిగి పారిపొమ్మని ప్రోత్సహించసాగాయి. పారిపోవుటకు బదులుగా నా చేయి పోలీసు భుజంపై పడింది. ఆశ్చర్యంగా నన్నుచూచి వెంటనే చేతులకు బేడీలు వేసారు. ఇక తప్పించుకొనే అవకాశం లేకపోయింది. నన్ను తీర్పు తీర్పుకు నేరస్తురాలిగా నేను ఒప్పుకొన్న తప్పులన్నింటిని బట్టి 13 సంవత్సరాలు జైలుశిక్ష విధించారు.

నేను జైలులో ప్రవేశించిన మొదటి సంవత్సరములో చాలా కోపం చిరాకుతో గడిపేదాన్ని. గార్డులతో మిగిలిన జైలువారితో గొడవ పడేదాన్ని. జైలు అధికారులకు నన్ను లోపర్చుకొనుట చాలా క్లిష్టంగా తోచేది. నాతోటి జైలులో నున్న ఒక స్త్రీ నాపై చాడీలు చెప్పగా నేను ఆమెను కొట్టాను. నన్ను తీవ్రంగా బాధించి క్రిందపడేసారు. ఆ సమయంలో వింత సంభవించింది. నేలపై కూలబడిన నేను నేలంతా చల్లగా తాకింది. మూత్రపు వాసన భయంకరమైన వాంతి చేసుకున్నాను. చాలా అసహ్యంగా నుండే పరిసరాలలో నిలిచాను. సమీపంలో నున్న గోడ ఆధారంగా నిలబడ్డాను. ప్రభువు చిత్తంతో ఎల్లప్పుడు నేను జీవించే స్థితిలో లేను. నీవే నాలో జీవించాలి నేను రిక్తుడను. ఖాళీగా నున్నాను. కనికరించు ప్రభూ అన్నప్పుడే అద్భుత సహాయం స్వరంతో గానీ దర్శనంతో గాని ఎందరికో లభిస్తుందని ఆ తర్వాత క్రీస్తును తెలిసికొన్నప్పుడు గ్రహించగల్గాను.

ఇక జీవించుట నాకు చేతకాదు. బయట ప్రపంచంలో వ్యక్తులతో పోరాడి అలసిపోయి నేను నాలోనేను అంతర్యుద్ధంతో నలిగిపోయాను. నేను నాతోనున్న దేవునితో యాకోబువలె పెనుగులాడానని అర్థమయింది. దేవుని ప్రత్యక్షత లభించింది. “కొధీ,

ఉన్నపాటున నీవు బందీగా నుండి సర్వమూ సమర్పించుకో. అదే నీపట్ల నా చిత్తము" యీ స్వరాన్ని స్పష్టంగా విన్నాను. దేవుని వైపు నా దృష్టంతా మరల్చుకొనుట ద్వారా గణనీయమైన మార్పులు కల్గాయి.

ప్రభువు స్వరము వినుట :- కౌధీ స్పష్టంగా దేవుడు మాట్లాడాడని గ్రహించింది. సంపూర్ణంగా తన జీవితం దేవునికి అర్పించాలని ఆశించగా వెంటనే పూర్తిగా మార్పుగల జీవితం గలదై బైబీలు సంపాదించుకొని చదువుటకారంభించింది. వాక్య ధ్యానంలో మనస్సులో పూర్ణశాంతి లభించింది. పరిశుద్ధాత్మ నడిపింపులో ఇశ్రాయేలీయులంతా బందీలుగా ఫరో క్రింద బానిసలైయున్నారని గ్రహించింది. నేను తెలుసుకున్న సత్యాలు యితరులకు బోధించసాగాను. నాతోటి వారంతా ఆసక్తితో వాక్యము వినుట, ఆ తర్వాత ప్రార్ధనతో గడుపుట సెల్ యజమానులకు ఆశ్చర్యం కల్గించిందని తెల్పింది.

నా రక్షణ సాక్ష్యము :- ప్రభువు స్వరం విన్నంతనే నా పాపాలన్నీ ఒప్పుకొని రక్షణ అనుభవం పొంది, బైబీలు ధ్యానిస్తూ కొత్త అర్ధాలు తెలిసికొని యితరులకు బోధించి సాక్ష్యము చెప్పుట కారంభించాను. నేను బంధీగా నున్నను దేవుడు ఆత్మలో విడుదల నిచ్చారు. క్రొత్త బంధాన్ని దేవునితో పొందాను. నాలో ప్రతి అణువులో దేవుని తలంపులు నిండాయి. జైలుజీవితం దేవుని గూర్చి పూర్తిగా తెలుసుకొనే ధన్యత నిచ్చింది. జైలులో క్రీస్తునెరుగుట అనుభవాలు కొందరికి వ్యతిరేకతను కల్గించాయి కానీ

1 రాజులు 8వ అధ్యాయంలో సొలోమోను చేసిన ప్రార్ధన బాబిలోను చెరనుండి రప్పించుటకు ఇశ్రాయేలీయులంతా దేవుని ప్రార్ధించి హృదయపూర్వకంగా సేవించారని తెల్పారు. బైబీలులో రక్షిపబడుట వాక్యాధారమే. ప్రభువు రెండవసారి నాతో సూటిగా మాట్లాడారు. నేను జైలునుండి విడుదల పొందుతాననియు, ఫలానా రోజు తారీఖుతో సహా ఖచ్చితంగా తెల్పారు. నా మాటలు జైలు అధికారులు నమ్మలేదు. మెంటల్ రోగిగా పరిగణించారు. కనీసము 1200 మంది నా మాటలు ఎగతాళిగా తీసుకొని నవ్వేవారు.

చివరకు నేను ఆత్మహత్య ప్రయత్నం చేస్తానేమోనని భయపడ్డారు. అద్భుతంగా 6 నెలల తర్వాత ఫెడరల్ కోర్టులో నా కేసు నేను గెలిచాను. సరిగ్గా జైలు చేరిన 7 సంవత్సరాలకు ప్రభువు తెల్పినతేదీ ప్రకారము నాకు విడుదల లభించింది. దేవుని అపార శక్తి, ప్రభావము గ్రహించి అత్యంత ఆశ్చర్యచకితులై అవాక్కయ్యారు.

స్వస్థతా వరంతో ప్రభువు అభిషేకించుట :- క్రీస్తు నన్ను ప్రేమించి మంచి సందేశాల నందించేవారు. ఆయన సూటిగా నాతో చెప్పిన దేమనగా "కౌధీ, నీవు నన్ను నమ్మి 2సంవత్సరాలు గడిచాయి. నేను నిన్ను అభిషేకించగా నా కొరకు నీవు సేవచేస్తావు. నీవు కాలిపోర్నియాలో రెడింగ్స్ ప్రాంతంలో బిల్ జాన్సన్ గారి చర్చికి వెళ్ళు అది చేతనీ చర్చి.

మత్తయి 10:1 లో చెప్పబడినట్లు ఆత్మాభిషేకమిచ్చి స్వస్థతావరంలో నా సేవలో నిన్నువుపయోగించుకుంటాను. నాకీ సందేశమందిన తర్వాత చాలా ఉత్సాహంతో ఉల్లాసంతో కనిపెట్టసాగాను. అప్పటికే నా తల్లికి ఎముకలన్నీ తినివేసే వింతరోగం వల్ల విపరీతంగా నొప్పితో బాధలో ఉంది. యిది నా అనుభవంలో మొదటిగా స్వస్థత విడుదల కాగలదని కనిపెట్టసాగాను.

శక్తిజనకం ఆరంభమైంది :- ప్రభువు నాకొక ప్రత్యేక తలాంతునిస్తున్నారని గ్రహించాను. నాలో ఎలక్ట్రిక పవర్ జనరేట్ అయిన విస్పోట శక్తి నిండిందని గ్రహించాను. నేను ప్రార్థించుట కారంభించగానే నా చేతులు, భుజాలు, శరీరమంతా వెచ్చని శక్తితో ఆవరింపబడింది. నా తల్లి పడక చేరి ప్రార్థించాలని పరుగెత్తాను.

నేను వేళ్ళి మా అమ్మకోసం ఆత్మాభిషేకంతో ప్రార్థించిననూ ఏమీ మార్పు లేదు. నేను వదలకు ప్రార్థిస్తూనే వున్నాను. ఆ సమయంలో నా తండ్రి ప్రోస్టేట్ కేన్సర్ వ్యాధితో బాధలో నుండగా ప్రార్థించాను. వెంటనే స్వస్థత లభించింది. ఆపరేషన్ అవసరత తప్పించిన ప్రభుని స్తుతించాను. నాలో దైవశక్తి దాగివుందని అర్థం చేసుకోగల్గాను. నా తల్లిలో దాగిన పాపమువల్ల స్వస్థత రాలేదని తలంచాను. ఏదైనా ఒక వ్యక్తిలో గల దయ్యాలనుండి విడుదల పొందిన తర్వాత రోగము కొరకు ప్రార్థించాలని వాక్యం బోధిస్తుంది.

మత్తయి 10:1 నా తల్లిలో నుండిన సైతాను శక్తుల ప్రభావము తొలగింపబడాలని గ్రహించుటలో మెళకువలను పొందాను. అదేమనగా సైతాను రాజ్యములోనున్న దయ్యాలకు రెక్కలుంటాయి. సేన అని దయ్యము పట్టినవాడు చెప్పాడుకదా! సేన అనగా గొప్పసైన్యము అని అర్థము. జనరల్స్ కోలోనెల్స్, సార్జంట్లు మొదలగు అంతస్తులు ఉంటాయి.

మార్కు 3:27 "ఒకడు బలవంతుడైన వానిని మొదట బంధించితేనే తప్ప ఆ బలవంతుని ఇంట జొచ్చి వాని సామగ్రిని దోచుకొననేరడు

ఎఫెసి 6:12 " ఏ రాజుకైనా రాజ్యముంటుంది. సైతాను రాజ్యములో ప్రధానులు అధికారులు అంధకార సంబంధమగు లోకనాధులు, ఆకాశమండలమందున్న దురాత్మ సమూహాలు, యివన్నీ వున్నాయి. మనమీ ఆర్డరు ప్రకారము దయ్యాలను వదిలించాలి.

1 సమూయేలు 17:8-9 దావీతు గొల్యాతు అనుభవంలో నన్ను గెలిస్తే నా సైన్యము మీకు లోబడగలమని గొల్యాతు సవాలు చేసాడు. దావీదు గొల్యాతును చంపగా, పిలిస్తీయులంతా అపజయము పొంది పారిపోయారు.

లూకా 4:56 "క్రీస్తు తన పరిచర్య ఆరంభములో 40 రోజులు ఉపవాసము ఉన్నప్పుడు సైతానుచే శోధించబడ్డాడు. సైతాను రాజ్యములను చూడమని సవాలు చేసింది. క్రీస్తు వాక్యం ద్వారా సైతానును జయించారు. ఆ తర్వాత క్రీస్తు తన సేవను ఆరంభించారు. క్రీస్తు సరియైన పద్ధతిలో జయించారు.

నా తల్లి విషయము ఏ శక్తిని ముందుగా ఎదిరించాలో ప్రార్ధించాను. యెషయా 14 చూపించాను. బాబిలోను రాజ్యం గూర్చి వివరణ ఉంది. శారీరకంగా బంధీలను చేసి బాధించిన విధము తెల్పారు.

ఎఫెస్సీ 6:17 "మనకున్న గొప్ప ఆయుధము వాక్యమే. నా నమ్మకమును బట్టి ప్రార్ధించగా నా కడుపులోనుండి కాళ్ళనుండి తీవ్రమైన పరిశుద్ధాత్మ అగ్ని తాకిడి ఆరంభమైంది. నేను బైబిలు వాక్యాలను వల్లించుట ఆపలేదు. నాకు దర్శన భాగ్యము లభించువరకు ప్రార్ధించగా రెండవ పరలోకం నుండి ఒకవ్యక్తి క్రిందకు పడిపోవుట చూచాను. అతను బిగ్గరగా అరుస్తున్నాడు. వెంటనే ప్రభువుని యిది ఏమని అడిగాను.

లూకా 10:18 " సైతాను మెరుపువలె వెలుగు దూత రూపంలో పడుట చూచాను. వెనువెంటనే అనేక అద్భుతాలు ఆరంభం కాసాగాయి. అనేకులు అద్భుత స్వస్థతలు పొందసాగారు.

1. నా తల్లికున్న 10 సంవత్సరాల బాధనుండి విడుదల పొందింది. ఒక వ్యక్తికి త్రాగుడు వల్ల పతనమైన శరీరము ముఖము బూడిదరంగుగా మారింది.

2. శరీరమంతా చెమటలు కారసాగాయి. నేను సైతానును ఎదిరించి ప్రార్థించగా అతనికి విడుదల లభించింది.

3. ఒకస్త్రీ త్రాగుడు వల్ల వాంతులు విరోచనములతో బాధపడసాగింది. ఆమె శరీరము ఎరుపురంగులో ఉంది. ప్రార్థన తర్వాత శరీరపు రంగు మారింది. జ్వరతీవ్రత తొలగింది. స్వస్థత లభించింది. సీముతో గాయాలు గలవారు వైరస్ వ్యాధిగ్రస్తులు స్వస్థత పొందారు. మరొక స్త్రీకి శరీరంలో నొప్పి తీవ్రత భరించలేక ఆత్మహత్య చేసుకోదలచింది. నాకు ప్రార్థనలో

యెషయా 14:6 బబులోను రాజు సైతాను శక్తి అని తెలిపారు. 3 రోజుల తర్వాత పూర్తి స్వస్థత లభించింది. ఆ తర్వాత 6 నెలలు గడిచాక ఆస్ట్రేలియా వెళ్ళాను. ఒక స్త్రీకి శరీరములో ఎముకలు అతిబలహీనమై అవి కడుపులోనికి చొచ్చుకొనిపోయి తీవ్రంగా బాధ పడగా ప్రార్థించాను. తుంటె ఎముక కొరకు ప్రార్థించిన ఫలితంగా దేవుని నామంలో వెలుగు ఆమెను తాకాలని ప్రభువుని అడిగాను. ఆమెకు స్పష్టంగా ఒక దివ్య కాంతితోపాటు దేవదూతను చూచిందట. ఆ కాంతి ఆమె తుంటిని తాకుట చూడగా స్వస్థత పొందింది. ఆ స్వస్థత సమయంలో ఉరుము అనే మాట విన్పించింది.

యెహెజ్కేలు 37:7 "ఎముకలు కలుసుకొన్నప్పుడు ఉరుము వంటి శబ్దము విన్పించుట వాక్యములో లిఖించబడింది. ఆ స్వస్థతా సమయంలో నా విశ్వాసం వాక్యానుసారంగా జరిగే అద్భుతాలను బట్టి వృద్ధికాసాగింది. నేను ఆమెను సమీపించి ప్రార్థించినప్పుడు తుంటె ఎముకుల సరిగ్గా వాటిస్థానంలో పెట్ అయినందున పూర్తిగా నొప్పిపోయింది.

ఏదైనా అద్భుతాలు జరగాలంటే నేనే వెలుగునన్న యేసును ఎక్కువగా మనలో యిముడ్చుకోవాలని గ్రహించాను. ఆయనను మనము ధరించాలి. ప్రార్థనలోనే ఎక్కడ కూర్చున్న వారికి అక్కడనే స్వస్థతలు లభించుట ఆశ్చర్యానందాలను కల్గించేది. రోగుల స్వస్థత, దయ్యాల విడుదల వైరస్ నొప్పుల నుండి స్వస్థతలు కుర్చీలో కూర్చున్న వారికి అదే స్థలాల్లో లభించగా దేవుని స్తుతించి ఘనపర్చేవారు.

మెదడు లోపంనకు స్వస్థత :-

మలాకి 4:2 "దేవుని కాంతి ఉదయించగానే అతని రెక్కలు ఆరోగ్యం కల్గిస్తాయి.

హెబ్రీ పదము " Marpe" మార్ప్ అనగా మానసిక నెమ్మది పొందుట. అది స్వస్థతలోనే లభించగలదు.

## స్వస్థతా వరము ప్రతి విశ్వాసి పొందగలరు

దేవుడు ప్రతి విశ్వాసికి యిచ్చిన వరాలను రెట్టింపు చేయగలడు. ప్రతి వ్యక్తి నావలె ఆయన ఆత్మలో నింపబడాలని కోరుకుంటారు. అది క్రీస్తును మనము మోసుకొని పోవాలి.

చాలామంది యీ వరాలను పొందక పోవుటకు గల కారణమేమనగా వారి ఆత్మలో గాయాలుంటాయి. అవి పాపముతో నింపబడి వుంటాయి. మనల్ని ఎవరైనా గాయపరచి వుంటారు. వీటివల్ల సైతాను ఆ ద్వారంలో ప్రవేశించి రోగాలు, మానసిక బాధలు సైతాను శక్తి ప్రభావాలు, ఆర్థిక యిబ్బందులను కల్గిస్తాయి.

3 యోహాను 1:2 మీ ఆత్మ రెండు విధాలుగా వర్ధిల్లాలి. ఆత్మీయంగా శారీరకంగా కూడా అభివృద్ధి చెందాలి.

యోహాను 14:30 "క్రీస్తు ధైర్యంగా చెప్పిన దేమనగా నాలో పాపం ఏదీలేదు. నాపై సైతాను ఎన్నటికీ దాడిచేయదు.

మార్కు 5:7 "యేసూ, సర్వోన్నతుడైన దేవుని కుమారుడా, నాతో నీకేమి? నన్ను బాధపరచకుమని దేవుని పేరట నీకు ఆనబెట్టుచున్నానని బిగ్గరగా కేకలు వేసెను.

మన ఆత్మ రక్షింపబడగా సైతానుకు ఎట్టి అధికారముండదు. సేన అనే దయ్యము పట్టినవాడికి గతంలో మానసిక గాయాలవల్ల సైతానుకు ప్రవేశము కల్గినందున ఆ సేన సమాధులకు నడిపించగా అక్కడే బాధలో నున్న వ్యక్తికోసం క్రీస్తు సమీపించారు. సైతాను శక్తులను క్రీస్తు వెలుగు పారద్రోలిన తర్వాత స్వస్థచిత్తుడై ఆత్మలో నిర్మలత్వంతో ఆత్మీయంగా సైతాను పై జయము పొందగలడు. నా అనుభవంలో గతంలో నేను మత్తుపదార్థాల తయారీలో నున్న అనుభవాన్ని జ్ఞాపకం చేయగా నా ఆత్మలో గాయపుఛాయలు వున్నాయని ప్రభువు తెల్పారు. సరిగ్గా ప్రసంగించే సమయంలో ఆ జ్ఞాపకాలను బట్టి వెలుగై యున్న క్రీస్తును గూర్చిన వాక్యాలన్నీ ధ్యానించాను. ఆత్మలో విడుదల కల్గింది.

నా హోటలు గదిలో నుండి మీటింగుకు వెళ్ళనై యుండగా ఆరసాయన పదార్థాలు గతంలో నేను పాపస్థితిలో చేసిన వ్యాపారము సమయంలో నా పాపము మరలా జ్ఞాపకం చేసారు. ఆ వాసనలు గతంలో ఆ బిల్డింగులో వ్యాపారము జరిగిందని

తెల్పారు. తిరిగి ప్రార్ధించి సంపూర్ణ విడుదల పొందాను. చాలాసార్లు గత పాపాల గాయాలు గూర్చి పూర్తి విడుదలకై ప్రార్ధించాలని నేర్పారు.

మరొక ప్రయాణంలో విమానంలో నుండి ఒక క్రొత్త ప్రాంతంలో దిగిన సమయంలో భయంకరమైన వాంతులు నీర్సము వల్ల రోగినయ్యాను. ఆత్మలోపల నున్న పాపాలు ప్రభువు జ్ఞాపకం చేసారు. ఏ పాపాలు నాలో దాగినవో తెలుసుకొని క్రీస్తు వెలుగు నాలోకి రమ్మని ఆహ్వానిస్తూ సైతాను శక్తులపై విడుదలకై గట్టి స్వరంతో యేసునామంలో నన్ను బాధించే దుష్టశక్తులు గత పాపాల ఛాయలు దూరమవ్వాలని భారంతో ప్రార్ధించి విడుదల పొంది ఆనందంతో ధైర్యంగా సైతానును ఓడించిన తర్వాత తిరిగి నాలో ఆత్మశక్తి ప్రభావంతో అద్భుతాలు ఆరంభమయ్యాయి.

## పరిశుద్ధాత్మ సహాయంతో స్వస్థతా వరం పొందుటెట్లు?

1.మొదటి సోపానము :-

ప్రప్రధమంగా మన ఆత్మలో దాగిన గాయాల వివరాలను ప్రార్ధించి పరిశుద్ధాత్మ ద్వారా తెలిసికోవాలి. వ్యర్ధంగా ఊహించుకోరాదు. ఒక రీతిగా జ్ఞాపకం తెచ్చుకొనుట ద్వారా, దర్శనాల ద్వారా, కలల ద్వారా, యితరులు జ్ఞాపకం చేయుట ద్వారా సరిగ్గా గ్రహించి విడుదలకై ప్రార్ధించాలి.

2. రెండవ సోపానము :-

గాయము గూర్చి గుర్తెరిగిన తర్వాత దానిపై కేంద్రీకరిస్తూ పశ్చాత్తాప పడాలి. గాయానికి గల సకారణాన్ని వివేచింపాలి. నీవు చేసిన గాయమైననూ, యితరులు నిన్ను గాయపర్చుగా కల్గిన మానసిక గాయమైననూ ప్రార్ధన ద్వారా విడుదల పొందాలి. పశ్చాత్తాపము, క్షమద్వారా లభించిన విడుదల తర్వాత క్రీస్తు మహిమగల వెలుగు మన ఆత్మలో ఆవరించునట్లు ప్రార్ధించాలి. అప్పుడే స్వస్థత లభిస్తుంది. గాయాలు చాలా తీవ్రమైనవి కావచ్చు. పశ్చాత్తాప పడుటకు అంగీకరించలేక పోవచ్చు. ఒక తండ్రి మారుటి తండ్రి కావున తల్లి ముందే తన కుమార్తెతో అసభ్యంగా వ్యభిచార పాపము చేయగా ఆపగ గాయము. ఆ బిడ్డను బాధించింది. ఆమె నేరమేమీ లేదు. అమాయకురాలే.

యోబు 33 అధ్యాయములో దర్శనాలు కలలు మేల్కొలుపునిస్తాయి. ఆమెకు దర్శనముద్వారా చూపిన సత్యము బట్టి వారిని క్షమించింది. ప్రశాంతత కల్గింది. మహిమగల క్రీస్తు కాంతి ఆత్మలో ప్రవేశించాలంటే వాక్యభాగాల్ని ధ్యానం చేయాలి.

సంఖ్యా కాండము 21 "ఇశ్రేయేలీయులు మోషేపై దేవునిపై సణిగారు, దాని ఫలితంగా పాములను పంపగా అనేకుల మృతి చెందారు. వారు పశ్చాత్తాప పడాలని దేవుడు కోరాడు.

రెండవదిగా ఇత్తడి సర్పము వైపు తేరి చూడాలని తెల్పారు.

సంఖ్యా కాండము 21:9 "క్రీస్తు వెలుగువైపు రోజుకు రెండుసార్లు 10 లేదా 15 నిమిషాలు తేరిచూస్తూ తీక్షణంగా ప్రార్థించినచో మహిమగల వెలుగు ఆత్మీయంగా లభిస్తుంది.

మలాకి 4:2 "దేవుని నామమును గౌరవించి ఆరాధిస్తే నీతి సూర్యుడు ఉదయిస్తాడు. అతని రెక్కలు ఆరోగ్యమునిస్తాయి. రెక్కలనగా అర్థమేమి?

హెబ్రీ పదము (Kanaph) కానఫ్ అంటారు. హెబ్రీ పదము అర్థము యూదులు వాడే ( ప్రార్థనా శాలువా ) (pnaye shaunt)

రెక్కలు మహిమను చూచిస్తాయి. హెూరేబు కొండవద్ద ఇశ్రాయేలీయులు చూచిన మహిమ వెలుగు అదే. క్రీస్తు స్వస్థత శక్తితో మహిమ కాంతితో లేచినిలుస్తారు. ఆ కాంతి ఆత్మీయ స్వస్థతనిస్తుంది. అది ఆరాధన ద్వారా లభిస్తుంది. స్తుతుల సింహాసనముపై ఆసీనుడగు దేవుని మహిమ పర్చాలి.

మత్తయి 17: "క్రీస్తు ఎతైన కొండపై రూపాంతరం పొందిన వేళలో గొప్ప మేఘము మహిమతో వెలుగుతో ఆవరించి అది కావాలి. దైవ వాక్యంలో వెలుగునకు సంబంధించిన వాక్యభాగాలు పదే పదే ధ్యానించాలి. ఆ ధ్యానంలో వాక్యం ద్వారా నిండైన వెలుగును మనస్సులో నింపుకొని స్థిరత కల్గి మానసిక గాయం తొలగిపోవు వరకు ధ్యానం ఆగిపోరాదు. నా అనుభవంలో 3 రోజులిలా వెలుగుతో నింపబడ్డాను.

మత్తయి 4:16 "చీకటిలోని ప్రజలు గొప్ప వెలుగు చూస్తారు. సైతాను శక్తులు దూరమవుతాయి. ఆతర్వాత సైతానును పూర్తిగా ఎదిరించాలి. మహిమగల వెలుగునే ధ్యానించిన తర్వాత గాయాల జ్ఞాపకాలుండరాదు. చాలాసార్లు మానసిక గాయాలు గతంలో బాధించినవి తిరిగి జ్ఞాపకము వచ్చే అవకాశముంటుంది.

వులుగునే ధ్యానిస్తూ ఆనందంగా జీవించాలి. గాయము ప్రభువు చూపిస్తున్నారంటే దానిని స్వస్థపర్చదలచారనే అర్థము. నీ దృక్పధమంతా మహిమ గల కాంతి వైపు చూడాలి.

దేవుడు నిన్ను స్వస్థపర్చు సమర్థుడని పూర్తిగా నమ్మాలి. నిన్ను ప్రేమించి నీకు విడుదల నివ్వదలచి యిష్టపడుచున్నారని గ్రహించాలి.

నీవు పూర్తిగా వెలుగుతో నింపబడినపుడు నీవు దీపస్థంభముపై పెట్టబడిన కాంతివిగా మారి అనేకుల జీవితాలకు కాంతినందించగలవు. క్రీస్తులో స్వస్థత పొందుటకు ధ్యానించవలసిన మహిమ వెలుగు పొందు వాక్యభాగాలు

| | | | |
|---|---|---|---|
| 1. | మలాకి 4:2 | 2. | మత్తయి 4:16 |
| 3. | లూకా 11:34-36 | 4. | John 1: 4-5,9 |
| 5. | యోహాను 8:12 | 6. | యోహాను 12:35,36 |
| 7. | 2 కొరింథీ 4:6 | 8. | కొలస్సీ 1:12 |
| 9. | 1 దెస్స 5:5 | 10. | యాకోబు 1:17 |
| 11. | 2 పేతురు 1:19 | 12. | 1 John 1:5 |
| 13. | 1John 1:7 | 14. | 1 John 2:8-10 |

నా జీవితంలో అద్భుతమైన అనుభవమేమనగా నాకవసరమైన బైబీలు భాగం పరిశుద్ధాత్మ ద్వారా తెలియజేయమని ప్రార్థించగా సరియైన వాక్యం లభించేది. సరిగ్గా అదే వాక్యం నాకు ఎగిరి నా మసస్సు ముందుంచేవారు.

ఉదాహరణకు యోహాను 3:12 వస్తే అది చదవాలి. ఒక్కొక్కసారి చెవికి వినబడుతుంది. వేరే మాటలు ఎన్నటికీ నమ్మరాదు.

క్రీస్తుయేసు రాజులకు రాజు. మహిమగల రాజు. క్రీస్తుయేసు పైననే మన సంపూర్ణ లక్ష్యముంచాలి. అది ఆరాధన, పాటలు, సంగీతం, ఉపవాసం బైబీలు స్టడీ, ధ్యానం ఏదైనా కావచ్చును. వాక్యధ్యానము ప్రార్థనపై కేంద్రీకరించాలి. పరిశుద్ధాత్మ సహాయం కోరాలి. తగిన వాక్యభాగం తలంపునకు రావాలని కోరాలి.

క్రీస్తు మహిమకాంతి నీపై ప్రకాశించేవరకు ఆయన ముఖము యొక్క కాంతిపై దృష్టివుంచాలి. ఆయన నీతి సూర్యుని కాంతి నీపై ఉదయించగా ఆయన రెక్కలు ఆరోగ్యమిస్తాయన్న ధ్యానంతో ఏకాగ్రత కల్గి ఉండాలి. పరలోకము భూలోకంనకు రప్పించగల విశ్వాసము కావాలి. నా వెబ్ సైట్ ద్వారా నా పరిచర్యలను గూర్చి తెలిసికోగలరు. www. expected end ministries.com - htttp://

twiller.com expected end

భయంకర పాపస్థితిలో జైలుపాలై సిగ్గుగల గతం నుండి రక్షించి గొప్ప దీవెన కరమైన జీవితాన్నిచ్చిన ప్రభువునకే స్తుతి మహిమ కల్గుగాక. చదువరులలో నా అనుభవాలు స్ఫూర్తినిచ్చి ప్రభుని ప్రేమ చాలని నా ప్రార్ధన ఆమెన్.

## *REFERENCES*

1. మలాకి 4:2

అయితే నా నామమందు భయభక్తులు గలవారగు మీకు నీతి సూర్యుడు ఉదయించును. అతిన రెక్కలు ఆరోగ్యము కలుగజేయును.

2. మత్తయి 4:16

జెబులూను, నప్తాలి, గలలియా, చీకలిలో కూర్చుండియున్న ప్రజలందరును గొప్ప వెలుగు చూచిరి. మరణ ప్రదేశములోను మరణ ఛాయలోను కూర్చుండి యున్న వారికి వెలుగు
ఉదయించెను.

3. లూకా 11:34-36

నీ దేహమునకు దీపము నీకన్నే గనుక నీ కన్నుకు వెలుగు ఉంటే నీ దేహమంతయు వెలుగు మయమైయుండును. నీలోనుండు వెలుగు చీకటియై యుండకుండా చూచుకొనుము.

ఏ భాగమైనా చీకటికాక నీ దేహమంతయు వెలుగు మయమైతే దీపము తన కాంతివలన నీకు వెలుగిచ్చునపుడు ఎలాగుండునో అలాగు దేహమంతయు వెలుగు మయమై యుండును.

4. యోహాను 1:4,5,9

ఆయలో జీవముండెను. ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను. ఆ వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది గాని చీకటి దానిని గ్రహింపకుండెను. 9వ వచనము నిజమైన వెలుగుండెను అది లోకములోనికి వచ్చుచు ప్రతి మనుష్యుని వెలిగించుచున్నది.

5. యోహాను 8:12

యేసు నేను లోకమునకు వెలుగును. నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు కలిగి యుండునని వారితో చెప్పెను

6. యోహాను 12:35,36

అందుకు యేసు ఇంక కొంతకాలము వెలుగు మీమధ్యనుండును చీకటి మిమ్మును కమ్ముకొనకుండా మీకు వెలుగు ఉండగానే నడువుడి. చీకటిలో నడుచువాడు తాను ఎక్కడికి పోవుచున్నాడో ఎరుగడు. మీరు వెలుగు సంబంధులగునట్లు మీకు వెలుగుండగానే విశ్వాసముంచుడని వారితో చెప్పెను.

7. రోమా 13:12

రాత్రి చాలా గడిచి పగలు సమీపముగా నున్నది. గనుక మనము అంధకార క్రియలను విసర్జించి తేజస్సంబంధమైన యుద్ధోపకరణములను ధరించుకొందుము.

8. 2 కొరింధీ 4:6

అంధకారము నుండి వెలుగు ప్రకాశిచునుగాక అని పలికిన దేవుడే తన మహిమను గూర్చి జ్ఞానము యేసుక్రీస్తు నందు వెల్లడి పరచుటకు మా హృదయములలో ప్రకాశించెను.

9. కొలస్సీ 1:12,13

తేజోవాసులైన పరిశుద్ధుల స్వాస్థ్యములో పాలివారమగునట్లు పాత్రులుగా చేసిన వారికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించి మనలను అంధకార సంబంధమైన అధికారమునుండి విడుదల చేసి తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్యవారసులనుగా చేసెను.

10. 1 దెస్సలోని 5:5

మీరందరును వెలుగు సంబంధులు పగటి సంబంధులైయున్నారు. మనము రాత్రివారము కాము.

11. యాకోబు 1:17

శ్రేష్ఠమైన ప్రతి జీవియు సంపూర్ణమైన ప్రతి వరమును పరసంబంధమైనదై జ్యోతిర్మయుడుగా తండ్రియొద్దనుండి వచ్చాను.

12. 2 పేతురు 1:19

తెల్లవారి వేకువ చుక్క మీ హృదయములలో ఉదయించు వరకు ఆ వాక్యము చీకటి గల చోటున వెలుగించు దీపమై యున్నది. దానియందు లక్ష్యముంచినచో మీకు మేలు.

13. 1 యోహాను 1:5

దేవుడు వెలుగై యున్నాడు. ఆయన యందు చీకటి ఏ మాత్రము లేదు. ఆయనతో సహవాసము గలవారమని చెప్పుకొనుచూ చీకటిలోనడిచి మూఢాచార గర్వమునకు బలిగొందుము.

14. 1 యోహాను 1:7

ఆయన వెలుగులో నున్న ప్రకారము మనము వెలుగులో నడిచిన అన్యోన్య సహవాసం గలవారమై యుందుము.

15. 1 యోహాను 2:8-10

చీకటి గతించుచున్నది. సత్యమైన వెలుగు ఇప్పుడు ప్రకాశించుచున్నది. వెలుగులో ఉన్నామని చెప్పుకొనుచు తన సహోదరుని ద్వేషించువాడు యిప్పటికినీ చీకటిలోనే ఉన్నాడు.

# దేవుని సన్నిధిలో మునిగిపోవుట

**సిండీ పార్డన్**

(కీర్తనలు 46:10) "ఊరక నిలిచి నేనే దేవుడనని తెలిసికొనుడి"



నా పేరు సిండీ, ప్రభువుని రక్షకునిగా అంగీకరించి, దేవుడు మనలోనున్నాడని తెలిసాక, ఆ తర్వాత దేవుని స్వరం వినాలి, ఆయన సన్నిధిని అనుభవించాలి జగత్తు పునాది వేయబడకముందే మన మెలా జీవించాలో దేవుడే నిర్ణయించి యుంటారు. మనలో నిలిచి మంచి పనులు మన ద్వారా చేయించాలని దేవుడు మననుండి కోరుచున్నారు. మనలో శాంతి నివ్వాలిన ఆశిస్తున్నారు. స్వస్థతలు, ఆత్మీయబలము సైతాను నుండి విడుదల ప్రభువు ద్వారానే మనకు లభిస్తుంది. మనము ప్రార్థించగా అడిగినవన్నీ పొందగలము.

ఒకసారి సిధ్‌రాత్ గారు నాయిల్లు దర్శించారు. నా యింటిలో అనేక విశ్వాసులు చేరి ప్రార్థనకై సిద్ధపడి వున్నారు. ఉల్లాసమైన సంగీతం విన్పిస్తుంది. అందరూ మౌనంగా వున్నారు. నేను ప్రార్థన ఆరంభించాను. "ప్రభూ మేము నిన్ను చాలా అధికంగా ప్రేమిస్తున్నాము. నీ సన్నిధి మేము అనుభవించు ధన్యత నీయండి ఆమెన్ అని చెప్పాను. వెను వెంటనే అక్కడి వారు దర్శనాలు చూచారు. స్వస్థతలు పొందారు. జ్ఞానవాక్యము వెలువడింది.

సిధ్‌గారితో పాటు వచ్చిన యువకునికి మూడు దర్శనాలు కల్గాయి. ఆయనకు తెలియని వ్యక్తి గూర్చి ప్రభువు కొన్ని విషయాలు బయలు పర్చారు. ఆ తరువాతరోజు మేమంతా ఒక హొటల్‌లో భోజనంనకు వెళ్ళగా ఆ వైటర్‌ను చూచి రాత్రి దర్శనము పొందిన యువకుడు పిలిచి మాట్లాడి "ప్రభువు మీకీ విషయాలు తెల్పమని చెప్పారు అని వివరించగా చాలా ఆశ్చర్య పడ్డారు.

దేవుని సన్నిధిలో మునుగుట అనగా మరింత సన్నిహితంగా దేవునితో జీవించుట. జీవము గల దేవుని తెలిసికోవాలని గత 14 సంవత్సరాలనుండి తృష్ణతో కనిపెట్టాను.

ఆయన జీవముగల వాడు. పాతనిబంధనలో దేవుని నామాలలో ప్రభువు వున్నవాడు అని ఉంది. టొరొంటో ఎయిర్ పోర్ట్ క్రైస్తవ సహవాసములో హాజరైన ప్రతి వ్యక్తి క్రీస్తు సన్నిధిని అనుభవించేవారు.

దేవుడే స్వయంగా తనకు తానుగా ప్రత్యక్షపర్చుకోవాలనియు, యితర వ్యక్తుల అనుభవాలు కాదు ప్రతి వారికి నాకును వ్యక్తిగతంగా అనుభవం క్రీస్తులో కావాలని ఆశించేదాన్ని.

మత్తయి 18:20 "యిద్దరు ముగ్గురున్న చోట దేవుడు నిలిచి వుంటారు"

ప్రతి రాత్రి నేను నా భర్త కలిసి మూడవ వ్యక్తిగా ప్రభుని సన్నిధి అనుభవంగా కావాలని కోరాము. ప్రతిరోజూ ఆయన సన్నిధి అనుభవించేవారము. పరిశుద్ధాత్మ ఉనికి అనుభవించుట గొప్ప అనుభవం.

1995వ సంవత్సరము లేబర్‌డేరోజు యితర సభ్యులను ప్రార్ధనలకు ఆహ్వానించసాగాము. మా వద్ద అనుభవాలను బట్టి సంఖ్య అధికమయినప్పుడు ప్రత్యేక గుంపులు ఆరంభమయ్యాయి.

కీర్తనలు 6:10 "ఊరకుండి నేనే దేవుడనని తెలిసికొనుడనే వాగ్దానము మౌనంగా ఉండి దేవుని తెలిసికొనుట ఆయన సన్నిధి పొందుట ఆయన సన్నిధిలో ప్రశాంతతతో గడుపుట ఆనందమైన అనుభవం.

మేమంతా చేరి మొదట సంగీతం ఆరంభించగా ప్రార్ధనలో దేవుని సన్నిధిని ఆహ్వానించుటకు ఒకరి చేతులు ఒకరము పట్టుకొని గుండ్రంగా నిలిచి ప్రార్ధించే వారము. ఆయన ఉనికి అనుభవించాలని కోరేవారము. అనుకున్న రీతిగా పరిశుద్ధాత్ముడు మమ్ములను కరిగించి, విరిగించి, నిండించి నూతన

ఉజ్జీవంతో ఉత్తేజ పర్చేవారు. ఒక గంట తర్వాత అనుభవాలన్నీ పంచుకొనేవారము. వారికి ఒకపాట వచ్చేది, దర్శనము కల్గింది. జ్ఞానవాక్యము తెలిపేవారు. పద్యము కూడా వర్ణించేవారు.

ఒక స్త్రీకి దేవదూతలు కనిపించారు. వారిలో ఒకరికి పక్షవాతం నుండి స్వస్థత కల్గింది. పక్షవాతం వల్ల బాధలోనున్న పాస్టరుగారు ఆటో ప్రమాదం జరిగి గుండె

భాగముక్రింద నుండి కదలిక లేనివారయ్యాడు. ఆయన పనికిరాని వాడని ఎన్నటికీ నడవలేడని డాక్టర్లు తెల్పారు. మా ప్రార్థనలు స్వస్థతల వివరాలు తెలుసుకొని ఎవరో సహాయంతో మా ప్రార్థనలకు వచ్చాడు. ఎంతో దూరం నుండి చాలా గంటలు ప్రయాణం చేసి వచ్చాడు.

ఒకరాత్రి యితర అనుభవాలన్నీ చెప్పుకొనే సమయంలో ఒక స్త్రీకి దూతలు దర్శనము కల్గింది. యాకోబు నిచ్చెనవలె దూతలు పైకి ఎక్కుచూ దిగుచుండుట చూచింది. ఆ నిచ్చెన ఎక్కడ నుండి పైకి నిలిచిందో చెప్పగలరా అని ఆస్త్రీని పాస్టరుగారు ప్రశ్నించాడు. ఆ గది మధ్య భాగంలోనే అని తెల్పింది. ఆయన ఆ స్థలంలో క్రింద పరుంటానని కోరాడు. ఆక్షణంలో దేవుని సన్నిధి ఆయనపై తాకింది. ఆక్షణంలో స్వస్థత లభించలేదు గానీ స్వస్థత పొందుట ఆరంభమయింది.కొద్ది నెలలలోనే ఆప్రభుసన్నిది తాకిన వేళలో శరీరంలో ఒక్కొక్క భాగంలో గణనీయమైన స్వస్థత కన్పించింది.

ఆ తర్వాత డాక్టరును దర్శించి (disabelity) పనికిరాని వాడని సర్టిఫికెట్టు యిచ్చినది తిరిగి మార్చమని అడిగాడు. తెలీని ఉద్యోగము చేయుటకు సమర్థుడయ్యాడు. అందరూ ఆశ్చర్యపడే రీతిగా ప్రభువు స్వస్థతనిచ్చారు. డాక్టర్లు అవాక్కయ్యారు. స్వస్థత అనేక విధాలుగా వుంటుంది. నా జీవితంలో నాకు కూడా రొమ్ము కేన్సరు వచ్చి స్వస్థత పొంది 5 సంవత్సరాలయింది. నేనుకూడా డాక్టర్లు యిచ్చిన కీమోథెరఫీ గుండా వెళ్ళినను భయపడలేదు. దేవుడిచ్చిన శాంతి ఎప్పటివలె ఆయన సన్నిధి అనుభవించేదాన్ని.

నేను కేన్సరులో నావలె బాధలోనున్న వారికి ఆదరణనిచ్చే విశ్వాసిగా నున్నాను. దేవుని సన్నిధి మాపై దిగిన వేళలు ప్రతిసారి విభిన్న అనుభవాలుగా నుండేవి. ప్రతివ్యక్తి పరిశుద్ధాత్మ తాకిడిచే నింపబడి మౌనంగా ఉండిపోతారు. వారికొక దర్శనము, పాట వస్తే కొందరు లేచిడ్యాన్స్ చేస్తారు. కొందరికి స్వస్థత వస్తుంది. ఆయన సన్నిధి అనుభవించినప్పుడే సరిగ్గా అర్థం కాగలదు.

(యోహాను 15:3-5) నేను ద్రాక్షావల్లిని నా నుండి వేరై మీరు ఫలించలేరని క్రీస్తు తెల్పారు. మన స్వంత శక్తితో జీవించలేము. మన స్వంత చిత్తము, బలము చాలదు. తీగలు ద్రాక్షవల్లి నుండి సారాన్ని గ్రహించిన రీతిగా మనము ఆయన నుండి గ్రహించుకోవాలి. మనకోసం ప్రభువు సిద్ధపర్చిన దీవెనలు పొందుటకు మనకే నిబ్బరం

కల్గుతుంది. ఆయన సన్నిధిలో సమయాన్ని గడిపి అతి సన్నిహితులమైనప్పుడే ఆయన అద్భుతమైన ఆత్మతో నింపబడగలము.

దేవుని సన్నిధిలో వచ్చే ఫలితాలు మనము కోరినట్లే వుంటాయి. ప్రేమగల అనుభవం, నడిపింపు కల్గించే మంచిమాటలు, దర్శనము, స్వస్థత యీ రీతిగా క్రీస్తుకొరకు సరిగ్గా జీవించే అనుభవం కల్గిస్తాయి. (విష 40:31) దేవుని కొరకు కనిపెట్టేవారు నూతన అనుభవము పొందుతారు. విశ్వాసం బలపడుతుంది. మనలో నాయకత్వ లక్షణాలు పెంపొందించబడతాయి. ఆత్మీయ అనుభవం కల్గుతుంది. ఒక వృద్ధమహిత నర్సుగా పనిచేసేది. భర్త చనిపోయాడు. ఆమె నిరాశలో జీవించేది. మా ప్రార్థనీ సమావేశాలకు విచ్చేసిన తర్వాత దర్శనము పొందింది.

ఒక మొక్క తొట్టెలోనుండి ఎండిపోగా దేవుడు ఆ తొట్టెను తాకారు. ఈ తొట్టె నీ జీవితంతో పోల్చవచ్చు. ఈ మొక్కలో జీవము కల్గుతుంది. పచ్చగా చిగురిస్తుంది. తిరిగి జీవిస్తుంది. ఆదర్శనం తర్వాత ఆమెలో ఆశ చిగురించింది. ఆనందంగా ప్రార్థనలో పాల్గొని ఉజ్జీవంతో ప్రభుని స్తుతిస్తుంది. ఆమెలో నున్న జీవాన్ని యితరులతో పంచుకోగల్గుచున్నది.

ఆమెను తాకిన వారు కూడా దర్శనాలు, కలలు, దేవుని నుండి స్వరం వినే ధన్యత పొందుచున్నారు. నానా ఫైర్ అని పేరు కల్గింది. ఒకసారి ఆమె ఒక వ్యక్తిని తాకి ప్రార్థించగా అతనిలోనున్న డయాబిటీస్, ఫిట్స్ రోగం పోయాయి. ఆమె చేతులు వ్రేళ్ళల్లో శక్తి యితరులలో స్వస్థత కల్గించే ప్రభావము గలదిగా దేవుని అనుగ్రహాన్ని పొందింది.

నా జీవితంలో కూడా ఆత్మతో నింపబడగానే కరెంటు ప్రవహించిన అనుభవం కల్గుతుంది. నేను నా భర్త ఆత్మలో నింపబడి అనేకులకు ఉపమారులుగా జీవించుచున్నాము. మా సంఘములో నున్న ప్రతివారికి ప్రభువు ప్రత్యేక వరాలనిచ్చి ఆదరిస్తున్నారు. దేవునికి ప్రతివ్యక్తి పరిచర్యకూడా అవసరమని తలుస్తారు.

మనలోనున్న తలాంతులను చురుగ్గా వాడుకోవాలి. అభివృద్ధి చేసుకోవాలి. మనము మన బలహీనతలన్నీ తొలగించుకోవాలి, కోపము, అసూయ, పగ, గర్వమునకు దూరమవ్వాలి. ప్రార్థనకోరుట బలహీనతకాదు. ఆత్మీయబలం పొందుటకే ప్రార్థన అవసరము.

(మార్కు 16:17,18) యేసునామంలో దయ్యములను వదిలించగలరు. క్రొత్తభాషలు మాట్లాడగలరు. రోగులపై చేతులుంచి ప్రార్థించగా వారికి స్వస్థత లభిస్తుంది. దేవుని రాజ్యంలో ప్రతివారు అవసరమే. ఈ లోకంలో జీవించుచున్నామంటే దేవునికి మనపట్ల ప్రత్యేక ఉద్దేశ్యముంది. ప్రతి వ్యక్తి ఒక భావంతో ఉండాలి.

దేవుడు నాకు ప్రత్యేక వరాన్నిచ్చారు. దానిని ఉపయోగించుకోవాలి. ఎలా ఉపయోగించాలో తెలిసికొని తర్ఫీదు పొంది దాన్ని అభివృద్ధి చేసుకోవాలి. ప్రతి దినము మన తలాంతులను ఉపయోగించాలి. మన తలాంతులతో యితరులకు ఆశీర్వాదకరంగా జీవించి ఉపయోగపడాలి.

(కీర్తన 37:9) దేవుని కొరకు కనిపెట్టువారు భూమిని స్వతంత్రించుకుంటారు. క్రీస్తు వచ్చు రెండవ రాకడలో చాలామంది మానసిక గాయాలతో బాధలోనున్న వారిని రాకడపై సంసిద్ధం చేయాలి. శ్రద్ధకల్గి ప్రభు పరిచర్య కొనసాగించాలి. దేవుడు వాడుకొను వ్యక్తులలో విధేయత వినయం కావాలి. ఎంతగా తగ్గించుకుంటే అంతగా దీవెన లభిస్తుంది. ఎలా దేవుని సన్నిధి ఎక్కువ అనుభవించగలము?

దేవుని సన్నిధిలో ఎక్కువ సమయము గడపాలి. దేవునిని ఏకాంతంగా ఆరాధించు సమయాన్ని నిర్ణయించుకోవాలి. మొదటిగా ప్రార్థనతో ఆరంభించి పరిశుద్ధాత్మ సహాయాన్ని కోరాలి. ఏకాగ్రత కావాలి. మనస్సు వేరే దిశలోకి మార్చరాదు.

ప్రభుతో మాట్లాడునప్పుడు ఆయనను అధికంగా ప్రేమిస్తున్నానని తెలియజేయాలి. ఆయన సన్నిధి అనుభవించాలని కోరాలి. పవిత్రాత్మ దేవా నవనవ్యముగా దిగిరమ్ము. కరిగించి రూపొందించి నిండించి నన్ను వినియోగించు అని అడగాలి. ఆహ్వానించినప్పుడు ఆత్మపని జరుగును.

నీ స్వచిత్తంతో ఏ పనీ చేయవద్దు. నీవు పొందిన దీవెనలకై కృతజ్ఞత తెల్పాలి. పరిశుద్ధాత్మ నీతో చేయించు అద్భుతాలను రికార్డుగా నోటుపుస్తకంలో వ్రాసి స్తుతించాలి.

దేవునికి అతి సన్నిహితంగా జీవించాలని నిరంతరము కోరుకో. ఆయన మంచి స్నేహితునిగా, హితునిగా, రక్షకునిగా, ప్రియునిగా నీ జీవిత అధిపతిగా నిలిచి నీకు అద్భుద జీవితాన్ని అందించి ఆనందాన్ని కల్గిస్తారు. అదే నా జీవితానుభవం. యీ గొప్ప శక్తిగల సన్నిధి నీకు కావాలా? ప్రార్థించు కనిపెట్టు.

నీకు మరింత సలహాలనందిచగలదు. దేవుని దీవెన సన్నిధి సదా మీతోనుండు గాక ఆమెన్.

# మహిమాన్విత అనుభవం

**డేవిడ్ హిర్జాగ్**

(హబక్కుకు 2:14) "భూమి యెహోవా మహాత్మ్యమును గూర్చిన జ్ఞానముతో నిండియుండును."



నా పేరు డేవిడ్ హిర్జాగ్. నేను నా యవ్వనంలో టీన్ఏజ్‌లో నుండగా ప్రభువు దర్శనము ద్వారా రక్షకునిగా అంగీకరించినది మొదలు ఆయన సేవలో లీనమయ్యాను. అప్పటి నుండి ప్రత్యేకవరముతో రోగుల స్వస్థతలో ప్రార్థించసాగాను. పెద్దయ్యాక నా సేవలో ఆత్మీయంగా అభివృద్ధి చెందిన తర్వాత యితరులకు నా తలాంతు ద్వారా ఏ రీతిగా ఉపయోగ పడాలో ఆలోచించసాగాను.

నా జీవితంలో ప్రత్యేక తలాంతు స్వస్థత అనే అద్భుత వరము. నేను యేసునామమున ప్రార్థించి వారిని దర్శించమని మంచి జరగాలని కోరుకుంటాను. తక్కువ వ్యవధిలో ఎక్కువ మందికి పరిచర్య చేయాలనే ఆలోచనతో ప్రార్థించాను. ఆయన ఆశ్చర్య రీతిగా వింతైన అనుభవాల్ని కనపర్చారు. మహిమగల అద్భుతం జరుగురీతిగా పరలోకము తెరువబడి పరిశుద్ధాత్మ దిగివచ్చు అనుభవం పొందాను.

(అపొస్త 4:29) "పేతురు పరిచర్యలో నీ హస్తము చాపి అద్భుతములు మహాత్కార్యాలు కనపర్చు మని ప్రార్థించాడు."

ఒకొక్కరిపై చేయిఉంచి ప్రార్థించిన దానికంటే మూకుమ్మడిగా జరిగే అద్భుతాల శక్తి ప్రభావంతంగా కనబడింది. మీటింగునకు హాజరయ్యిన ప్రజలపైకి ఆత్మ దిగిరాగా వేలాది ప్రజలంతా ఒకేసారి మహిమగల అద్భుతాలు చవిచూచేవారు. విచ్ఛిన్న వివాహాలు

సిరయగుట, ఆర్థిక పరిస్థితులు మెరుగవుట, భావోద్రేవకాలు సరియగుట ఈ రీతిగా అనేక జీవితాలు ప్రభువు హస్తంను స్పష్టంగా తాకిన అనుభవాల సాక్ష్యాలు తెల్పేవారు.

ఒకసారి ఆఫ్రికాలో మీటింగు జరిగే సమయంలో మహిమ గల అద్భుతము పరిశుద్ధాత్మ ద్వారా అనుభవంలోకి రాగా పరలోకము తెరువబడి స్టేడియంలో వేలాది మంది దేవుని అద్భుత ప్రసన్నతను చవిచూచారు. ప్రభువునాతో మాట్లాడారు. "డేవిడ్, నీవేమి చూస్తున్నావు?" ప్రభువా దేవదూతలు పరలోకం నుండి దిగుటయు ప్రతి వ్యక్తిని స్పర్శించి దీవించుట చూస్తున్నానని తెల్పాను. యిదేమాట మీటింగులో ప్రజలతో చెప్పు అని ప్రభువు ప్రోత్సాహించారు.

దైవజనులారా, నేనీక్షణము దేవదూతల్ని చూడగల్గుచున్నాను. కొందరు సైతాను శక్తులచే పీడించబడినవారు విడిపించబడుట, నేలపై పడిపోవుట, చేతబడి శక్తుల నుండి విడుదల పొందుటను స్పష్టంగా ప్రభువు తెలుపుట చూస్తున్నానని తెల్పాను. అలసి పోవుటకు బదులుగా నేను ఉత్సాహంతో శక్తితో నింపబడుట ప్రభువు కృపయే.

కొందరికి స్థూలకాయం వున్నవారు సన్నబడుట, కణితలు స్వస్థపడుట, ఏఏ స్వస్థతలు కొరతగా నున్నవో వారు స్వస్థత పొందుట గ్రమిస్తున్నాము. యిది కేవలము దేవుని మహిమగల అద్భుత క్రియగా నమ్మి స్తుతిస్తాను.

మహిమ అనే పదము హెబ్రీ భాషలో ( "కావింద్" దీని అర్థము బరువుగా నుండుట. యీ లోకంలో పరిశుద్ధాత్మ ద్వారా యీ బరువైన అనుభవం పొందుట పరలోక ఉనికి అనుభవించుటయే. పరలోకపు ఊపిరి ఉనికిగా ఉంటుంది. ఆ క్షణంలో ఏది అడిగినా దేవుని ద్వారా పొందగలము.

నీ రాజ్యము వచ్చుగాక నీ చిత్తం భూమిమీద నెరవేరునుగాక అనే అర్థమిదే. పరలోకంలో ప్రవేశిస్తే స్వస్థత ఎంత తక్షణంగా జరుగుతుందో ఆత్మ నింపుదల ఉంటే భూలోకంలో అంతే తీవ్రతలో పొందగలము. శరీర అవయవాలు ఏర్పడగలవు. కంటిచూపు అందుతుంది. వినికిడి పొందగలరు.

మెస్సియా ద్వారా అన్ని అద్భుతాలు పొందగలము.

(John 19:30) "సమాప్తమైనది అనే క్రీస్తు పలికిన మాటను బట్టి ఏది అవసరము

గలదో అది పూర్తిగా అందుకోగలము. లోటైన అవయవము కావాలని అడిగి పొందగలము.

(హెబ్రీ 11:3) మాటమాత్రం చేత సర్వ సృష్టి చేయబడింది. కనబడని వస్తువులు కనబడేలా దేవుడు చేయగలడు. సృష్టి ఏర్పడినట్లే సర్వం జరుగుతుందని నమ్మి అడిగి పోందగలము.

(ఆది 1:2,3)

దేవుని ఆత్మ భూమిపై అల్లాలాడి వ్యాపించి యుందని వ్రాయబడింది. శూన్యంలో ఆత్మ నిలిచి ఉండటము మాటలో సృష్టిఅంతా సృష్టించబడుట గమనించగలము.

(1రాజులు 18:41) ఆత్మపూర్ణుడై వర్షము ఆపుట, వర్షం పొందుట మానవ మాత్రుని మాట ద్వారా సృష్టి కదిలింది.

ఆత్మకార్యాలు మహిమ పర్చబడు రీతిగా క్రియారూపంగా మారుట చూస్తున్నాము. దేవుడు చెప్పినట్లు ఆత్మతో పలికినచో సమస్తము జరుగును. దేవుని మహిమ కేవలము భావోద్రేకము కాదు గానీ సృజనాత్మక క్రియ కరంటు ధ్వని తరంగాల చర్యవలె కనబడేది కాదు. అవి ఎలా పనిచేస్తాయో కళ్ళతో చూడలేము. శక్తి అణువుల కదలిక ప్రతి సృష్టి వాక్య శబ్దం ద్వారా ఆత్మ సన్నిధి ద్వారా ఏర్పడినదని గ్రహించాలి. దేవుని మాటచొప్పున సూర్యుడు, చంద్రుడు, గ్రహాలన్నీ ఏర్పడ్డాయి. యీ అనుభవము కేవలము సృష్టి సృష్టికర్త స్వరం గుర్తించగలవు. విని తగిన రీతిగా స్పందించగలవు. అందువలననే క్రీస్తు అంజూరపు చెట్టును మాటమాత్రము ఎండిపోవాలని చెప్పగానే ఆ చెట్టు విధేయత చూపింది. అందుకే

(మత్తాయి 21:18,19) విశ్వాసులంతా మంచి సువార్తను ప్రకటించాలి. మహిమలో ప్రతిమాటకు శక్తి ఉంటుంది. దేవుని మాటలు మన ద్వారా నెరవేరతాయని గుర్తించాలి. కొందరు కేన్సరు వ్యాధిగ్రస్తులకై ప్రార్థించి విజయవంతమైన జవాబుపొందుట యెహెజ్కేలులో ఎముకల గూర్చి ప్రవచనము నెరవేర్పు వంటిదే.

అట్లే అనారోగ్యం పట్ల ప్రార్థించి స్వస్థత కోరుటవల్ల జవాబు పొందగలమని నమ్మాలి. కొన్ని కణితలపై కాంతి కిరణాలు అల్ట్రాసౌండ్ కాంతి పంపగా లోపల రోగం మాయమగుట చూస్తున్నాము. అట్లే శక్తిగల మాటలు పవర్‌గలవి గనుక మహిమతో దేవుని సన్నిధి ఎరిగి పలికిన వాక్య శబ్దంతో అద్భుతాలు సాధ్యము కాగలవు.

(సంఖ్యా 20:11) మోషే రాతితో మాట్లాడాడు. నీటికోసం నోటితో ప్రార్థించాడు. సైతాను క్రీస్తును శోధించగా జయించాడు.

(మత్తయి 4:3) సైతాను కూడా రాళ్ళను రొట్టెగా చేస్తానంది.

(మత్తయి 17:20) పర్వతములతో మాట్లాడి తొలగుమని తెల్పినప్పుడు తొలగునని విశ్వాసముంచుమని ప్రభువు తెల్పారు.

(లూకా 8:25) శిష్యులు కూడా గాలిని క్రీస్తు గద్దించుట, అలలు నీటితో మాట్లాడుట చూచి ఆశ్చర్య పడ్డారు. విశ్వాసంతో సృష్టితో మాట్లాడితే ఫలితం లభిస్తుందని క్రీస్తు తెల్పారు. విశ్వాసము క్రీస్తు సన్నిధి, పవిత్రత అవసరము. ప్రతి విశ్వాసి నమ్మకంతో అద్భుతాలు, సూచక క్రియలు చేయు భక్తిని శక్తిని సమర్ధత క్రీస్తునందు విశ్వాసం వల్ల జరిగించగలడని తెల్పుటకు ధైర్యంగా నిలుస్తున్నాను.

పరలోకం తెరువబడుట జరుగుతుంది. మహిమాన్విత అనుభవాలు అనే నా పుస్తకము చదివి సంతోషంతో ఒక స్త్రీ తన సాక్ష్యము వివరించింది. కాలిఫోర్నియాలో నా కాన్ఫరెన్సుకు వచ్చింది.  ఒకసారి ఆమె తన తల్లిని దర్శించుటకు వెళ్ళగా శరీరంలో ప్రమాదంతో గాయమైనందున ఆమె తల్లికి వస్త్రములు మార్చుట పడకలో పరిచర్యలు చేయవలసి వచ్చేది. నడచుటకు సహాయపడేది. ఆమె నా మాటలు నమ్మి క్రీస్తుపై విశ్వాసముంచి "ఓ ప్రభువా, నాకు సహాయము చేయండి. ఒక అద్భుతము నా తల్లిపట్ల జరిగించండి. ఆమె ప్రార్థించిననూ ఏ మార్పు సంభవించలేదు. నా పుస్తకములో సందేశము మరొక సారి గ్రహించినదై శరీర భాగాలు నా స్వరం వినగలవని నమ్మి ఈసారి ప్రత్యేకంగా ప్రార్థించింది.

"ఎముకలారా, నా మాటలు వినగలవు గనుక యేసునామంలో వాటి స్థానానికి రావాలని ఆజ్ఞాపిస్తున్నాను అని ప్రార్థించానని తెల్పింద.తీఇ ఆక్షణంలో ఆమె తల్లి శరీరంలో మార్పు కల్గింది. ఆమె ప్రక్క ఒక వాహనము కదిలిన అనుభవం కల్గింది. ప్రతి ఎముక తన స్థానములో స్థిరపడ్డాయి. ఆమె సంపూర్ణ ఆరోగ్యం పొందింది. నా పుస్తకములో ఆత్మీయ తలంపులు ఆమె అందుకొని ప్రయోగించింది. ఆమె చాలా ఉత్సాహంగా ఆమె తల్లి స్వస్థతగూర్చిన సాక్ష్యం వివరించింది. నేను ప్రార్థించగా పొందిన స్వస్థతల కంటె నా పుస్తకములో తలంపులనుపయోగించి ప్రార్థించి పొందుకున్న అద్భుతాన్ని బట్టి చాలా

ఆశ్చర్యంతో ఆనందిచగల్గాను. దేవుని ఆత్మ ఉనికి మహిమాన్విత సన్నిధి అనుభవంలోకి రాగానే పరలోకం స్పందించగలదని నమ్మాలి. దీనికి మనలో పరిశుద్ధత చాలా అవసరము. ఆ తర్వాత ఆరాధన స్తుతి కావాలి. ఉపవాసం ద్వారా ప్రార్థన త్యాగజీవితం మాత్రమే గొప్ప అద్భుతాలు పొందుటకు సాధ్యమనుకొని నమ్మాలి. అపవిత్రత ఏమాత్రం చోటుచేసుకొనరాదు.

నేను గతంలో జరిగించిన ప్రతి సదస్సులలో ప్రధాన అంశముగా పునాదిగా నిలిచింది కేవలము పరిశుద్ధతయే. పశ్చాత్తాపము క్షమాపణ పాపముల నుండి సంపూర్ణ విడుదల పొందుట అత్యంత అవసరము. మన మనస్సాక్షి పూర్తిగా నిందారహితమై వాక్యమనే ఉదకస్నానంతో నింపబడాలి. వాక్యము అంతరంగికంగా పరిశుద్ధత పొందుటలో సంపూర్ణ సహకారం అందిస్తుంది. పవిత్రంగా నిలిచి దేవునితో అతి సన్నిహిత సంబంధం కల్గియున్నప్పుడే దేవుని ప్రసన్నత తాకి పరలోకం స్పందించి తగిన అద్భుతాలు నెరవేరగలవు.

స్తుతి ఆరాధన :-

దేవుడు స్తుతుల సింహాసనాసీనుడై యుంటాడని వ్రాయబడింది. తంబుర సితారాతో దేవుని స్తుతించుట పాతనిబంధనలో పరిపాటి. దేవుడు మనపట్ల చేసిన ఉపకారాలకు స్తుతి ద్వారా కృతజ్ఞత ఆనందము వెల్లడించుటకు పాటలు సంగీతము ఉత్సాహాన్ని అందించగలవు. భూమిపైననే దేవుని మహిమ బయలుపడతాయి. గొప్ప విస్ఫోటశక్తి వెలువడుతున్న అనుభవాలు స్తుతి ఆరాధనలతోనే ఆరంభము కాగలవు. కొందురు కేకలు వేస్తూ నృత్యము కూడా చేయుట గమనిస్తాము.

దేవుని సన్నిధి ఉత్సాహ కశక్తులతో నిండిన ఆరాధనతో నిలిచి యుండుట హృదయంలో నిండిన స్తుతిని ప్రతి వ్యక్తి మనస్సులో ఆలోచనా సరళిని హృదయపూర్వక మైనదో పెదవుల ద్వారా వస్తుందో పూర్తిగా గ్రహించగల దేవునిని బట్టి మనకు అద్భుతాలు సంభవించుట సత్యమని గ్రహించాలి. నీవేరీతిగా తెలుపుకోదలచిననూ నా హృదయాంతరంగమందు నిలిచి నిన్ను ప్రేమించి ఆరాధిస్తూ స్తుతిస్తున్నాను ప్రభువా.

నా సమస్తము నీకు అంకితము చేస్తున్నాను. నీ సన్నిధి నాకు ప్రియమైనదని తెల్పుట ప్రాముఖ్యమైనది. ఆరాధన ద్వారా దేవుని నిజసన్నిధి మహిమ గల ఉనికిని బరువైన రీతిగా అనుభవము ఆరంభము కాగలదు. అదే ఆత్మఉనికి అని తెలిసిపోతుంది.

ఉపవాస ప్రార్థన :-

శరీరాన్ని నలగగొట్టుకొని అన్న పానీయాలకు దూరమై ఆత్మను సంసిద్ధం చేసుకొని దేవునిని మాత్రమే కేంద్రీకరించి ఆరాధించినప్పుడు అర్జంటు సందేశమందించుటకు టెలిగ్రాము వాడిన రీతిగా ఈ ఉపవాసము తక్షణ జవాబులను పొందగల కృపనిస్తుంది.

దేవుని స్వరమును స్పష్టంగా వినగలము. శక్తిగల ఆయన సన్నిధి మరింత ఉ దృతంగా అనుభవం కల్గుతుంది. నీ విశ్వాసము పరిమాణమెంత అధికమైనదో నీవు ద్యానించే వాక్యములను బట్టి ప్రార్థన స్తుతి ఆరాధనను బట్టి ప్రభువు చూపే ప్రతిస్పందన నీవు అనుభవించుట నీకే స్పష్టంగా అవగాహన కాగలదు.

త్యాగపూరిత అర్పణలు :-

(అపొస్తలు 4:32,33) క్రొత్తనిబంధన కాలములో విశ్వాసులు వారి ఆస్తులను సమిష్టిగా అనుభవిస్తూ అపొస్తలుల పాదాలవద్ద నిజాయితీతో సమర్పించేవారు. మనస్సు పూర్తిగా అర్పణలందించేవారు. త్యాగపూరిత అర్పణ లందించి ఎక్కువ ఆశీర్వాదాలను పొందారు.

(1 రాజులు 17:15-22) ఒక విధవరాలు దైవజనుడైన ఏలియా కర్పించిన భోజనమును బట్టి ఆమె కుమారునికి ప్రాణము వచ్చింది. సొలోమోను ఎన్నో బలులు అర్పించినందున పరలోకము తెరువబడింది.

(1 రాజులు 4:39) అతను కోరిన కోరికలకు అదనంగా జ్ఞానమిచ్చి గౌరవించిన అనుభవం గమనించవచ్చును. పరలోకము తెరువబడిన అద్భుత సమయంలో ప్రతివ్యక్తి వివిధ అద్భుతాలు పొందారు. వెంట్రుకలు పెరుగుట, ఆర్థిక సమృద్ధి, రోగములనుండి విడుదల, సైతాను బందకాలు విప్పబడుట ఎందరో ఆరోగ్య వంతులగుట మొదలగు అద్భుతాలు సంభవించాయి. భూలోకంలో పరలోకమునుండి దీవెనతో నింపబడు మహిమ దిగివచ్చి పైనుండి క్రింద భూమిపై అందుకున్న ఆశీర్వాదాల పరంపరను అనేకులు అనుభవించారు. అది అతి సామాన్యరీతిగా పరలోక దీవెనలు పొందు అనుభవంగా భక్తులు గ్రహించారు.

(ఆదికాండము 28:112) యాకోబు ప్రార్థించి పెనుగులాడిన అనుభవంతో

పరలోకం తెరువబడి నిచ్చెన పైనుండి భూమికి వ్రేలాడుట దూతల దర్శనము కన్పించి దీవెనలందాడు.

ప్రత్యేక వేడుక సమయాల్లో ప్రత్యేక ప్రసన్నత దిగివచ్చు వివిధ కాలాలు గ్రహించవచ్చును. పర్ణశాల పండుగలు, పులియని రొట్టెల పండుగ దినాలు, పెందుకొస్తు పండుగ దినాల ప్రత్యేకతలో ప్రత్యేక భక్తి ఆరాధనలు జరుగుట పరిపాటి.

యివన్నీ దేవుని ప్రసన్నత పొందే గొప్ప అవకాశాలు. కొందరు ఆచారంగా భావించవచ్చు గాని, దేవుని దూతల ఉనికి, ఆత్మ ఉనికి, మహిమ ఉనికి, ప్రత్యేక సందర్భాలలో ప్రత్యేకత కల్గి వుంటూయని గ్రహించాలి.

మేము ఇశ్రాయేలు దేశములో కొందరి విశ్వాసులతో ఒక టీమ్‌గా ప్రయాణించినప్పుడు ఒక ప్రత్యేక స్థలము దర్శించాము. అదే యాకోబు బావి. నేను నాతోనున్న వ్యక్తులతో "మీ రంతా ప్రత్యేక ప్రార్ధనా సిద్ధపాటుతో యీ స్థలంలో విశ్వాసంతో మోకరించి లేదా కూర్చొని ప్రవచించే సందేశము గాని దర్శనాన్ని గాని స్వీకరించండని హెచ్చరించాను. ఆరోజు కాస్త చీకటి పడిన వేళలో దేవుని స్తుతించి ఆరాధించుట కారంభించాము. ప్రత్యేక స్థలములో చాలా చారిత్రాత్మక ప్రాముఖ్యత గల స్థలంలో చేరాము.

నా కయితే ప్రత్యేక దర్శనములో ఒక గ్లాసువంటి సముద్రము కన్పించింది. అక్కడ సింహాసనముంది. క్రీస్తునకు కుడి ప్రక్కగా నేనున్నట్లుగా చూచాను. నన్ను చూచి ఆయన మాట్లాడసాగారు.

"డేవిడ్, మీరంతా యీ ప్రాంతం దర్శించుటకు వచ్చినందున వందనాలు. ఇస్సాకుకు నా ప్రజల ప్రాంతము చేరారు. నీవు యిక ఇష్మాయేలు ప్రజలును చూడాలి. అరబ్బు ప్రాంతము నీవు తాకాలని హెచ్చరించారు. సరిగ్గా ఇశ్రాయేలు ప్రాంతము నుండి తిరిగి వచ్చిన నెలలో నేను దుబాయి చేరాను.

ఆ ప్రాంతంలో షేక్స్‌ను దర్శించాను. వారికొరకై ప్రార్ధించాను. ఒక ముస్లిము వ్యక్తి చేతిని ముట్టి ప్రార్ధించగా అద్భుత స్వస్థత లభించింది. ఆ వార్త తెలిసికొన్న వేలాది ముస్లిమ్ ప్రజలు ఆ రాత్రి ఆరాధనలో పాల్గొనుట దేవుని చిత్తమని నమ్మాను. ఆ

ప్రాంతం వారు అద్భుతాలు సూచక క్రియలకు ప్రాధాన్యత నివ్వరు. కానీ యీ అద్భుతము వారికాశ్చర్యము కల్గించింది. ఒకని తలవెంద్రుకలు తెలుపు నుండి నల్లని రంగులోకి మారింది. బట్టతలవారికి జుట్టు పెరిగింది. కణితలనుండి స్వస్థత పొందారు. ఈ అద్భుతాలను బట్టి అనేకులు యేసును రక్షకునిగా నమ్మారు.

అరబ్బులు యూదులు కలసి దేవుని ఆరాధించు సమయము ఎంత వింతైన ఆశ్చర్యకారమైన అద్భుతమని మేము దేవుని స్తుతించి ఘనపర్చాము.

కోతకాలము సమీపమయింది. పండిన పంట సిద్ధంగా ఉంది. అనేకుల క్రొత్త ప్రాంతంలో దేవుని ఎరిగినవారు లేపబడ్డారు. అమెరికాలో యూదులలో విశ్వాసమారంభమైనది. గతంలో అసాధ్యమైన వ్యక్తులతో రక్షణానుభవం కల్గుట సుసాధ్యమగుట దైవిక సంఘటనలు సంభవించి సువార్తకై తలుపులు తెరువబడుచున్నాయి.

చీకటిలో ప్రజలు గొప్పవెలుగు చూచునట్లు ముసుగు తెరతీయబడి పండిన పంటను చూచి కోతవారు సిద్ధమగుచున్నారు. విశ్వాసులు సువార్త విత్తుట పంటను కోయుటలో శ్రమించి విశ్రమించక పని చేస్తున్నారు. గతంలో ప్రజలను హింసించిన సౌలు పౌలుగా మారిన సంఘటనలు జరుగుచున్నాయి.

పరలోకమునకు ఒకే మార్గముంది :-

నేను ఆరిజోనా ప్రాంతంలో సెదోనా (రావంశీఋ) ప్రాంతంలో జీవించిన రోజుల్లో క్రొత్తతరం కొరకు క్రొత్త ప్రణాళికలు ప్రభువిచ్చేవారు. ఒకసారి హొటలులో నుండగా ఒకమ్మాయి పరిచయమయింది. ఆమె బౌద్ధమతస్తురాలు. వేలాది బుద్ధమతస్తులు ఆరాధనలతో ఆమె పాల్గొను అనుభవాలు తెల్పింది. నేను క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చాను. ఆమె వెంటనే "ఆహ, నేను యేసును కూడా ప్రేమిస్తాను. ఆయన గొప్పవాడు. నాకు స్నేహితుడు" అని తెల్పింది. క్రీస్తు నీకొరకు మరణించి తిరిగి లేచారిన నేను చెప్పగా "నిజమేనండి నేను ఆస్పత్రిలో మరణ స్థితిలో నుండగా ఆయన కన్పించి నన్ను మరణము నుండి బ్రతికించారని వివరంగా తెల్పింది.

సరియైన రక్షణ ఎట్లు పొందగలమో ఆమెకెవరూ తెలిపే వారులేరు. ఆమె యితరుల సహాయము చేయాలనే కోరికలు మంచి పనులు చేయసాగింది. ఆమె నా

నుండి క్రీస్తును గూర్చి తెలుసుకొవాలని ఆశించింది. ఆమె ఎన్నో బౌద్ధ దేవతల ఆరాధనలో నుండగా యేసు దర్శనమిచ్చారు. ఆమె పరలోకాన్ని చూచింది. దానిలో ప్రవేశించలేకపోయింది. నా ద్వారా తప్ప పరలోకానికి ప్రవేశము లేదని ప్రభువు దర్శనంలో చెప్పారట. ఆ మాటలు ఆమెకేమీ అర్ధము కాలేదు.

(యోహాను 14:6) ఆమెకు వివరంగా క్రీస్తుగూర్చి చెప్పాను. క్రీస్తు తప్ప వేరేదేవతలను పూజించుట దేవునికిష్టము లేదని తెల్పాను. క్రీస్తు మాత్రమే నీ ఆరాధ్యదైవం కావాలి అన్నాను. యేసు వాస్తవమైన దేవుడు. ఆయన నిన్ను ప్రేమిస్తున్నారు.

సత్యమును గ్రహించగానే ఆమె ఏడ్చుట కారంభించింది. అక్కడే నిలిచి ఆమెకై ప్రార్ధించాను. ఎందరో చేతబడి శక్తులచే ప్రభావితమై సత్యదేవుడైన క్రీస్తు ఒకేమార్గము అది పరలోకము చేర్చునని గ్రహించలేని వారిగా ఎందరో అన్యదేవతల ప్రభావముతో నలిగిపోవుచున్నారని గ్రహించాను.

వారికందరికీ దేవుని గూర్చి తెలుసుకోవాలనే ఆకలి ఉంది. సరియైన మార్గం చూపేవారు కావాలి. అందుకే క్రీస్తు కోత విస్తారంగా ఉంది. పనివారు కొద్దిమంది ఉన్నారని తెల్పారు. దేవుడు మనకు దొరుకు కాలములోనే సమీపించాలని అందరూ గ్రహించాలి.

దేవుని ఆత్మ అల్లల్లాడునప్పుడే మాటద్వారా సృష్టి జరిగింది. యిది తెలుసుకొనవలసిన సత్యము. అప్పుడే అద్భుతాలు వెలువడును. సమయమాసన్నము కాగలదు. మహిమాన్విత ఆత్మ నింపుదల సమయం వరకు వినయంతో పవిత్రతతో ఆరాధనతో వేచియుండి ఆ అద్భుతమైన తగిన సమయంలో ప్రవేశించినప్పుడే అద్భుతాలు సూచక క్రియలు లభ్యము కాగలవు.

యీ అద్భుతాలు అనుభవములోకి రావాలంటే ఏ రీతిగా ఆలోచిస్తామో, హృదయంలో తెలిసికుంటామో అది సత్యమని నమ్మాలి. వ్యతిగత పరిశుద్ధత ప్రాముఖ్యమైనది.

ప్రార్ధన, ఉపవాసము, స్తుతి ఆరాధన తప్పనిసరిగా సిద్ధపాటుగా నుండాలి. ఆ తర్వాత దేవుని మెల్లని స్వరాన్ని వినుటకు సిద్ధపడాలి. అద్భుత స్వస్థతలు దర్శనాలు లభ్యం కాగలవు.

దేవుని గూర్చి స్పష్టమైన నూతన దృక్పధం కావాలి. సాధారణ ఆలోచనలు కాదు అప్పుడే అసాధారణ అనుభవాలను చవిచూడగలము. యేసు దేవుని కుమారుడు, సర్వసృష్టికర్త విశ్వాన్ని సృష్టించిన దేవుడు నీ గూర్చి ఎరిగిన వాడైయున్నాడు. ఆయనను కూడా వ్యక్తిగతముగా తెలుసుకోవాలని కోరుచున్నాడు. ఎందుకనగా ఆయన నిన్ను ప్రేమిస్తున్నాడు. ఆయన నామము తప్ప మరేనామములో రక్షణలేదు. దేవుడు మంచివాడు. ప్రేమామయుడు. యీ సాక్ష్యము చదివే అవకాశము దేవుడే నీ కొరకు సిద్ధపర్చి దీవించట కాశించుచున్నాడని నమ్మి స్తుతించు. దేవుని దీవెన ప్రసన్నత నీకు కల్గును గాక ఆమెన్.

website - www.the glory zone.org

# లేని దానికోసం దుఃఖిస్తూ సైతానుకు స్నేహితుడవు కాకు! ఉన్నదాంతో దేవుణ్ణి స్తుతిస్తూ దయామయుడికి దగ్గర బంధువుగా దరిచేరు

రచన సేకరణ: **జాన్ శేఖర్**

"కావున సంతోషముగా నుండుట కంటెను తమ బ్రతుకును సుఖముగా వెళ్ళబుచ్చుట కంటెను శ్రేష్ఠమైనది ఏదియు నరులకు లేదని నేను తెలిసికొంటిని" – ప్రసంగి 3:12

కురిసిన ప్రతి చినుకూ ముత్యం అవుతుంది. ఎండిన ఆకు కూడా శుభలేఖ అవుతుంది. బ్రతుకు స్పర్శలో, జీవితపు మందహాసంలో దు:ఖం కూడా ఆనందం అవుతుంది. క్షణం క్షణం 'కాలం' నన్నిలా అమృతం తాగిస్తుంది. గుక్కగుక్కకి హృదయం సంతోషంతో నిండుతుంది. నిశ్శబ్దపు అర్ధరాత్రిలో, కనురెప్పలపై వాలే నిద్ర కూడా 'భవిష్యత్తు'ని తన స్నేహితురాలిగా తీసుకొస్తూ నన్ను సంతృప్తితో నింపుతుంది... ఇదే సంపూర్ణ విజయం అంటే.

నా జీవితం ఒక పెట్టెలాంటిది. ఎన్ని అనుభూతుల్తో నింపినా అది బరువెక్కదు. నేను నడిచే తోటలో ప్రతి పూవు దగ్గరా ఆగి పలకరిస్తాను. ఏది ఏ అనుభూతి పరిమళాన్ని ఇస్తుందో తెలియదు. కదా. దేవుడు నా కాళ్ళలో శక్తి నిచ్చినందుకు నేను అనుభవాల్లోంచి ప్రయాణం చేస్తూ ఉంటాను. కొన్ని ముళ్ళుంటాయి. గాయం లేనప్పటికి సుఖం గుర్తొచ్చి ముళ్ళ గాయాలు కూడా ఆనందాన్నే ఇస్తాయి. దారిలో వృద్ధులూ, రోగగ్రస్తులూ, బాధగా కనబడతారు. వారిని ఓదారుస్తాను. వారి కళ్ళలో సంతోషం నాకు తృప్తినిస్తుంది. మార్గ మధ్యంలో నాకు రాజులు, మోనార్కుల సమాధులు కనబడతాయి. ఆ శిధిల సమాధులు గర్వానికి ప్రతీకలు. ఆ గర్వం కోల్పోయేలా చేసినందుకు నేను దేవుడికి కృతజ్ఞతలు తెలపుకుంటాను. నడిచేకొద్దీ నాకు క్రొత్త అనుభవము సాక్షాత్కరిస్తుంది. హృదయం విశ్వమంత విశాలమవుతుంది. నా ఆత్మ అమరమైందని తెలుసుకుంటాను.

నా హృదయ చక్షువుకి సుఖము, దు:ఖము ఒకటై కనబడతాయి. అదే పరిపూర్ణమైన ఆనందంగా తోస్తుంది. అలా అని నేను విరాగిని కాదు. భౌతిక సుఖాలను కూడా ఆస్వాదిస్తాను. సౌందర్యం, క్షణికం కావొచ్చు. కానీ క్షణం అసత్యం కాదని నాకు తెలుసు.

వేదనా, కరుణా కలిస్తే ప్రేమ అవుతుంది. వేసవికాలంలో దాహంతో అరిచే వెర్రికాకి అరుపు నాకు నిజమైన దు:ఖాన్ని కలుగజేస్తుంది. అందుకే వర్షరుతువులో మొదటి నీటి చుక్క నాకు ఆనందాన్ని కలుగజేస్తుంది.

నా గురించి నేను దు:ఖించకపోవటమే నా ఆనందం అని తెలుసుకున్నాక, కనబడిన ప్రతి లావణ్యాన్ని కదిపాను. ప్రతి హృదయాన్ని పలుకరించాను.

ప్రతి తీగెను మీటాను. నా కష్టాన్ని కూడా ఆప్యాయంగా పరామర్శించాను. పాపం, అది సిగ్గుపడింది. కొంతకాలానికి నేను వృద్ధుడ్ని అవుతాను. నా మాంస చర్మాదులు శుష్కిస్తాయి. ఆపై నేను మరణిస్తాను. ఇంత ఆనందప్రదమైన జీవితాన్ని నాకిచ్చినందుకు ఆ దేవదేవుడి వద్దకు కృతజ్ఞతలు చెప్పుకోటానికి వెళ్తున్న నన్ను చూచి మరణం కూడా విస్తుబోతుంది. ఈ జీవిత సత్యాలను ధ్యానిస్తే ఉత్తమ వ్యక్తులమవుతాము.

## టైటానిక్ కథానాయకుడు

**రచన సేకరణ: జాన్ శేఖర్**

మంచి విశ్వాస పరులైన తల్లిదండ్రులకు జాన్ హార్పర్, మే 29, 1872లో జన్మించాడు. తన 13 యేళ్ళ వయస్సులో మార్చినెల చివరి ఆదివారం నాడు 1886లో క్రీస్తుని తన స్వంత రక్షకునిగా తన జీవితంలోకి ఆహ్వానించాడు. 4సం॥ల తర్వాత తన యౌవ్వన 17 ఏండ్ల వయస్సులో – వీధుల్లో, గ్రామాల్లో ప్రతిచోట క్రీస్తును గురించి చెప్పేవాడు. పగలు పని, రాత్రుళ్ళు సేవతో యిలా 4సం॥లు గడిచాక లండన్‌లో బాప్టిస్ట్ పయినీర్ మిషనువారు హార్పర్‌ను తమలోకి ఆహ్వానించారు. తనకు యిష్టమైన ఒకనాటి ప్రవృత్తి యిప్పుడు వృత్తిగా మారడంతో హార్పర్ ఎంతో సంతోషించాడు. త్వరలోనే తన స్వంత చర్చిని ప్రారంభించాడు.

ఇదే సమయంలో తనకు సాటి సహకారియైన నానాతో వివాహం జరిగింది. అది 14 ఏప్రిల్ 1945 రాత్రివేళ. టైటానిక్ ఓడ భవిష్యత్‌లో తెలియబడని చరిత్రతట్టు దూసుకుపోయింది. అత్యంత విలాసవంతమైన మానవ నిర్మిత ఓడల్లో టైటానిక్ మొదటిది.

ఈ ఓడలో ప్రయాణించడమే తమ దర్పానికి నిదర్శనం అని తలంచిన ఎందరో కోటీశ్వరులు ఈ ప్రయాణంలో స్థానం కోసం పోటీపడ్డారు. ఐతే యీ టైటానిక్ ఓడకు ఏదైనా ప్రమాదం సంభవిస్తే అది యీ లోకాన మనిషి మేధస్సు యొక్క ఉనికికే సవాల్ అని ప్రతిజ్ఞ పూనిన ఎందరో మేధావుల మాటలకు తలక్రిందులు చేస్తూ ఆ రోజు మధ్య రాత్రి 11 గం॥ల ప్రాంతంలో ఈ టైటానిక్ ఓడ సముద్రంలోని మంచు పర్వతాన్ని ఢీకొని ఎన్నో వేలమంది ప్రయాణికులతో యావత్తు ప్రపంచం నిద్రలో జోగుతున్న సమయాన మహాసముద్రంలోకి మునగిపోవటం మొదలు పెట్టింది. ఇదే ఓడలో జాన్ హార్పర్, తన ప్రియమైన కుమార్తె 6 యేండ్ల నీనా ఉన్నారు. ఇలా ఓడ మునిగిపోవడం మొదలు పెట్టగానే హార్పర్ వెంటనే తన కూతురును లైఫ్ బోట్ (ఓడ ప్రమాదాలలో ఉపయోగపడే తేలికైన పడవ) లోకి విసిరి వేసాడు. ఐతే తాను కూడా ఆమెతో పాటు ఆ లైఫ్ బోట్‌లోకి ప్రవేశిస్తే యిప్పుడు మనం చెప్పుకోటానికి ఏమీ ఉండేది కాదు.

జాన్ హార్పర్ మరోలా ఆలోచించాడు. జరిగిన ఈ ఆకస్మిక పరిణామానికి భయపడి కంగారుతో 1528 మంది ఆ మునిగిబోతున్న ఓడలో నుండి నడిసంద్రపు నీళ్ళలోకి దూకేశారు. ఐతే శరీరాన్ని గడ్డకట్టించేలా ఉన్న ఆ నీటిలోకి దూకాక ఆ నడిసంద్రంలో ఎటుపోవాలో వారికి పాలుపోక దాదాపు పిచ్చిగా కేకలు వేయడం మొదటు బెట్టారు. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకొన్న జాన్ హార్పర్ మనోధైర్యంతో “ఎలాగూ ఇప్పుడు మన చావు తప్పదు. కనీసం యిప్పుడైనా క్రీస్తును నమ్మండి రక్షింపబడతారు” అంటూ ఒళ్ళు గగుర్పొడిచే ఆ దీనావస్థలో సైతం సువార్త ప్రకటింపసాగాడు.

తని మాటల్ని ఎవరూ పట్టించుకోకపోయినా చెత్తకుప్ప ఆసరాతో మరణంతో పోరాడుతున్న ఒక యువకుడు మాత్రం స్పందించాడు. ‘నీవు క్రీస్తును ఎరుగుదువా’ ప్రశ్నించాడు జాన్. ‘లేదు’ అన్నాడు యువకుడు. అయితే యిదిగో యినా Life Jacket (మునిగిపోతున్న మనిషి మునగనియ్యకుండా నీటిపైన తేల్చేది) దీనిని తీసుకో. దీంతో నా కంటే నీకు ఎక్కువ అవసరముంది. అంటూ తన Life Jacket ను తీసి ఆ యువకునికి యిచ్చాడు. తర్వాత కొంత సేపటికి Praise the Lord అంటూ కేకలువేస్తూ నీటిలో మునిగిపోయాడు జాన్ హార్పర్. తనను Praise the Lord యిచ్చి మరణాన్ని అడ్డుకొన్న ఆ యువకుడు తర్వాత కాలంలో ఒక మీటింగ్ నిలబడి కన్నీళ్ళతో ఆ రాత్రి జరిగిన

సందర్భాన్ని వివరిస్తుంటే ఆ మీటింగ్‌లో ప్రతివారి కళ్ళు అశ్రుపూరితాలయ్యాయి.

హాలివుడ్ యితనిని స్మరించిక పోయినా జాన్ హార్పర్ టైటానిక్ యొక్క నిజమైన కథానాయకుడు. "తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువాని కంటే ఎక్కువైన ప్రేమ గలవాడు ఎవడునూ లేడు" (యోహాను 15:13).

## మళ్ళీ వరదలు పంపించు ప్రభూ !

**రచన సేకరణ: జాన్ శేఖర్**

నీ సంఘంలోకి వరదలు పంపించు ప్రభూ! కనీసం ఒక శతాబ్దం తరబడి భారత సంఘంలో గట్లు తెగగొట్టగల వరదలు రాలేదు. ఎక్కడ కురిసిన వర్షము అక్కడే నీ ఆలయ ప్రాంగణాల్లో వుండి పూతోటలకు మాత్రం సరిపోయేటట్లే వుంటుంది. కొన్ని సంఘాల్లో అయితే అనావృష్టిచే కనీసం కొన్ని దశాబ్దాలుగా నీ ప్రజలు అలమటించి పోతున్నట్లు నిత్యమూ వింటూనే ఉన్నాము. మరికొన్ని సంఘాల్లో కురిసిన వర్షమంతా నీ ప్రాకారాలలో బురదగా తయారయిన కారణంగా నీ ఆలయానికి వచ్చే ప్రజలు రావడం మానుకుంటున్నారు. ఎక్కువ తెలివి మీరిన సంఘాలు, కృత్రిమ సాధనాలతో వారికి కావలసిన వర్షం వారే కురిపించుకుంటున్నారు. అయితే వీరి పనుల హడావుడేగాని నీ పొలంలోని పనులు వారికే పరిమితం మళ్ళీ కుంభ వర్షాలు కురిపించు ప్రభూ! సుఖాసక్తులైన నీప్రజలకు కొంత చలనం కలగడానికి, బీడుల్లోను, ఎడారులలోను, నీ సౌవార్తిక పంటలు పుష్కలంగా పండటానికి భారీ వర్షాలు మళ్ళీ కురిపించు ప్రభూ!

ఆమొదటి పెంతెకొస్తు దినాన నీ ఆత్మ వర్షం 120 మంది భక్తుల మీద కురిస్తే, యెరూషలేము పట్టణ వీధుల్లో నీ సువార్త వెల్లువలై ప్రహహిస్తే, నీ భక్తుడు సీమోను పేతురు వేసిన వలలో 3000 చేపలు (ఆత్మలు) పడిన విషయం మేము జ్ఞాపకం చేసుకుంటున్నాము ప్రభూ! యెరూషలేములోని నీ దివ్య సంఘం కొన్నాళ్ళకే నీ తుది ఆజ్ఞను మరచిపోయి తన మట్టుకు తాను జీవించడానికి ప్రయత్నించినపుడు హింసలు అనే జలప్రళయం లాంటి వర్షాన్ని నీవు కురిపిస్తే బెదిరిపోయిన సంఘం పంట కాల్వల్లాగ నఖముఖాల ప్రవహిస్తే, ఆ ప్రాంతాలన్నీ నీ రాజ్యప్రభావంతో ఎంత సస్య శ్యామలంగా ప్రత్యక్షమయ్యాయో ప్రభూ! అదీ మాకు జ్ఞాపకం వుంది.

మొదటి శతాబ్దం ముగిసేసరికి నీ పరిశుద్ధాత్మ ప్రసాదించిన సాక్ష్యపు సన్నిధి, ఒక వరదగా, భూదిగంతాల వరకు అడ్డువచ్చిన ప్రతి ఆటంకాన్ని అధిగమించో లేక కట్టతెంచుకొనో వ్యాపిస్తే అప్పటికే ఈ సువార్త ప్రవాహ వత్తిడికి మహారోమా సామ్రాజ్యపు పునాదులు వణక నారంభించాయి. ఆసలు నీ జన్మయే దేవుని ప్రేమ యొక్క కుంభవృష్టి, నీ జీవితమే భూతలాన్ని కృపా జలాల్తో ముంచెత్తిన ఒక అపూర్వ సంఘటన. ఇక ఆ గొల్గొతారాళ్ళ దిబ్బమీద నీ సిలువ పై నుండి నీవు కార్చిన నీ పవిత్ర రక్తం వెల్లువయై శతాబ్దాలుగా లోకంలో ప్రవహిస్తూ చవిటి నేలవంటి ఎన్నో మానవ జీవితాల్లో యెంత పుష్టివంతమైన రక్షణ పంటలు పండించిందో అది నీకే తెలుసు ప్రభూ! నేలలు బీటలు తీసిన మా సంఘాలు, మాధ్యమయిన మా క్రైస్తవ సాక్ష్యం. నీ కృపారక్షణ వర్షాలకై, గ్రీష్మతప్త శిఖరంవోలె పరితపిస్తున్న మానవ జాతి హృదయాలు నీవైపు చేతులెత్తి రక్షణార్థమైన వెల్లువ కోసం కనిపెట్టుకొని వున్నాయి ప్రభూ! ఆత్మ సంబంధమైన వరదలైనా, అవి వస్తే వాటి వల్ల ఏర్పడే సాధక బాధకాలు మాకు కొద్దో గొప్పో తెలుసు ప్రభూ! పైపైన సున్నం పూసుకొని లోన డొల్లలై విచ్ఛిత్తికి తప్ప మరి దేనికి పనికి రాకపోయినా నీ పేరుతో చలామణి అవుతున్న అనేక సంఘాలు, సంస్థలు, మందిరాలు, నాయకులు, వేషధారులైన నామధేయ క్రైస్తవులు కొట్టుకొని పోతారు.

ఇది కూడా చాలా అవసరం. నీళ్ళు ఇంకిపోయాక అదే తావుల్లో ఏదేను తోటల్ని నీవు సృష్టిస్తావు. అలాంటి ఆత్మ సంబంధ వరదలు నీతిమంతుల ఇండ్లలో ప్రవేశించి ఇబ్బంది కలిగించవచ్చు. కానీ, అది ఆత్మీయ స్థిరత్వానికి పరీక్షార్థమైన వెల్లువ అని నీతిమంతులు ఎరుగుదురు. బంగారు పంటల్లో నిన్ను స్తుతిస్తూ వుండే నీ పొలాల్లో కూడా ప్రవేశించి, నీ పంటల్ని ధ్వంసం చేయవచ్చు. అయినా మోడులు చిగురించి, ఎడారులు సస్యశ్యామలమై, అరణ్యాలు పుష్పించి, ఫలించి, నూరంతలుగా ఆ ప్రాంతాల్లో పండే పంటలు సర్వలోకానికీ జీవాహారాన్ని పంచి పెట్టగల సామర్థ్యాన్ని నీ ప్రియతమ సంఘాలకు చేకూర్చి పెడతాయి ప్రభూ!

స్తైఫను కార్చిన రక్తపు వరదలో కొట్టుకొని పోయిన నాస్తికత్వపు విలువలు, నీ సువార్త శక్తికి అప్పుడే పట్టుబడిన సౌలులు, హేరోదు కత్తి దెబ్బకు యెరూషలేము మట్టిలో ఉబికిన యాకోబు రక్త ప్రవాహంలో నీ సంఘానికి ప్రాప్తించిన అద్భుత ప్రార్థనా శక్తులు మళ్ళీ ఎప్పుడో ప్రభూ! ఫిలిప్పీ చెరసాలలో కన్నీటి వరదలో, నీ స్తుతి కెరటాల తాకిడికి

భూమి కంపిస్తే, ఇనుపసంకెళ్ళు గడ్డిపోచల్లా రాలిపోతే, చెరసాల అధిపతి హృదయంలో ఆత్మహత్యా ప్రయత్నాలు చెలరేగి ఆ వరదల్లోనే గదా ప్రభూ ఆ రోమీయుని కుటుంబాన్నంతటినీ రక్షించావు.

సమరయ దేశంలో ఫిలిప్పు అను నీ భక్తుడు జరిగించిన ఉజ్జీవ కుటాల్లో ప్రవహించిన రక్షణ నదులు వరదలై సీనాయి ఎడారిలో పొంగినపుడు, ఆ వరదల్లోనే కదా ప్రభూ! ఒక ఐతియోపీయుణ్ణీ నీవు రక్షించావు. చరిత్రలో ఏయే దేశాల్లో, ఏయే సమయాల్లో నీ పరిశుద్ధాత్మని కుంభవృష్టి వరదలై ప్రవహించి ఏవిధంగా ఈ భూమిని పునీతం చేసిందో ఆ కథనం శిలాక్షరాలుగా మాకు మిగిలింది. పందొమ్మిదవ శతాబ్దంలో నీవు ఉత్పన్నం చేసి "మిషనరీ" ఉద్యమం అనే "వరదలు" దివ్య వ్యాప్తమై సర్వజనాంగాల్లో ఆవిష్కరించిన నీ పవిత్ర సంఘాల పిల్లలం మేము. మా తాతముత్తాతలు ఈ వరదల్లోనే నీవు విసిరిన "వలల్లో పడి తరించారు. ప్రభూ! మా తండ్రులు, మా తల్లులు ఈ నీరోణ నదులు పోషించిన నీ దివ్య క్షేత్రాల్లోనే పెరిగారు. మేము పెద్దవాళ్ళమయ్యేసరికి పాతకాలపు కథలే మిగిలాయి గాని ఆనాటి "వరదలను" మేము యింకా చూడనే లేదు. దట్టంగా మేఘాలు అలుముకుంటున్నాయే గాని ఇట్టే చెదిరిపోతున్నాయి ప్రభూ! మళ్ళీ కుంభ వర్షాలు కురిపించు. నీ సంఘాన్ని నీ సువార్త సిరులతో వరదలుగా లోకానికి ప్రసాదించు ప్రభూ!

## అంకెల.. అంతర్మధనం

**రచన సేకరణ: జాన్ శేఖర్**

ఈ సృష్టిని చేసి కాపాడుతూ కొనసాగిస్తున్న దేవుడు గొప్ప సంఖ్యాప్రవీణుడు. ఖగోశాస్త్రం. భౌతికశాస్త్రం మొ॥న వాటిలో వున్న చిక్కుముడులను శోధించి బహిరంగ పరచాలనే అంకుంఠిత దీక్షతో మన శాస్త్రవేత్తలు ముందుకు సాగుతున్న ఈ కాలంలో సంఖ్యలు, బరువులు, కొలతలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. సైన్స్‌లో కంటికి కనిపించే-కనిపించకుండా ఉండే ప్రతి వస్తువుకు ఏదో ఒక సంఖ్యా శాస్త్ర ఆత్మీయ అర్థాల ప్రాధాన్యత ఉంది. ఈ సంఖ్యలు వినిపించే సొంపైన కథను ఇప్పుడు వినండి.

నెంబరు : 1

ఈ సంఖ్య ఒకే ఒక నిజ దేవునికి సాదృశ్యం. 10 ఆజ్ఞలలోని మొదటి ఆజ్ఞను యీ సంఖ్య బలపరుస్తుంది. దేవునిలోని ఏకత్వానికి యీ సంఖ్య చక్కటి ప్రతీక. శరీరమొక్కటే, ఆత్మయు ఒక్కడే... ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మమొక్కటే. అందరికీ తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరిపైన ఉన్నవాడై అందరిలోనూ వ్యాపించి అందరిలో ఉన్నాడు. (ఎఫెసీ 4:4,6)

నెంబరు : 2

సృష్టిలో యిద్దరి కలయికకు, శారీరక, ఆత్మీయ అనబడే మనిషి యొక్క రెండు జన్మలకు ఈ సంఖ్య సాదృశ్యం (సృష్టిలో మనిషి పుట్టుక మొదటి జన్మయితే పాపాన్ని వీడి క్రీస్తులో తిరిగి జన్మించడం 2వ జన్మ) భార్యాభర్తలుగా స్త్రీ – పురుషుల కలయిక సృష్టిలోని ఏకత్వానికి గొప్ప ప్రతీక. వారు ఏక శరీరమైయుందురు. అన్న దేవుడు వారిరువురుని ఒక్కరిగానే చూస్తాడు. ఇది క్రీస్తు – సంఘంతో కలిసి ఒక్కరిగా సాగటానికి సాదృశ్యం.

"ఈ హేతువుచేత పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యతను హత్తుకొనును. వారిద్దరును ఏక శరీరమగుదురు. ఈ మర్మయు గొప్పది. అయితే నేను క్రీస్తును గూర్చియు సంఘమును గూర్చియు చెప్పుచున్నాను" (ఎఫెసీ 5:31,32).

నెంబరు : 3

తండ్రీ, కుమార, పరిశుద్ధాత్మలుగా త్రిత్వమైన దేవుడు ఒక్కరిగా, అదేవిధంగా శరీర ఆత్మ మనస్సు కలయికైన మనిషి ఒక్కడిగా ఉండటానికి ఈ సంఖ్య తిరుగులేని సాదృశ్య సాక్షి. దేవుడు ఎవరు? ఆయన ఏమైయున్నాడు? ఏమి కాబోతున్నాడు? అనే మూడు ప్రత్యక్షతలు క్రీస్తు యేసులో ప్రస్ఫుటమౌతాయి. వీటినిబట్టి మూడు అనే సంఖ్య ప్రాధాన్యత సంతరించుకుంది.

నెంబరు : 4

ఈ సంఖ్య దేవుని లేఖనాలలో తరుచు కనిపిస్తుంది. దేవుని యొక్క సృష్టి నిబందనలతో ఈ సంఖ్యకు దగ్గర సబంధం కలిగివుంటుంది. 4 దిక్కులు – తూర్పు, పడమర, ఉత్తరము, దక్షిణం. 4 ఋతువులు – శిఖరము, హేమంతం, వసంతం, గ్రీష్మము.

4 భూపదార్ధములు – వెలుగు, నీరు, గాలి, అగ్ని. దేవునితో ప్రత్యక్షసంబంధం కలిగివుండే 10 ఆజ్ఞలలోని మొదటి నాలుగు ఆజ్ఞలు. 4 సువార్తలను వ్రాయడానికి ప్రేరేపించబడ్డ నలుగురు సువార్తీకులు. ఆ సువార్తలలో క్రీస్తును రాజుగా మనుష్య కుమారుడిగా, దాసునిగా, దైవపుత్రునిగా మొ॥న రీతులలో చూపిన వైనాలు.

నెంబరు : 5

తన సహచర సంఖ్యలతో పోలిస్తే 5కు ప్రాధాన్యత తక్కువే అని చెప్పక తప్పదు. అయితే ఇది కృపాసంఖ్యగా పరిగణించబడుతుంది. మన ప్రతి చేతికి, కాలుకు ఐదేసి వ్రేళ్ళుంటాయి. అదే రీతిగా పంచేంద్రియాలు (5యింద్రియ శక్తులు) మోషేకు దేవుడు 10 ఆజ్ఞలను యిచ్చిన పిదప బైబిలులోని మొదటి 5 పుస్తకాలను కాండాలుగా యిచ్చాడు. క్రీస్తు 5వేల మంది ప్రజల ఆకలిని 5 రొట్టెలతో తీర్చాడు. ఈ 5 సంఖ్య సంపూర్తికి, సంతృప్తికి సాదృశ్యం.

నెంబరు : 6

ఇది మనిషి సంఖ్య. మానవ పరిపూర్నత్వానికి ఈ సంఖ్య ప్రతీక. మనిషి 6వ రోజు సృష్టింపబడ్డాను. తాను వారానికి కష్టపడే రోజులు ఆరు. 10 ఆజ్ఞలలోని చివరి 6 ఆజ్ఞలు మానవ సంబందాలను, విలువలను ఉద్ఘాటిస్తాయి. దేవుడు మనిషికి తనను తాను 66 పుస్తకాలలో వెల్లడి చేసుకొన్నాడు. 666 సంఖ్యతో మార్పు చెందని మనిషి చివరి దినాలలో అంత్యక్రీస్తు పక్షాన చేరతాడు. (ప్రకటన 13:18). ప్రస్తుతం మనం ఈ మలిదిశకు పరిస్థితులు సమీపిస్తున్న చివరిరోజుల్లో కాలాన్ని వెళ్ళదీస్తున్నాం.

నెంబరు : 7

ఆత్మీయపరంగా ఈ సంఖ్యకున్న ప్రాధాన్యత అందరికీ తెలిసిందే. బైబిలు ప్రభోదాలలో ఈ సంఖ్య తరుచుగా ఉటంకించబడుతుంది. ఆధ్యాత్మిక పరిపూర్ణతను, దైవిక అంతస్తును యీ సంఖ్య సూచిస్తుంది. మనిషి సంఖ్య తర్వాత సంఖ్యయింది. గమనించండి. మనిషి అస్తమయానికి ఉదయించబోయే దేవుని ఉషస్సు ముగింపు. పరిమిత స్థితి, అపరిమిత అంతస్తుతో ఐక్యపడుతుంది. నిత్యత్వంతో కాలము శుభం పలుకుతుంది. సబ్బాతు 7వ దినము. నోవాహు ఓడలో ప్రవేశించాక 7 రోజులు కృపాదినాలుగా యివ్వబడ్డాయి. ఐగుప్తులో 7సం॥ల కరువు 7సం॥ల సమృద్ధి కలిగింది. ఆలయ నిర్మాణంలో సోలోమోను

7 సం॥లు గడిపాడు. మనిషిగా మరణమొందుతున్న ప్రభువు సిలువలో 7 మాటలు పలికాడు. ప్రకటన గ్రంథం 7 సంఖ్యల ఉద్గ్రంథం. 7 సంఘాలతో సందేశాలు మొదలు 7వ సంఖ్య తరుచుగా ఉచ్చరింపబడ్డ గ్రంథమిది.

నెంబరు :8

క్రొత్త అనే దానికి ఈ 8 సంఖ్యే సంకేతం. 8వ దినము వారంలోని క్రొత్తరోజు. సున్నతిని 8వ దినాన చేయాల్సిందిగా దేవుని ఆజ్ఞ. దీనిని ఆచరించని వారు ప్రజల మధ్య నుండి తొలగించబడ్డారు. సరిక్రొత్త సంబంధానికి ఈ 8 సంకేతం. సబ్బాతు తర్వాతి దినాన లేదా యింకొక మాటలో 8వ దినాన క్రీస్తు మృత్యుంజయుడై తిరిగి లేచాడు. దేవుని యొక్క నిత్య విశ్రాంతికి ఈ సంఖ్యే సాదృశ్యం.

నెంబరు :9

మూడు మూడుల హెచ్చ వేస్తే వచ్చే సమాధానం ఈ సంఖ్య. దైవిక అధికారానికి యిది ప్రతీక. “అయన హెచ్చవలసియున్నది. నేను తగ్గవలసి యున్నది.” (యోహాను 3:30) యిది ఆధ్యాత్మిక శాస్త్రలెక్క. ఎదుగుదల కూడటం, తరుగుదల తీసివేయటం. ఆధ్యాత్మిక శాస్త్రాన్ని అర్ధం చేసుకోవటానికి ఇది నిఖార్సైన అసలు సిసలు ఫార్ములా.

నెంబరు : 10

మొట్ట మొదటి పరిపూర్ణ సంఖ్యగా 10 పరిగణింపబడుతుంది. 10 ఆజ్ఞలతో తన చిత్తాన్ని నెరవేర్చుకోటానికి దేవుడు ఈ సంఖ్యను పరిపూర్ణతకు సాదృశ్యంగా వాడుకొన్నాడు. ఐగుప్తులో సంభవించిన 10 తెగుళు, 10 మంది కన్యకలు, అంత్యదినాలలో దేవుడు జయించబోయే 10 రాజ్యాలు, 10తో ముడిపడ్డ ప్రాముఖ్యాంశాలు. ఒకటి – సున్నా జోడీ ఈ 10 సంఖ్య. 1 ఆరంభం. 0 రాబోతున్న అంతం. ఆరంభానికి అంతానికీ అంకురం దేవుడే. సృష్టికి రచయిత దేవుడే. సమాప్తి చేయబోతున్న మహానీయుడూ ఆయనే. మనుషులుగా మనం మన పరిమిత జ్ఞానంతో రోజులను, వారాల్ని, నెలల్ని, సం॥లను, మహా అయితే వేల సంవత్సరాలను ఊహించగలం. ఐతే అపరిమిత జ్ఞాన ఖని దేవుడే. ఆయనే ఈ సృష్టికి శిల్పి. అన్ని కాలాలూ ఆయనవే.

సమస్త కాలాలు, ఆయాకాలాల కాలమానాలు ఆయనకు సాష్టాంగపడతాయి.

# అక్షర సత్యాలు

**రచన సేకరణ: జాన్ శేఖర్**

ఈ యిరవయ్యో శతాబ్దం చివరి దశలో ఒకదాన్ని మించింది మరొకటి మనుష్యుడు చేస్తున్న పని. చంద్రుడిని నడిచి వచ్చాడు. చంద్రమండలం నుండి యింకా ఎక్కడికో అనంతంలోకి పోబోతున్నాడు.

కాని ఈ సంగతి విన్నారు? దాదాపు 2000 సంవత్సరాల క్రిందట యేసుప్రభువు సిలువపై పలికిన ఏడు మాటలు శబ్ధ తరంగాలుగా యిప్పటికీ గాలిలో ఎక్కడో ఉన్నాయట. అమెరికాలోని విజ్ఞానశాస్త్ర నిపుణులు కొన్ని పనరిశోధనలు భారీ ఎత్తున చేసి, కొన్ని ప్రత్యేకమైన సాధనాలను కనిపెట్టి, వాటి ద్వారా గాలిలో పరిభ్రమిస్తున్న 2000 యేళ్ళనాటి ప్రభువు మాటలను రేడియో ధార్మిక శక్తిద్వారా పట్టుకోవాలనీ - వినాలనీ కృషి చేస్తున్నట్లు వార్త - వండరే మరి.

కాకపోతే స్వయంగా ఆయనే నీతో మాట్లాడి తన తాజా స్వరం నీకు వినిపిస్తానంటుంటే, నీ హృదయంలోనే తాజాగా నీలో పలికే ఆయన మెల్లని స్వరం పెడచెవిని బెట్టడం ఎందుకు? ఆపైన పాతబడ్డ మాటల కోసం ప్రాకులాడ్డం ఎందుకూ అంట?

**గుండె అద్దెకు కావాలా?**

చిన్నప్పుడు మొసలి-కోతి గుండె కథ అందరూ విన్నదే. కోతి తన గుండె చెట్టుమీద మర్చిపోయి వచ్చానంటే వెర్రి మొసలి ఎలా నమ్మిందని ఫక్కున నవ్వాం అప్పుడు. ఇప్పుడో మరి? అలా మనం గనుక నవ్వితే కోతులు కూడా మనల్ని చూసి పళ్ళికిలించే రోజులొస్తున్నాయి!

ఏదైనా యంత్రం చెడిపోతే దాన్ని రిపేర్‌కు యిచ్చినట్లే యిక మీదట మనిషి గుండె పాడైతే దాన్ని రిపేరుకు పంపొచ్చట. అలా పంపిన గుండె రిపైరై తిరిగి వచ్చేంత దాక నీవేమో వేరే గుండె అద్దెకు తెచ్చి తగిలించుకోవచ్చట. అంతే కాందండోయ్! అవసరాన్ని బట్టి సొంతంగా అమ్మకానికే దొరకుతాయట. జర్మన్ డాక్టర్ క్లింక్‌మన్ చెప్పేదాన్ని బట్టి మరో నాలుగైదేళ్లలోనే ఈ గుండెల అమ్మకం, అద్దెలకు ఇవ్వడం జరగొచ్చు - రియల్లీ?

అయితే యింతకంటే గ్రేట్ థింగ్ (గొప్ప సంగతి) మరొకటుంది. అది విన్నారా? పాపంతో పూర్తిగా చెడిపోయి, శరీరాన్నంతటిని, ఆ పైన ఆత్మను కూడా కుళ్లగొట్టి నరకంలో కాల్చడానికి నడిపిస్తున్న నీ పాత గుండెను మొత్తం తీసివేసి నిన్ను శాశ్వతానందమైన స్వర్గసీమకు, దేవుని దగ్గరకు నడిపించే మంచి గుండె నీకిష్టమైతే, కావాలంటే ఇప్పుడే ఇస్తానంటున్నాడు దేవుడు. ఆలస్యమెందుకు ఇంకా అని?

**జోక్ కాదు బాబు**

ఇది చాలా పత్రికల్లో పడింది. ఏమిటంటే, సింగపూర్‌లో ఒక పెద్దమనిషి తన కారు టైరు గాలిపోతే, అక్కడున్న పెట్రోల్ బంక్ దగ్గరకెళ్లి గాలికొట్టమన్నాట్ట. తుంటరి కుర్రాడొకడు అక్కడుండి టైరుకు తగిలించాల్సిన హుక్ఆ పెద్ద మనిషికే తగిలించేసి చకచక గాలి కొట్టాడట. దాంతో ఆ మనిషి ఉబ్బిపోయి, ఉక్కిరి బిక్కిరై చావకపోయినా ఓ యిరవై రోజులపాటు ఆస్పత్రి పడక కంట్రాక్టు పుచ్చుకోవాల్సి వచ్చింది. ఆ కుర్రాడి చిలిపి పనికి 12 నెలల జైలు శిక్ష పడింది. గమ్మత్తు ఏంటంటే అసలు అది ఎలా జరిగిందో న్యాయమూర్తులకు అర్థం కాలేదట. ఎవరికో అర్థం కాకపోతేనేం జరిగిందేదో జరిగింది.

భలే నవ్వొస్తుంది గదూ! కాని ఒక్కసారి మనల్ని మనం చూసుకొంటే ఏడుపొస్తుంది. ఆ తుంటరి చేసిన పనే సాతాను మనకు చేస్తున్నాడు. ఈ లోకం అనే పెట్రోల్ బంక్‌లో పాపం హుక్ మనకు తగిలించి, మనకు పాపం కొడుతూనే ఉన్నాడు సాతాను. అలా వాడు పాపం మనలో నింపుతుంటే ఉబ్బిపోతున్నారు మనుష్యులు, ఆనందిస్తున్నారు. కాని ఎప్పుడో అది బరస్ట్ అవుతుందనీ, ఆనక ఆస్పత్రిలో కాదుగాని నరకంలోనే అలాంటివారు స్థిరంగా చోటు చేసుకుంటారనీ మరచిపోవద్దు.

ఆ తుంటరికి 12 నెలలు జైలేగాని ఈ మహమ్మారి సాతానుకు పాతాళలోకంలో శాశ్వత శిక్ష. ఉబ్బిపోకముందే మేల్కొని పాపపు హుక్‌ను వదిలించుకో, యేసుప్రభువే వైద్యుడు. నీకు అర్థమైనా కాకపోయినా లోకంలో జరుగుతుంది, యిది వరుస కనుక నీవైతే జాగ్రత్తపడు.....

**కరెంటు మనిషి**

ఇంగ్లాండులో బాబీ వాల్టర్ అనే అతనిలో విద్యుత్ వంటి శక్తి వుందట. దాంతో అతడు 1000 ఓల్టుల బల్బును వెలిగించగలడట. చేయి చాపి అరచేతిలో నుండి, వ్రేళ్ళలో నుండి కరెంటు ప్రసరింపజేసి ఎన్ని బల్బులనైనా వెలిగించగలడు. పాదంతో

గుడ్డలు ఇస్త్రీ చేసుకొంటాడు. అతనిలో ఈ కరెంటు ఎక్కడ ఉందో, ఎలా ఉందో అతనికే తెలియదు – వాట్టే జెనరేటర్.

వాళ్లు మనకు సేవ చేస్తారు. మన యాత్రలో పరలోక మహిమవైపు మనం పయనిస్తూ ఉండగా సైతానీయ ఆయుధాలు మనల్నేమీ చేయలేవు. మనం భయపడనక్కర్లేదు. దేవుడు మన పక్షాన ఉన్నాడు. యుగయుగాల యుద్ధమిది. దేవదూతలు ఇందులో పాల్గొంటున్నారు. విజయం సాధించి తీరతారు. కొలస్సీ 2:15 చదవండి, "ఆయన సిలువమీద ప్రధానుల్నీ, అధికారుల్నీ, నిరాయుధుల్ని చేసి వాళ్ళను జయించి, విజయ సూచకంగా ఊరేగింపులో కనపరిచాడు." శరీరంమీద, లోకంమీద, సైతానుమీద విజయం మనదే. దేవదూతలు మనకు సాయం చేయటానికి సిద్ధంగా ఉన్నారు. అత్యయిక పరిస్థితిలో వారే మనకు అండదండగా ఉంటారు.

అయితే అంతకంటే గొప్ప శక్తిని నీలో పుట్టించగల పద్ధతి కూడా ఉంది తెలుసా. నీవు యేసుక్రీస్తును నమ్మి నీ హృదయంలో చేర్చుకుంటే, దేవుని యొక్క పరిశుద్ధాత్మ శక్తి నీ యందు ప్రతి అవయవంలోను నిండిపోయి నీ జీవితాన్ని, నీ చుట్టూ అనేకుల జీవితాలనూ వెలిగించగల జెనరేటర్‌గా మార్చివేయగలదు. మాడిపోయి ఓడిపోయి నకరానికి వెళ్తున్న అనేకుల జీవితాన్ని నీ మాటలతో, నీ చూపుతో నీ ప్రవర్తనతో వెలిగించి, వెలుగులో నడిపించి వెలుగుమయమైన స్వర్గానికి నడిపించగలదు. ఈ శక్తి కావాలంటే పరిశుద్ధాత్మ శక్తితో నీవు నింపబడాలి. ఆ శక్తి నీలో ఎలా ఇమిడి, ఎలా పనిచేస్తుందో నీకు తెలియక పోవచ్చు – దాని ప్రభావం నీవు చూడగలవు.

## ప్రేమ మందు

బ్రిటన్‌లో ఓ క్రొత్త మందు కనిపెట్టారట. ఈ మందు వాడినవాళ్లు ఇతరుల్ని యిట్టే ఆకర్షించివేస్తారట. మందు మహిమ అది. ఆ వాసన తగిల్తే చాలు ప్రేమ, ఆకర్షణ పుట్టుకొచ్చేస్తాయట. దీన్ని కనిపెట్టిన అయిదుగురు డాక్టర్లు ఇది బ్రహ్మాండంగా పనిచేస్తుందని చెప్పారు – ఎంకరేజింగ్ ఫర్ యంగ్!!

కాని ఇంకో మందుంది తెల్సా? అది కల్వరి ప్రేమ ఔషదం. ఈ ఔషదం సేవిస్తే నీవు నిన్ను ప్రేమించే వాళ్లను, నీకు ఇష్టమైన వాళ్ళనే కాదు గాని నీ శత్రువుల్ని సైతం ఆకర్షించేస్తావు. నీవు యేసుక్రీస్తు ప్రభువును నమ్మితే, ఆయన్ను నీ హృదయంలో చేర్చుకొంటే

ఆయన నీలో నివసిస్తాడు. ఆయన నీలో నివసిస్తే ఆయన యొక్క అద్భుత ప్రేమ నీలో, నీ ప్రవర్తనలో, నీ మాటలో, నీ చూపులో, నీ ప్రక్రియలో కట్టలు తెంచుకొని ఇది ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక సంఖ్యాకుల్ని ఆకర్షించింది.

## ఒక అజ్ఞాత రచయిత ప్రార్థన

"ఓ భగవంతుడా! నేను మానసికంగా బలహీనంగా ఉన్నప్పుడు ఎందుకు ఆ విధంగా ఉన్నావో తెలుసుకోగలిగే విశ్లేషణ నాకివ్వు.

నేను భయపడ్డప్పుడు ఆ భయానికి గల కారణం తెలుసుకోగలిగే ధైర్యాన్నివ్వు. ఒక ఓటమిలో కూరుకుపోయినప్పుడు గర్వంగా ఆ ఓటమిని ఒప్పుకోగలిగే సాహసమివ్వు, గెలిచినప్పుడు ఆ గెలుపుని గర్వంగా మారనివ్వని వినమ్రత నివ్వు. ఒ దేవా! ఆశలని మెదడులో నింపుకు. ఆశలను హృదయంలో ఉంచి అవి నెరవేరే ఆలోచనలను మెదడులో నింపు.

నన్ను నేను తెలుసుకోవటమే నా విజ్ఞానానికి మొదటి పాఠం అన్న ఇంగిత జ్ఞానాన్ని పుట్టుకతోనే నాకివ్వు.

నా జీవితాన్ని పూలపాన్పు చేయకు, ముళ్ళ బాధ తెలిసిన తర్వాత పూల తాలూకు మెత్తదనం మరింత అర్థమవుతుందన్న పాఠాన్ని నాకు నేర్పు.

ఓ దేవా! నా హృదయం స్వచ్ఛంగా, నా గమ్యం ఎత్తుగా, నా ఆలోచనలు నిర్దిష్టంగా సాగేటట్లు చెయ్యి.

నన్ను నేను ఎంత తొందరగా గెలిస్తే ఇతరులని అంత తొందరగా గెలవగలను అన్న చిన్న పాఠాన్ని నా బాల్యంలోనే నేను తెలుసుకోగలిగేలా చేయి.

హాయిగా నవ్వటం ఎలాగో నాకు నేర్పు. దు:ఖాన్ని మరువనివ్వకు. దేవా! హాస్యాన్ని ఆస్వాదించే గుణాన్ని నా మంచి దూరం చేయకు. అందువల్ల నేను ఎంత సీరియస్‌గా ఉండాల్సిన పరిస్థితిలోనైనా నన్ను నేను కోల్పోను.

నాకు కొద్దిగా అణుకువనివ్వు. అందువల్ల ఎంత పెద్ద గెలుపులోనైనా నేను అహంకరించను. పరిపూర్ణమైన వ్యక్తిత్వానికి ఇవే మూల కారణాలనే 'నా' ప్రగాఢ నమ్మకాన్ని మన్నించి, ఇంకా మిగిలిన, నాకు తెలియని కారణాలను దయతో నేర్పు తండ్రి ..."


# విశ్వాస వీరుల వీరగాధలు

(ఆత్మీయ ప్రేరణ కల్గించే అనుభవాలు)

## ప్రార్థన

ప్రభువైన క్రీస్తూ,  నీకు విలువైన నేను నిన్ను వెంబడించి నీసేవ చేయాలని ఆశతోవున్నాను. నీవాక్యాన్ని ధ్యానిస్తూ, నీతో సన్నిహిత సంబంధాలు కల్గి ప్రతి దినమూ నీకు యిష్టంగా జీవించే ధన్యత నీయండి. నా జీవితం ద్వారా నిన్ను మహిమ పర్చు కృపనీయండి. ఎందరో విశ్వాసులను అనుసరించే మార్గంలో నన్నుంచినందున నీకు కృతజ్ఞతలు. గొప్ప క్రీడాకారుల జీవితాల ద్వారా జీవితంలో ప్రాముఖ్యమైనది కేవలము నీ సన్నిధి మాత్రమేనని నేర్పించినందున నీకు వందనాలు. నిత్యత్వంలో అందరము చేరి స్తుతించే భాగ్యమిస్తున్నందుకు వందనాలు ఆమెన్.

# 1. ఆయనను పోలి నడుచుకోవాలని క్రీస్తు నాకు నేర్పించారు



"నిర్మలమైన మనస్సాక్షి కలిగిన వారై మీలో ఉన్న నిరీక్షణను గూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతి వానికి సాత్వీకముతోను భయముతోను సమాధానము చెప్పుటకు సిద్ధముగా నుండండి" – 1పేతురు 3:15

**టోనీడంగీ**

నా పేరు టోనీడంగీ నా జీవితచరిత్రను టివిలో చూపించుటకు, ప్రగతి సాధించుటకు ముఖ్యమైన వారు నా రక్షకుడు క్రీస్తే. నేను వ్రాసిన పుస్తకము న్యూయార్క్‌లో అధికముగా అమ్మబడింది. నాస్వీయానుభవాలు క్రీస్తును అధికంగా ప్రేమించుటకు ఆధారమయ్యాయి. ఎన్.ఎఫ్.ఎల్. టివిలో ప్రముఖ పాత్ర వహించాను. 2008 సూపర్ బోల్ ఛాంపియన్‌గా ఇండియానాపిల్స్ ప్రాంతంలో కోచ్‌గా ఎందరో యవ్వనస్తులైన ఆటగాళ్ళకు ఆటలో మెళుకువలను నేర్పు కోచ్‌గా వ్యవహరిస్తున్నాను. నేను సమర్ధవంతుడనైన కోచ్‌గా సూపర్ బోల్ ఆటలో రాణించుటకు నాకున్న అచంచల భక్తి విశ్వాస్యతను బట్టి సాక్ష్యమివ్వగలను ప్రతిదినము ప్రార్ధన ద్వారా దిన చర్యను ఆరంభించి, నా పనిలో మొదటిగా నేను నేర్పించే ఆటగాళ్ళకు ఆరంభంలో ప్రార్ధించుట నాకు అలవాటు నాకెదురైన ప్రతి వారికి నాకు క్రీస్తు యెడల ప్రేమ, నాకున్న దృఢ విశ్వాసాన్ని గూర్చి వివరిస్తూనే వుంటాను.


నీతిగా జీవించడమెలా, సమర్ధత కల్గియుండుట కవలంబించే మెళుకువలన్నీ వివరించిన రీతిని బట్టి ఆటనేర్చుకొనేవారు స్ఫూర్తిని పొంది మంచి విశ్వాసులగుటకు ఆత్మల జాలరిగా జీవించుట నాభాగ్యము. నా జీవితం, నా జీవితాశయాలు అలవాట్లు జీవిత గమనము తెలిసికోదలిస్తే నన్ను సంప్రదించి తెలిసికొనగలరు.

"హల్లెలూయ నా ప్రాణమా యెహోవాను స్తుతించు." ఆమెన్.
క్రీస్తును ప్రేమించుట ద్వారా మేలు పొందాను ప్రసంగి 4:9

www.coachdungy.com

## 2. "ఒకరు పడిపోయినపుడు, వారిని లేవనెత్తును."

**కార్టో వార్నర్**



నా జీవితంలో క్రీడారంగంలో ఎన్నో అవార్డులతో సూపర్ బోల్ క్రీడలో 1999లో గొప్ప పేరు పొందాను. రెండు సార్లు ఎన్.ఎఫ్.ఎల్, ఎమ్.వి.పి అనే సంస్థలకు పేరు తెచ్చాను. ఆరిజోనా ప్రాంతంలో నేను ఆడిన ఆటల్ని ప్రశంసించేవారు. నేను విద్యాభ్యాసం చేసిన రోజుల్లో నా హృదయాను సారిగా బ్రెండా అనే యువతి మంచి విశ్వాసిగా నాకు పరిచయమయింది. మంచి స్నేహంలో నా భాగస్వామిగా మంచి ప్రేమను పంచింది. గుణవతి అయిన భార్య దొరుకుట అరుదు. అమె ముత్యం కంటె అమూల్యమైనది కద!

జీవితంలో క్రీస్తును రక్షకునిగా స్వీకరించుట మహా భాగ్యము ఆతర్వాత అదే విశ్వాసములో నున్న స్త్రీ భాగస్వామిగా లభించినచో యిద్దరము కలసి జీవించుట ద్వారా అతి శ్రేష్టమైన వివాహజీవిత బంధంలో, కలిసి ప్రార్థించుట, వాక్యమును ధ్యానించి ఆనందించుటలో గొప్ప ధన్యత లభిస్తుందని గ్రహించాను. యిద్దరు ముగ్గురున్న చోట ప్రభువు నేను వుంటానని తెల్పారు. కుటుంబాలను ప్రేమించే దేవుడు మనకున్నాడు ఎన్నో కష్టాలు నష్టాలు, శోధనలు బాధలు ఎదురైనపుడు నాకున్న విశ్వాసియైన భార్య–తోడుగా యిద్దరము కలిసి ఎదుర్కుంటున్నాము. విజయాలలో ఆనందిస్తున్నాము. యీ అనుభవాలన్నీ దేవుడిచ్చిన బహుమానాలే.

"జీవంబునిచ్చిన దేవుడా, నేపాడెదా నీకు నిరంతమూ హల్లెలూయా."

www.kurtwarner.org

# 3. మంచి విశ్వాసిగా ఆత్మ ఫలాలు ఫలించుట నేర్చుకున్నాను

## బెర్నాడ్ లాంగర్



"ఆత్మఫలవేమనగా ప్రేమ, సంతోషము సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వీకము, ఆశానిగ్రహము."
– గలతీ 5:22

బెర్నాడ్ బాల్యమునుండి భక్తి విశ్వాస్యతలనల వరచుకొని తనతోటి క్రీడాకారులకు మంచి ప్రోత్సాహమిచ్చి మంచి క్రైస్తవ ఆటగానిగా పేరు పొందాడు. గాల్ఫ్ అనే ఆటలో నేర్పరిగా నుంటూ, 1985, 1993 సంవత్సరాలలో అమెరికాలో ప్రముఖ గాల్ఫ్ చాంపియన్‌గా గుర్తింపు పొందాడు. ప్రపంచవ్యాప్తంగా గాల్ఫ్ ఆటలో అతని పేరు మారుమ్రోగింది.

అతను యీ ఆటలో ప్రావీణ్యత పొందుచూ, ప్రాక్టీసు చేసికొనుటకు సమయము వెచ్చించుచూ, క్రీస్తు కొరకు మంచి సాక్షిగా జీవించుట ఎట్లు సాధ్యమగునని అనేకులు ప్రశ్నించేవారు. ఎందరో ఆశ్చర్యపడురీతిగా ఆత్మీయంగా పరిపక్వతలో క్రైస్తవునిగా జీవించుటలో రహస్యాన్ని తెలిపాడు.


"నేను క్రీస్తును అత్యధికంగా ప్రేమించి ఆయనను గూర్చిన ధ్యానంలో బైబిల్‌ను ఉదయాన్నే పఠిస్తాను. ఏదైనా పరిస్థితులు అనుకూలించక ఉదయకాలము చదవనపుడు తర్వాత అదే రోజు సాయకాలము వాక్యం ధ్యానించి నిద్రకు వెళ్ళుట పరిపాటి. ఒక రోజులో 24 గంటల కాలములో క్రీస్తు విశ్వాసిగా జీవించుట నా కర్తవ్యము. ఆభావాన్ని ఎన్నడూ మర్చిపోను. యితరులను ప్రేమించి గౌరవించుట అవి యితరులకు ఉపయోగపడేలా జీవించుట నేర్చుకున్నాను. యిదేనా జీవితాశయము అని తెల్పాడు "ప్రతి విశ్వాసియిట్టి నిశ్చయతకల్గి జీవిస్తే దేవుని సంతోష పెట్టగలము"

"ప్రతిచోట నీ సాక్షిగా ప్రభువా నేనుండునట్లు ఆత్మాభిషేకమునిమ్ము, ఆత్మీయరూపుండా."

www.bernhardlanger.de

# 4. యేసుని కొరకై జీవించుట నాజీవిత ధ్యేయమని గ్రహించాను

## స్టేన్లీ టామ్



"తన్ను ఎందరంగీకరించిరో వారికందరికీ అనగా నామమందు విశ్వాస ముంచినవారికి దేవు పిల్లల గుటకు ఆయన అధికారము అనుగ్రహించెను." – యోహాను 1:12

స్టేన్లీగారు అమెరికాలో కాలిఫోర్నియాలో 1915లో జన్మించారు. బాల్యంలో అతని తల్లి దండ్రులు ఒహాయికి తరలివచ్చి పొలము పని చేసేవారు. మంచి ఆత్మీయ విలువలనందించే సంఘంలో ఆత్మీయ అధ్యాత్మికతగల భక్తిగల తల్లిదండ్రుల పెంపకంలో క్రీస్తును ప్రేమించుట అలవరచుకోగల్గాడు. స్థానిక విశ్వాసుల మధ్య మంచి పెద్దలుగా తల్లిదండ్రులు తలలో నాలుకగా జీవించారు. వారిలో దురలవాటు లేమీ లేవు. త్రాగుడు ధూమపానాలకు దూరంగా ఉండేవారు. కాని క్రీస్తు అనుచరులుగా జీవించలేదు.

అతని ప్రగతికి కృతజ్ఞత కల్గి అత్యంత అధిక స్థానంలో క్రీడారంగంలో గుర్తింపు పొందినందున తన విశ్వాస అనుభవాల్ని అనేక జైళ్ళను దర్శించుట స్కూలు విద్యార్థులకు స్ఫూర్తి నిచ్చే ప్రసంగాలు చేయుట, ఆస్పత్రులను దర్శిస్తూ రోగులకు ఊరట కల్గించుట అతని కత్యంత ప్రీతి పాత్రమైన అనుభవమని సాక్ష్యమిస్తున్నాడు.

నా జీవితంలో ప్రాముఖ్యమైన అంశమేదైనా నాప్రభువైన యేసుక్రీస్తులో నా అత్యంత సన్నిహిత అనుభవము నా జీవిత ధ్యేయము నా సాక్ష్యాన్ని సర్వ ప్రపంచానికి చాటి చెప్పాలిని నిర్ణయించుకున్నానని తెల్పాడు. దేవుని ప్రేమించే వ్యక్తులు దేవునికి ప్రీతిపాత్రులు. "సాక్ష్యమిచ్చెదా, మనస్వామి యేసు దేవుడంచు సాక్ష్యమిచ్చెదా"

www.facebook.com/RStanleyTam

# 5. క్రీస్తేనా ప్రభువని సాక్ష్యము చెప్పుట నాకు ప్రీతి పాత్రము

**టిమ్ టిబో**



"నరుని హృదయములో ఆలోచనలు అధికముగా పుట్టును యెహోవా యొక్క తీర్మానమే స్థిరము" – సామెతలు 19:21

టిమ్‌కు నేషనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ అమెరికాలో గుర్తింపు నిచ్చింది. 2007 సంవత్సరంలో హెయిస్ మెన్ ట్రోఫీ అవార్డు పొందాడు. అతని మాటల్లో, "నా బాల్యము ఫిలిపైన్స్‌లో మాకాటీసిటీలో జన్మించాను. మాతల్లిదండ్రులు ప్రభుని ప్రేమించే దైవసేవకులు. అతని ప్రగతికి ప్రధాన కారణము ప్రభువు పట్ల గాఢవిశ్వాస ముంచిన సత్ఫలితమని నమ్ముతాను. ప్రతి క్రియారూపక విశ్వాస జీవితంలో క్రీస్తును ప్రేమించే వ్యక్తు లెల్లపుడు గొప్ప కృతజ్ఞత ప్రాముఖ్యమైన లక్షణము కల్గియుంటారు. మంచి తల్లిదండ్రుల పెంపకములో బాల్యము నుండి క్రీస్తును ప్రేమించి, వెంబడించువారిని విజయము వరిస్తుంది, యవ్వనస్తులు దేని చేత తమ నడతలను క్రమపర్చుకొనగలరు? కేవలము వాక్యం చేత మన జీవితాలను క్రమ పర్చుకొనుట సాధ్యం.

"నాపాప భారము భరియించినాడు నావాడు నజరేయుడూ, నాకాపరైనా, నా ఊపిరైనా, నా యేసు భగవానుడు"

www.timtebow.com

# 6. కృతజ్ఞతా భావం గొప్ప లక్షణమని ప్రభువు నేర్పించారు.

**జోన్ నైస్**



"ఇది యెహోవా ఏర్పాటు చేసిన దినము దీనియందు మనము ఉత్సహించి సంతోషించెదము" –కీర్తనలు 118:24

జోన్ గొప్ప ఆటగాడిగా పేరు పొందాడు. 2010 బేస్‌బాల్ అమెరికా రాకీటీమ్‌కు నాయకత్వం వహించాడు. జోన్ ఒహాయోకి చెందినవాడు. 2008లో ఆటలలో కూడా గుర్తింపు పొందాడు. ఎన్నో ప్రమాదాలనెదుర్కున్నాను. 2012లో జోన్ ప్రొపెషనల్ ఆటగానిగా కొన్ని సంవత్సరాలు కాంట్రాక్టులో చేరాడు. ప్రతిసారి సరియైన పద్ధతిలో ఆడుటకు పని చేయుటకు, దేవునికి కృతజ్ఞత తెల్పుటకు ప్రభువే కృపనిచ్చారు.

క్రియారూపకంగా నావిశ్వాసాన్ని చాటి చెప్పుధన్యత నిచ్చి దేవుడే నన్ను ప్రతిక్షణం నడిపిస్తున్నారు అని తెల్పాడు. మన పాపాలను మనము ఒప్పుకొన్నపుడు మనలను ప్రేమించే దేవుడు నమ్మదగినవాడు నీతిమంతుడు గనుక సమస్తదుర్నీతి నుండి విడిపించగలవాడు దేవుడే నని స్పష్టంగా ఒకరాత్రి అవగాహన కల్గిన వెంటనే పడకదగ్గర మోకరించి అపనమ్మకము ద్వారా సరిగా నమ్మనందున క్షమాపణ కోరి దేవుని అనుగ్రహము పొందాడు. దేవునినుండే శాశ్వత శాంతిని నిరీక్షణను పొందాలని ప్రార్థించాడు. దేవుడిచ్చిన శాశ్వత శాంతి, నిరీక్షణ రక్షణ నిశ్చయత పొంది, తోటి స్నేహితులకు సన్నిహితులకు తన విశ్వాసాన్ని గూర్చి సాక్షమిచ్చుటలో ఆనందం పొందాడు.

"క్రీస్తే సర్వాధికారి క్రీస్తే నా సిల్వధారి"

# 7. క్రీస్తునా నిరీక్షణ శాశ్వత శాంతికి ఆధారమని నమ్మాను.

## వెస్లీ



"యేసు ప్రభువని ఒప్పుకొని దేవుడు మార్పులలో నుండి ఆయనను తీపినని నీ హృదయములో విశ్వాసించిన యెడల నీవు రక్షింపబడుదవు" రోమా 10:9

వెస్లీ అమెరికాలో ప్రముఖప్లాస్టిక్ కంపెనీ కార్పొరేషన్ ప్రసిడెంటుగా పని చేసారు. ఆమెరికాలో ఒహాయోలో మంచి పేరు పొందారు.

వెస్లీ బాల్యంలో క్రీస్తును ప్రేమించిన మిషనెరీ ప్రసంగీకుల పెంపకములో భక్తిని గ్రహించాడు. వారి భక్తి జీవితము వెస్లీని ఏ మాత్రము ప్రభావితము చేయు పారంపర్యంగ వచ్చు అనుభవం కాదని తెలిసికున్నాడు. శాశ్వతంగా లభించే శాంతి, నిరీక్షణ తల్లిదండ్రులు అందించేది కాదు గానీ వ్యక్తిగత అనుభవమేనని తెలిసికున్నాడు. బైబిలు పఠనము ద్వారా అందరూ పాపము చేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేకపోతున్నారు.

దేవునికి మన జీవితాలను అంకితము చేస్తూ దేవుడిచ్చిన తలాంతులను సమర్ధతలో వాడు కోవాలని వెస్లీ గ్రహించాడు. ప్రతిచోట సాక్షమిచ్చి దేవుని ఘనపర్చుచున్నారు.

www.usplastic.com

# 8. క్రీస్తు ప్రభువు అందుబాటులోనుండుట అని తెలుసుకున్నాను

**బాబి బేడిన్**



బాబీగారు పుట్‌బాల్ ఆటనేర్పించే కోచ్‌గా ప్రాముఖ్యమైన కృషి చేసి గొప్ప గుర్తింపుపొందారు. బాబీ గొప్ప విశ్వాసి. ఆయన అనుభవంలో దేవుడెన్నడు మన సమర్ధతను చూడడుగానీ, అందుబాటులో నుండి ఆయనను సంతోష పెట్టు సాక్షిగా నుండాలని కోరు కుంటాడు. బాబీగారు ఆయన జీవితకాలంలో 389 విజయాలు సాధించారు. యీ విజయాలన్నిటికి ఆధారము ఆయన నమ్మిన క్రీస్తు అని చెప్పి ప్రభువును మహిమ పర్చుచున్నారు.

ఫాండా స్ట్రీట్‌పుట్ బాల్‌కోచ్‌గా జీవించేరోజుల్లో "నీకిచ్చిన ప్రతిభ నావల్ల కల్గినదే" అని ప్రభువు స్పష్టంగా తెల్పారు. యితరులకు సహాయపడుట గొప్ప బాధ్యతగా భావిస్తారు. క్రీస్తుకొరకు పనిచేయుట, క్రీస్తులో మంచి అనుబంధముకల్గియుండుట, క్రీస్తుతో అని సన్నిహితంగా జీవిస్తూ సమయమనక అసమయమనక సాక్ష్యమిచ్చుటలో ఎన్నడూ జాప్యం చేయరాదని చివరిక్షణం వరకు నిలచి ఉండరాదని హెచ్చరిక చేసేవారు. అతి చురుకుగా పని చేస్తూ ప్రతి వారికి క్రీస్తు తన పట్ల చూపినకృపలను ప్రేమను గూర్చి వివరించి తెల్పేవారు. జీవితాన్ని క్రమబద్ధంగా నడుపుచూ బాధ్యతలన్నీ సమర్ధవంతంగా చేయుటకు దేవుడిచ్చిన తలాంతులన్నీ సరిగా వాడాలని తెల్పేవాడు. యితరుల విజయ రహస్యాలు గ్రహిస్తే క్రీస్తులో విశ్వాసముంచుటని నమ్మాలి


"యేసు క్రీస్తుని మంచి శిష్యులముగా విశ్వాసములో సాగెదము."

www.thebobbybowden.com

# 9. ప్రతి చోట క్రీస్తు సాక్షిగా నన్నునిలిపారు

**డారెల్-కెంటకీ**

మత్తయి 28:19



"మీరు వెళ్ళి సమస్తజనులను నా శిష్యులుగా చేయుడి"


డారెల్–కెంటకీ, అమెరికాలో జన్మించాడు. బాల్యం నుండి పరుగు పందాలపోటీలో పాల్గొని చివరకు నాస్కార్ చాంపియన్‌గా నిలిచాడు. క్రీస్తు గూర్చి బహిరంగంగా సాక్ష్యముండాలని చాల ఆశించేవాడు. తన ఆదర్శమైన జీవితములో చెప్పిన సాక్ష్యమేమనగా "నీవు మంచి క్రైస్తవుడైనపుడు నీ పిలుపుకు తగినట్లుగా నీ కొరకు దేవుడు చేసిన ఉపకారాలన్ని మరువక ప్రకటించాలి". నేడు ఫాక్స్‌స్టోర్స్‌లో పని చేస్తున్నారు డారిల్ మంచి క్రైస్తవునిగా జీవించుట మాత్రం కాదుగాని యితరులు మంచి క్రైస్తవులుగా ప్రోత్సహిస్తూ తన వృత్తిలో అనేకులను ప్రోత్సహిస్తున్నారు.

మేము ఆటలాడే సమయంలో అందరికీ వింతగా కనిపించగల మేమోగాని మా ఆటద్వారా దేవుని మహిమ పర్చుటకే తలంచగలము. జీవితము యితరులు ఊహించినంతగా బోరుగా ఉండదు ఎప్పుడైతే సవాళ్ళు జీవితంలో ఎదురవుతాయో అపుడే ఎదుర్కొని విజయాన్ని సాధించి కృతజ్ఞత కల్గియుండాలి. ఈ సవాళ్ళను ఎదుర్కొనుట ద్వారా ఎన్నో జీవిత విలువలు గ్రహించి కృతజ్ఞతా భావంతో దేవునిస్తుతిస్తూ సాగిపోగలము. కృతజ్ఞతా భావమున్న వ్యక్తుల వ్యక్తిత్వము బలముగా స్థిరంగా నిలుస్తుంది. ఏదుర్వార్తకు జడియక, నిబ్బరంగా శాంతంగా జీవితాన్ని గడిపి దేవునికి సాక్షులుగా నిలుస్తారు జేమ్స్ జీవితంలో విజయాలకు క్రీస్తే ఆధారమన్నారు

"నా జీవిత పయనంలో యేసే జవాబు క్రీస్తేసే జవాబు."

## 10 ప్రతి సమస్యను ఛేదించేసమర్థత యేసు ద్వారా పొందాను.

### జేమ్సు లారినైటిస్




''దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమకూడి జరుగుచున్న వనియెరుగుదము''. – రోమా 8:28

జేమ్స్ అమెరికాలో క్రీడాకారులలో ప్రత్యేకత సంతరించుకున్నారు. మూడుసార్లు ఎన్‌సిఎఎలో ప్రముఖునిగా నిలిచారు. 2007లో బట్కస్ అవార్డు పొందారు. 2009లో ప్రత్యేక గుర్తింపుకు చేరి అనేకుల మన్ననలుపొందారు. "ఎవరైనా క్రీస్తు గురించి చెప్పదలిస్తే వారికి క్రీస్తు మార్గమేపరలోకానికి మార్గమని చెప్తాను. నేను ఏమి తలస్తానో అది చేస్తాను వాటి నేమాట్లాడగలను అని తెల్పాడు. క్రియాత్మక క్రైస్తవునిగా జీవించాలని ఆశిస్తాను".

www.jameslaurinaitis.com

# 11. క్రీస్తు నారక్షకుడైనందున లోకంలో నాకేదీ ప్రాముఖ్యతనీయదు

**జోయల్‌పెన్‌టన్**



కీర్తనలు 23:1

"యెహోవా నాకాపరి నాకు లేమికలుగదు."

నేడు గొప్ప ప్రేరణనందించే ప్రసంగీకునిగా క్రీస్తు మార్చారు. నా పేరు జోయల్‌పెన్‌టన్. బాల్యం నుండి నాకు ఆటలంటే చాల యిష్టము గనుక నా 9వ సంవత్సరంలో పుట్‌బాల్ ఆటలో చేరాను. ఆటలంటే ప్రీతికల్గినందున దానిలోనె నాకాలమంతా గడపుట కిష్టపడేవాడిని. నేను ఆటలలో రాణించాలని చాల కష్టపడేవాడిని ఆరోజుల్లో నాతోటి స్నేహితుల ప్రోత్సాహంతో సండేస్కూలులో చేరి దేవుని వాక్యం కంఠస్తం చేయుట పాటలు పాడుట కిష్టపడేవాడిని చర్చికి వెళ్ళేవాడిని గానీ క్రీస్తును రక్షకునిగా అంగీకరించలేదు. ఆటలేనా ప్రధాన కర్తవ్యంగా ప్రాముఖ్యతనిచ్చి నాకాలముగడిపాను. ఆ రోజుల్లో బైబిలు స్టడీక్లాసులు నిర్వహిస్తున్న క్రీస్తు విశ్వాసులతో పరిచయము కల్గింది. క్రమంగా బైబిలు వాక్యము రెండంచుల ఖడ్గంగా నా హృదయాన్ని తాకింది.

కొన్ని వారాలు గడిచిన వెంటనే ఏదో ఒక ప్రత్యేకత నాలో ఆలజడిని రేపింది క్రమంగా ఆటలపై ఆసక్తి కి బదులుగా బైబిలు స్టడీ చేయాలన్న ఆశనాలో కల్గింది. క్రీస్తు నిజమైన రక్షకుడనియు నాకోసం ఈలోకానికి వచ్చి మంచి బోధలు చేసి అద్భుతాలు జరిగించి, మరణము వరకు శ్రమలు పొంది ఏడు అమూల్య వాక్కులు సిలువపై పలికి చనిపోయి తిరిగి లేచాడని నమ్మాను. క్రీస్తు సజీవుడనియు, నా తల్లిదండ్రులు తోబుట్టువులు ఎంత వాస్తవమైన వ్యక్తులుగా నా జీవితాన్ని ప్రభావితం చేసారో,. క్రీస్తు కూడా అదేరీతిగా నాకు సన్నిహితుడయ్యాడు, నాకు మంచి స్నేహితుడిగా నుండి రక్షణ స్థిరత కల్గిన వాడనై క్షమను పొంది స్వంత రక్షణ కొనసాగించాను. ఎన్నో అవార్డులు పొంది, ఛాంపియన్‌గా గౌరవాన్ని పొందిననూ, క్రీస్తు అందించే శాంతి మాత్రమే గొప్పదని గ్రహించాను.

www.JoelPenton.com

# 12. క్రీస్తునందు విశ్వాసముంచుటయే విజయానికి మూలము

## మో ఇసోమ్



"యెహోవా నిన్ను ఆశ్రయించువారిని నీవు విడిచి పెట్టువాడవుకావు కావున నీనామ మెరిగిన వారు నిన్ను నమ్ముకొందురు". –కీర్తనలు 9:10

నాపేరు మో ఇసోమ్. నాకు బాల్యం నుండి ఆటలంటే యిష్టము సాకర్ అనే ఆటలో ప్రావీణ్యత సంపాదించాను. 3 సార్లు గోల్ కీపర్ పదవిలో ఘనతను సాధించాను. 2008లో స్త్రీల ఛాంపియన్‌గా నిలిచి అందరి ప్రశంసలను పొందాను ఈ ఆటలో చెప్పలేనంత ఘనతను పొందుటలో నా జీవిత రహస్యమే మనగా నా నిబ్బరము, ధైర్యము. 2001లో నా దేవుడైన క్రీస్తు ప్రభువును నా రక్షకునిగా స్వీకరించుటతో పాటునాకు దేవునితో అతి సన్నిహిత సహవాసము కల్గియుండుటయే సాకర్ ఆటలో మొదటి 10 మంది స్త్రీల కీడాకారులలో నేనొక స్త్రీ గారాణించాను. నా విశ్వాస జీవితమే నా ప్రగతికి కారణము. అంచెలంచెలుగా దేవునితో కలసి నా ఆట కొనసాగించి విజేతగా నిలిచాను. దేవుడిచ్చే స్ఫూర్తి ఏవ్యక్తి ఈలోకంలో యివ్వలేరని గ్రహించాను. మన సామర్ధ్యముపై దృష్టిని నిలిపి ఆట ఆడితే అపజయము తప్పదుగనుక, క్రీస్తుపై ఆధారపడి దేవుడిచ్చిన తలాంతులను గ్రహించి, ఆయనకు మన జీవితాలను సంపూర్ణంగా సమర్పించి, నీ చిత్తమును జీవితంలో జరిగించు ప్రభువా, అని ప్రార్ధించినపుడు అత్యున్నత శిఖరాలపై నిలుపుతారు. లోకస్తులు ఆవిజయాలను సమీక్షించగా క్రీస్తుపట్ల విశ్వాసము సాక్ష్యమును చెప్పు అవకాశం పొందగలమని నానమ్మిక

"ఏమంచినాలో లేకున్న వేళ నన్నెంతో ప్రేమించెనూ, ప్రేమించినాకై మరణించి యేసు మృతిని ఓడించెను".

www.moisom.com

# రంగుల పువ్వులు జీవిత సత్యాలు

సేకరణ : శ్రీమతి గ్రేస్ విజయ





*In Loving Memory of*

**David Ravi Tsappidi**

# ఆత్మానందం కల్గించే పూలు నేర్పు సత్యాలు

## పూలవాజు - పువ్వుల ప్రత్యేకత



"మదర్స్ డే" అమెరికాలో ప్రత్యేకత గలది. తల్లులను గౌరవించే రీతులెన్నో ఆహ్లాదకరమైనవి. గొప్ప చరిత్ర ఉంది. తల్లులకు మరియు తాము ప్రేమించే వ్యక్తులకు పూలగుత్తి నందించి ఆనందపర్చుట పరిపాటి. యీ పూవులతో దాగిన సౌరభంతో పాటు అవి నేర్పే జీవితసత్యాలను గూర్చి కాలనీ, టామీ, గ్రైయిల్ అనే సృజనాత్మక తలాంతు గల వ్యక్తుల భావాల సంపుటి నిండిన ఆహ్లాదాన్ని పంచుతుంది. థాయిలాండ్‌లో ప్రింటు గావించబడిన పుస్తక పుటల్లో అందాలు తరచి చూడండి.

ఎ) **<u>అది ఒక వేడుక సమయం :</u>** ఒక పెద్దవిందు ఏర్పాటయిన రోజు రావాలంటే కొంత శ్రమించాలి. ప్రేమను చూపుటలో ఒకభాగంగా నిలిచేదే రంగుల పూలగుత్తి. మొదటిగా తోటలో సరియైన పూలు ఎన్నుకోవాలి. పూలమధ్య పచ్చని ఆకులు యిమడ్చాలి. ఏ స్థలంలో ఉంచాలో చూడాలి. సరియైన ఎత్తులోనే నియంత్రించాలి. యీ అమరిక నీకు ప్రియమైన స్నేహితులను గాని, నీకుటుంబీకులకు గాని, నీ తోటి ఉద్యోగులను గానీ, తాజాపూల అందంతో అలరింపజేయుటలో ఆనందముంటుంది. యిదేరీతిగా వివిధరకాల వ్యక్తుల కలయికలో దేవుని స్తుతించి ఆరాధించుటలో కూడా ఆనందము ఉందని గ్రహించాలి. ఒక తోటలో ఏ పూలు కావాలో ఏ మొక్కను ఏ స్థలంలో పెంచాలో తోటిమాలికి సరిగా తెలుస్తుంది.



అది తోటమాలికి ప్రతి మొక్క పట్ల వుండే పూలపై గల మమకారాన్ని సూచిస్తుంది. దేవుని దృష్టిలో మన ఉనికి కుటుంబాల్లో గానీ, సంఘంలో గాని నియంత్రించుటలో ఆయన హస్తక్రియ స్పష్టంగా కనిపిస్తుంది.

ఒక కుటుంబంలో 4వ కుమార్తెగా నిన్ను పుట్టించి, ప్రత్యేక

తలాంతులు, విద్యాభ్యాసమునిస్తే అది దేవుడు నిర్ణయించిన అనుభవంగా అంగీకరించాలి. ***ఫిలిప్పి 1:6 : "మీలో సత్క్రియనారంభించిన వాడు చివరి వరకు కొనసాగిస్తారని నమ్మాలి."***

బి. ***A Choice Location దేవుని ఎన్నికలో నియమించిన స్థానము : నీవు నన్ను కలుగ జేసిన విధము చూడగా భయమును, ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి." అందుకు కృతజ్ఞత ఉందని దావీదు తెల్పాడు.***

ఏ స్థలంలో నిన్ను దేవుడు వుంచారో అక్కడే వికసించాలి. అది పరిపూర్ణంగా సంపూర్ణతలో అందాల్ని విరజిమ్మాలి. నన్నో మూలనే నాటారు. సూర్యకాంతికి దూరంగా వున్నానే" అంటూ మొక్క విసుక్కోదు. ఏ మొక్కకు ఎంత మట్టి కావాలో తోటమాలికి తెలుసు. ఏ వాతావరణం సరిపడుతుందో గమనిస్తాడు. ఒక దేశంలో పెరిగేది క్లిష్టమవుతుంది. ఆపిల్ చెట్లు ఇండియాలో దక్షిణ ప్రాంతంలో అరుదుగా పండుతాయి. జగత్తు పునాది వేయబడక ముందే మనలను గూర్చి దేవుడు ఆలోచించాడని నమ్మాలి. తన తోట అనే సృష్టిలో మనమే ప్రాంతంలో, ఎవరింట్లో జన్మించాలో దేవుడే నిర్ణయించారు కదా! విభిన్న మనస్సులతో తలాంతులతో ఒక కుటుంబంలో ఉంటూ జీవించుట ఆశ్చర్యకరమైన అనుభవమే కదా! ఏ విద్యాభ్యాసం అవసరమో, ఏ కలుపు మొక్కలు వంటి చేదు అనుభవాలను దూరపర్చాలో, ఇలాటి కత్తెర అనే క్రమశిక్షణ ద్వారా చెట్టును కత్తిరించాలో, ఏపుగా చెట్టు ఎదుగుటకు శ్రద్ధ వహించాలో తోటమలైన దేవునికి మొక్కనైన నిన్ను నన్ను పోషించుట తెలుసు. నీ స్థలము



మరొక్కరు తీసుకొని ప్రత్యేకంగా నీ జీవితం పట్ల శ్రద్ధ వహిస్తున్నారని గ్రహించావా? దేవునికి మన ప్రతి ఆలోచన, మనము పలికే ప్రతిమాట, క్రియ గ్రహించు నేర్పు ఉంది. "నీవు బహుగా ఫలించాలని, సమృద్ధిగా ఫలించాలని, ఆరోగ్యంగా ఆనందంగా ఎప్పుడూ సంతోషంగా శాంతితో జీవించాలనే తపన వల్ల నిన్ను సరిచేస్తూ నడిపిస్తూ గాడాంధకారపు లోయల్లో కూడా ఏ భయాలు తాకనీయని రీతిలో

కృపాక్షేమాలనిస్తూ మేపరిగా వేపరిగా నడిపించుట గుర్తించగలవా? తగిన కృతజ్ఞతతో ఆయనను వెంబడిస్తూ జీవితయాత్రను సుఖమయం చేసుకోవలని ప్రయత్నిస్తున్నావా?

"ప్రభూ, నీవు సామాన్యము కాని అద్భుత దేవుడవు. నీవు ఏ స్థితిలో ఎక్కడ నన్ను నాటి సంరక్షిస్తున్నావో, అక్కడ విసుక్కోని రీతిగా జీవించే ధన్యత నిచ్చి వికసించి పుష్పించు కృపనీయండి. ఆమెన్.

సి. *మొక్కనాటుటకైన సిద్ధపాటు : ఎఫె : **3:7-18** **"మీరు దేవుని సంపూర్ణతతో పూర్ణులగునట్లు ప్రేమయందు వేరుపారి స్థిరపడి సమస్త పరిశుద్ధులతో కూడా దాని పొడవు, వెడల్పు, లోతు ఎత్తు, ఎంతో గ్రహించుటకును జ్ఞాపకమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలుసుకొనుటకు శక్తిగల వారు కావలెనని ప్రార్థించుచున్నాను. ఒక మొక్క చక్కగా పెరగాలంటే బలమైన ఎరువు కావాలి. ఆ మొక్క వ్రేళ్ళన్నీ నీటిని స్వీకరించి లోతుగ నిలచి మొక్కను జీవింపచేయాలి. కలుపు మొక్కలకు దూరంగా, రాతినేల కానిదిగా ఉండాలి.***

మత్తయి 13 : 1-3, మార్కు 4:1-12, లూకా 8:4-8: విత్తువా, ఉపమానంలో నేలలో రకాలున్నాయి. ముళ్ళున్న స్థలము, రాతినేల, సరియైనవి కావు. విత్తనాలు విత్తిననూ ఫలితముండదు. దేవుని వాక్యం మన హృదయమనే నేలపై ఏ స్థితిలో ఫలిస్తూ నిలుస్తుందో తెలియజెప్పారు. మంచి సుతిమెత్తని నేలపై పడిన విత్తనమే ఏపుగా ఫలించగలదు. నీ జీవితంలో సరిగా ఫలించే స్థితి లేనందు వల్ల, నిన్ను ఆటంకపర్చే, నీ శాంతిని ఆనందాన్ని దొంగిలించే అనుభవాలున్నాయా ఆలోచించగలవా? ఏ దురాలోచనలు దుష్టక్రియలు నిన్ను ఆనంద జీవితానికి ఆటంకాలనిస్తున్నాయెా గ్రహించి ఆ కలుపుమొక్కల్ని తొలగించుకో. క్రీస్తు జీవ జలాల్ని నీకందించి, రాతినేలను సాగుచేసి, రాళ్ళను ఏరిపారవేసి, కలుపుమొక్కల్ని పీకేసి, మొక్కను సరిగ్గా పెంచినట్లు, నీలో గొప్ప అనుభవం



రావాలని క్రీస్తు సిలువలో ప్రాణం పెట్టిన ప్రేమను తలంచుకో. నూతనంగా



తాజాగా అనుదినము క్రీస్తు వాత్సల్యము నూతనంగా పుద్తుందని గ్రహించు. "ప్రభువైన క్రీస్తూ, నీ పరిశుద్ధమైన పరిచర్య నాపట్ల జరిగించండి. జీవజలాల నీటలో నన్ను ముంచి నాలో రాళ్ళను కలుపుమొక్కలనే చెదును తొలగించి మంచి మొక్కగా పుష్పించే ధన్యతనిచ్చి నా మొక్క పుష్పించిన పుష్పాల్ని లోకం చూచి ఆనందించే కృపలో నా క్రియలు సత్ఫలితాలనిచ్చు ధన్యతనియ్యండి. నీవే మంచి కుమ్మరివి. నేను, నీ చేతిలో మట్టిని, గనుక కరిగించి, విరిగించి, రూపొనరించి, నిండించి, నీవుపయోగించే పొంగిపొరలే పాత్రగా మలచండి." ఆమెన్.

డి. **నిలకడగా నిలిచి పుష్పించుట :** హెబ్రీ 10 : 23-24 "వాగ్దానము చేసినవాడు నమ్మదగిన వాడు గనుక మన నిరీక్షణ విషయమై మన ఎన్నుకొనినది నిశ్చలముగా పట్టుకొందము."

తోటమాలి తోటను పెంచు సమయంలో ఎవరూ గుర్తించలేరు. ఆ తోటలో మొక్కలు అందమైన పూలనందించగా చూచి ఆనందిస్తారు. ఆ మొక్కలు ఎంత ఎత్తులో పెరగాలో, క్రిందికి వాలిపోతున్నాయేమో సూర్యరశ్మి సరిపోతుందా? సీతాకోకచిలుకలు, తేనెటీగలు ఆకర్షించే స్థలంలో నున్నాయా, యివన్నీ ఆలోచిస్తారని నీవు గ్రహించావా?

నీవు ఎంచుకున్న స్నేహితులు ఎట్టివారో, నీవు ఫలించడానికి సహకరిస్తున్నారా? నీ మంచి స్నేహితులతో నీ అభివృద్ధిని పెంచురీతిగా నీకు అనుమతిస్తున్నారా? నీ పెరుగుదలకు అభివృద్ధికి నిన్ను ఆటంకపర్చే స్నేహితులున్నారా? నీకు మంచి సహకారాన్నిస్తూ, ప్రోత్సహిస్తూ, ఆహ్లాదాన్నిస్తూ, నీవు చెప్పుకొనే గోడంతా ఓర్పుగా వింటూ, నిన్ను సంరక్షిస్తూ, ప్రేమిస్తున్నారా లేదా చెడు ప్రభావాన్ని కల్గించి, ఆత్మీయంగా రోగాల్నందించి అభివృద్ధి ఆపివేసే ఆటంకాల్ని కల్గించి బాధిస్తున్నారా? హెబ్రీ ***10:24 :*** ప్రేమ



***చూపుటకు సత్కార్యము చేయుటకు ఒకరికొకరు పురికొల్పుకోవలెనని" ఆలోచించాలని పౌలు నేర్పించుచున్నారు.***

"ప్రభువైన యేసూ, నేను నా స్నేహితులకు ప్రోత్సాహాన్ని, ఆనందాన్ని పంచు వ్యక్తిగా మార్చండి." ఆమెన్.

ఇ. ***సున్నితంగా పెంచుట : మత్తయి 6:33-34 : "మీరు ఆయన రాజ్యాన్ని నీతికి వెదకండి. అప్పుడన్నియు మీకనుగ్రహింపబడును. రేపటిని గూర్చి చింతింపకుడి. ఏనాటి కీడు ఆనాటికి చాలును."***

తోటమాలి ఎండవేళల్లో తన మొక్కల్ని ఎట్లు సంరక్షించాలో ఎరిగినవాడై జాగ్రత్తలు తీసుకోగలడు. తనకు ఏ మొక్కకు ఎట్టి ఎరువు కావాలో, ఎంత నీరు కావాలో తెలుసు.

వ్రేళ్లు లోతుగా పాతుకున్నాయా లేదా? గుల్లగా వేళ్ళుండి పక్కనే కలుపు మొక్క దాని బలాన్ని గుంజుకుంటూ ఆ మొక్కను బలహీనపరుస్తుందని గమనిస్తూ మెల్లగా కలుపుమొక్కను పెరికివేసి అతిశ్రద్ధతో ఎరుపువేసి నీరుపెట్టి బలంగా ఏపుగా పెరిగే పరిస్థితి కలిగిస్తాడు. నిరుత్సాహాలు, స్నేహితుల చెడు సలహాలు, సహవాసం నిన్ను ఆత్మీయంగా కృంగదీస్తే దేవుడు గమనించి, చీడపురుగుల్ని నశింపజేసిన తోటమాలివలె నీవు ఎదుర్కొనే శ్రమలు నిన్ను బెదిరించే సమయాల్లో, నీ శాంతిని దొంగిలించే వేళల్లో, నీకు కావలసిన ఆత్మీయ సంపదను ఏదోరీతిగా నీకందించునట్లు ప్రయాసపడుట నీవెరుగుదువా?



నీలో అట్టి గుర్తింపునిచ్చి నీ బలహీనతలు సుళువుగా చిక్కులు పెట్టు పాపాలు గ్రహించి వాటిని ఒప్పుకొని వాక్యపు వెలుగులో వినయంతో విశ్వాసంతో సరిచేసుకొని నీ విశ్వాసం వికసింప జేయుటకు ప్రయత్నిస్తారు. తెలుసుకో. తండ్రీ, నీ సూర్యకాంతి నాపై ప్రసరింపజేయండి. నీ ప్రేమలో నేను ఫలించి తరించు కృపనీయండి." ఆమెన్.

ఎఫ్. **క్రీస్తు ప్రేమను నోటితో ఒప్పుకొనుట :** ఎఫె : 4 : 7-12 : వివిధ కృపావరాల నిచ్చారు. తాజాగా వాజులో అమర్చిన అందమైన పూలు నవ్వలేవు గానీ మౌనంగా మాట్లాడగలవు. హృదయాన్ని స్పర్శిస్తాయి. ప్రేమను వ్యక్తం చేస్తాయి. ప్రేమికుల పువ్వులందించి ప్రేమ వ్యక్తము చేయుట పరిపాటి. ఆస్పత్రిలో రోగులకు పూవులందించుట పుట్టిన రోజుల్లో అభిమానంతో పూలనిచ్చుట వాడుకయే. ఆపూవులను వికసింపజేయుటకు ఆ తోటమాలి శ్రమను గూర్చి ఎన్నడైనా ఆలోచిస్తున్నామా? పూలు పుష్పింపజేసే తోటమాలి తన పంటను యితరులతో పంచుకుంటున్నారు. వింత అందాల్ని ఆనందాన్ని తనవారికి వెదజల్లుతున్నారు. వికసింపజేస్తున్నారు. కూరగాయలు పండించే తోటమాలి ఆహారాన్ని ఆరోగ్యాన్ని యితరులకు అందించే ప్రేమగలవాడై యుంటాడు. అట్లే మనపట్ల అపార ప్రేమతో తోటమాలి వలె, దేవుడు శ్రమించగలడని గ్రహించామా? తన కృషితో సుందరమైన చేతిపని ద్వారా ఫలితాన్ని నీ ద్వారా యితరులు ఆనందపడాలని కోరుకుంటున్నారు. కొన్నిసార్లు కొమ్మల్ని కత్తిరిస్తూ, స్థలం మార్పు చేస్తూ సమృద్ధిగా ఫలించి యితరులకు నీ ద్వారా ఆహ్లాదాన్నివ్వాలని కృషి చేయుట గుర్తించు. ఎడతెగక నీరు పెడ్తూ, అణిచిపెట్టే కలుపు ఏరేస్తున్న చెట్లు నిన్ను బాధించు వారి బారి నుండి తప్పిస్తూ సంరక్షించుట ఎరుగుదువా? అంతేకాదు. ఆయన చూపే ప్రేమను నీవు సరిగా గుర్తించాలని తపిస్తున్నట్లు గ్రహించావా? నిస్సీస్థితిలో నిల్పుటకు దేవునికి ఒక ప్రత్యేక ఉద్దేశ్యముంది. వాజులోని పూలు ఆనందాన్ని పంచే పని కల్గియున్నట్లుగా, నీ ఉనికి ద్వారా నీ ప్రేమ ద్వారా, నీ క్రియలు, మాటలు, నీ సంపూర్ణ



జీవిత విధానం ద్వారా క్రీస్తుప్రేమను యితరులకందించాలని యితరుల హృదయాలను రంజిల్లునట్లు కృప చూపాలని ఆశిస్తున్నారు. కొన్నిసార్లు నీ మాటలు కాదు. నీవు జీవించే జీవితమే యితరులలో ప్రభావాన్ని తేగలదు. "ప్రభూ, నీవు కోరినట్లు జీవించే ధన్యత నీయండి." ఆమెన్.

జి. **కృతజ్ఞతాభావంగల తోటలో :** సామెత 17:17, గలతి 5:13 – స్నేహితులనే పూలగుత్తి. స్నేహితుడు అన్ని సమయాల్లో ప్రేమిస్తాడు. ప్రేమ కల్గిన వారై ఒకరికొకరు దాసులై యుండుడి."

ఒక పూలవాజులో విభిన్నపూల అందాలున్నట్లు నీకున్న స్నేహితుల విభిన్న మనస్తత్వాలు, వారికున్న తలాంతులు వారి అందాలు విభిన్నంగానే వున్నప్పటికీ అవన్నీ కలసి ఒకే అందాల్ని అందిస్తాయి. ప్రతి స్నేహితుడు యిచ్చే ఆనందం వినూత్నమైనదే. అట్టి ప్రేమనందించే దేవుడు అభినందనీయుడే. గులాబీ : గులాబీ అందాన్ని గమనించావా? అది మొగ్గగానున్నపుడు గమనిస్తే వాటి రేకులన్నీ అతుక్కొని బంధంతో నిలిచియుంటాయి. క్రమంగా విచ్చుకొనిత దొంతరలుగా పూరేకులు విడిగా కల్పిస్తాయి. దానికొక కేంద్రస్థానముండి దాని చుట్టురేకులన్నీ గుండ్రంగా అందంగా అమరిపోతాయి. కొన్నిసార్లు మొగ్గగా న్నున పూవులో కేంద్రాన్ని గుర్తించని రీతిగా నీకు అర్ధంగాని మనస్సుగా నీ స్నేహితులున్నారా? కొంతకాలానికి వికసించిన పూవు వలె దాని కేంద్రము వునికి, చుట్టూ రేకుల అందాన్ని స్పష్టంగా చూడగల్గినట్లుగా నీవు సరిగా గ్రహించగలవు.



**లిల్లీ : ఎన్నడైనా తెల్లని అందమైన లిల్లీ పూవును గమనించావా? లోయలో అందాలన్నీ అందించే లిల్లీ పూవు, కష్టాలలో నిలిచే అను భావాన్ని సూచిస్తుంది.**

రోమా : 5 : 3-5 : శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను

కల్గిస్తుంది. శ్రమలో అతిశయించాలి అని నేర్పుతుంది. లిల్లీ పుష్పం మనకు నేర్పిస్తుంది. నీలిరంగులో నున్న మర్చిపోవద్దు అనే పూవుల్ని చూచావా? ఎవరైనా మనలో ఉండి దూరంగా జీవించడానికి వెళ్లిపోవునపుడు గుడ్‌బై చెప్పునట్లు యీ పూలు జ్ఞాపకం చేస్తాయి. కొన్నిసార్లు ప్రియమైన వారికి శాశ్వతంగా దూరమయిపోతాము. ఆయన చేసిన ఉపకారములనెన్నడో మర్చిపోగానే సత్యాన్ని యీ పూలు బోధిస్తాయి. ప్రభూ, గులాబీ, లిల్లీ, నీలిరంగు పూలు వంటి స్నేహితులను నాకిచ్చినందుకై వందనాలు." ఆమెన్.



హెచ్. ***మంచి ఉపకారాలనందించే పూలగుత్తి :*** నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము. కీర్తనలు : 103 : 1-2 ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము." ఒకరోజు తోటలో వివిధ రంగులతోనున్న అందమైన గులాబీలను దర్శించగా ఉషోదయంతో మారాయి. బిందువుల స్పర్శతో సువాసనలనందించే గులాబీల ఉనికి దేవుని మెల్లని స్వరాన్ని వినిపింపజేస్తుందని భక్తులు తెల్పారు. ఒక్కొక్క రంగుతోనున్న గులాబీపూవు ఒక్కొక్క ప్రత్యేక ఉపకారాన్ని వివరిస్తుంది. ఆత్మ ఫలాలన్నీ కలబోసి ఎంతో ఫలితాన్ని అందించిన రీతిగా మన సమాజంలో నున్న సోదరీ సహోదరుల సాహచర్యం వింత అనుభూతుల్ని ఆనందాన్నందిస్తాయి.

ఐ. ***ఎర్రగులాబీ :*** యిది ప్రేమను కనపరుస్తుంది. ఆత్మఫలాలలో ప్రప్రథమమైనది ప్రేమే. ఆత్మీయ జీవితాన్ని పెంచే అనేక సంఘ కాపరులు నమ్మకమైన ప్రేమను, సేవను కనపర్చి ఆశీర్వాదాన్నందిస్తారు. ప్రతివారం క్రమం తప్పక అందించే బోధలో క్రీస్తు రక్తము ఎట్టిదైనా మన పాపాలన్ని పరిహరిస్తుందనియు అవధులు లేని ప్రేమత్యాగం మన ప్రతి మలినాల్ని తొలగించేదని తెలియపరుస్తుంది.

జె. **గులాబిరంగులోనున్న గులాబి :** గులాబిరంగు కృపను వింత సోయగాన్ని తెలియజేస్తుంది. నీపట్ల దయతోను, మన్ననతోను మర్యాదనిస్తూ ఆప్యాయత చూపే నీ సన్నిహిత స్నేహితులను సూచిస్తుంది. వీళ్ళంతా నిన్ను ఆశీర్వదిస్తూ ప్రోత్సహిస్తూ నీ వ్యక్తిత్వానికి రూపమిస్తారు. ఆదరంగా ఆహ్వానించే మనస్సుతో ప్రేమిస్తారని పింక్ గులాబీలు తెల్పుతాయి.



కె. ***తెల్లని గులాబీలు :*** పవిత్రతను, గౌరవాన్ని సూచించేవిగా నిలుస్తాయి. "నేను దేశమును పాడు చేయకుండునట్లు, ప్రాకారమును దిట్టపరుచుటకు బద్ధలైన సందులలో నిలుచుటకు తగిన వారికై వెదకినట్లు వ్రాయబడింది. అలా వెదికితే దొరికే విజ్ఞాపనా ప్రార్ధనలు చేయువారే తెల్లగులాబీలు వారి ప్రార్ధనలు. లోతైన ఆత్మీయత గలవి. అవి నమ్మకాలతో వినయంతో మన అవసరాలను ప్రభువు చెంత నుంచి ప్రార్ధనా సహకారాన్నందిస్తారు.

యల్. *నారింజరంగులోనున్న గులాబీలు (ఆరంజ్ రోజెస్) :* యీ గులాబీల ఉనికి ఆసక్తిని అందించేవిగా వుంటాయి. సంఘంలోనున్న యవ్వనస్తులను, పిన్నలను ఆప్యాయంగా చేర్చుకొని, వారికై క్రీస్తు శ్రమపట్ల తపనకు ఆసక్తిని పెంచేవారిని సూచించేవి. యీ నారింజరంగు గులాబీలే. వీరు సువార్త ప్రకటన పట్ల ఆతృత కల్గి క్రీస్తును సేవిస్తారు. "ప్రభువైన యేసూ, నా సంఘంలో వివిధ రంగాల్లో సేవించే వ్యక్తులను బట్టి నీకు కృతజ్ఞతలు వారు మాకు ఎంతగానో ఆశీర్వాదకరంగా నున్నారు. వారిని బట్టి ఎంతగానో స్తుతిస్తూ నిన్ను ఘనపరుస్తున్నాను. ఆమెన్.

ఎమ్. ***స్తుతి అనే పూలగుత్తి :*** సైన్యముల కధిపతియగు యెహోవా నీ నివాసములు ఎంత రమ్యములు!

దేవుడు తన హస్తాలతో సృజనాత్మకంగా నున్న సృష్టిలో అందమైన పువ్వుల పట్ల తీసుకున్న ప్రత్యేక అందాలకై స్తుతించి కృతజ్ఞత తెల్పుచున్నామా? అదే

మన ఆరాధనకు యోగ్యమైన వనరులు. ఒక్కసారిగా ఆలోచిస్తే యీ కృతజ్ఞత, దేవుని ఆరాధించుటకు ఆలంబనమవుతుంది.

ప్రముఖ కళాకారులకు, సంగీత ప్రియులకు వాళ్ల వూపిరిలోనే సౌందర్యాన్ని ఆస్వాదించగలరు. యీ సౌందర్యాలన్నీ బయటపడిన తర్వాత మన తోటివారు గుర్తించి ప్రత్యేకంగా స్తుతించుటకు ప్రోత్సహించబడతారు. 2 కొరింథి 2 : 14 క్రీస్తును గూర్చిన జ్ఞానము యొక్క సువాసన కనపరచును. ఆయన యందు మమ్మును ఎల్లప్పుడు విజయోత్సాహముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము.

దేవుని గూర్చిన జ్ఞానం యింపైన సువాసనగ అన్ని ప్రాంతాలకు విస్తరించగలదు. అందుకే గొప్ప రచయితలు, కళాకారుల రచనలు శిల్పాలు పటాలు, బైబిలులోని ప్రముఖుల చరిత్రలు, పటాలు వ్యాఖ్యానాలన్నీ గ్రంథాలయాలు, మ్యూజియాలు నిండిపోయి వుంటాయి. వేదికలపై సంగీతగానాలు చేసే గాయకులు కోకొల్లలు.

సృష్టి అంతా దేవుని స్తుతిస్తుంది. భూమి, ఆకాశము దేవుని మహిమ మౌనంగా చాటుతుంది. సముద్రమా, అగాధ జలములారా అందరూ స్తుతించాలి అని దావీదు పల్కాడు. యివన్నీ మన హృదయాలను స్పందించి సృష్టిని తిలకిస్తూ సృష్టికర్తని ఆరాధించే ధన్యతనిస్తాయి. సృష్టి అందాలు మన దేవుని ముందర సాష్టాంగపడి స్తుతించు భాగ్యం కల్గిస్తాయి. ప్రభువా, మా జీవిత గమనంలో నీవు సృష్టిలో దాచిన నిధివంటి సౌందర్యాలన్నీ మాకు ప్రత్యేక బహుమతిగా అందించినందుకై నిండు కృతజ్ఞతలు. అవి మాకు వినోదాన్నిస్తాయి. నీవందించే సృష్టిలో సృజనాత్మక అందాల పట్ల సరియైన అవగాహన కల్గించండి. మా మనోభావాలకు మాటలివ్వండి. మా నోటితో యితరులకు తెల్పిన వివరాలను బట్టి మాతో పాటు వాటి విలువలను గ్రహించి ఆనందించే ధన్యతనివ్వండి. ఆమెన్.

**ఎన్. అపురూపమైన అమూల్య జ్ఞాపకాలు నిచ్చేదే పూలగుత్తి.**

**యెషయా:** గడ్డి ఎండిపోవును. దాని పువ్వు వాడిపోవును. మన దేవుని వాక్యము నిత్యము నిలుచును.

పూలగుత్తులు మదర్స్‌డే సందర్భంలో ప్రత్యేకత సంతరించుకుంటాయి. ప్రతివ్యక్తి పువ్వుల గుత్తి వాడుటలో జ్ఞాపకాలు కల్గి ఉంటారు. పెండ్లి కుమార్తె చేతిలో పట్టుకొనే పూలగుత్తిలో అందమైన పూలుంటాయి. వాలంటైన్ రోజు ప్రేమికులు ఒకరికొకరు పూలు అందించుకొని ప్రేమ కనపర్చగలరు. క్రొత్త సంవత్సరం రోజు పూలగుత్తిలు మార్చుకొనుట అందరి అలవాటు. క్రొత్తగా పెండ్లయిన వధూవరుల ప్రేమ సంకేతాలు పుష్పగుచ్ఛాలే. ఆస్పత్రిలో రోగులను దర్శించే సమయాల్లో గెట్ వెల్‌సూన్, త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాననే మాటతో పాటు పూలుంటాయి. సాధారణంగా సమాధిపై పూలుంచి ప్రేమను వ్యక్తం చేస్తారు. సమాధిపెట్టెపై లోపల పూలుంచుతారు. దేవుడు నేర్పించే పాఠాలన్నీ చాలా విలువైనవి. సాధారణంగా గడ్డి వాడిపోతుంది. పూలరేకులు వాడిపోతాయి. ఈ భూమిపై కొద్దిరోజులే జీవిస్తాము. మన జీవితాలను దేవుడు స్పర్శించినచో ప్రతి అనుభవంలో దేవుడు మనకు మనోబలాన్నిచ్చి, ఆదరించి దేవుని సజీవవాక్యం మనలను సంరక్షిస్తారు. ప్రభువా, అనుదినం క్షణం నీ సన్నిధి నాతో రావాలి. నాతో నిలచియుండి బాధలు అధికమైనపుడు, నిరాశతో కృంగినపుడు నీ ఉనికిని భరించే కృపనీయండి. నా బలహీనతలు క్షమించండి. నీ చిత్తస్వరూపంలోకి నన్ను మలచండి. ప్రతి అనుదినానుభవాల్లో నా దివ్య వాక్యభావాలన్నీ నా గుండెలో పదిలపర్చండి. ఆమెన్.



ఒ. **మనల్ని సంరక్షించే పూలగుత్తి :** మత్త : 6 : 28 యేసు మీరు ఎందుకు చింతిస్తున్నారు? లిల్లీ అనే అమ్మాయికి డాన్సు సమయంలో పువ్వులు సమకూర్చుకున్నారు గానీ ధరించే బట్టలు క్రొత్తవి కోనే సొమ్ములేని పేదవారు. దేవుడే చూచుకుంటాడని తల్లీబిడ్డ ప్రార్థించుకున్నారు. అద్దం ముందు చాలాసార్లు డాన్సు ప్రాక్టీసు చేసుకొంది. అమ్మా, నా స్నేహితురాలు డ్రెస్సును సైజు చేసుకొని కట్టుకుంటే నాకు సరిపోతుంది. అని ఆ డ్రస్సు సర్దుకొని అందంగా డాన్సు చేయగా అందరూ మెచ్చుకొన్నారు. వారు దేవుని స్తుతించారు. దేవుడు పువ్వులను

ద్రస్సును సమకూర్చినందుకు స్తుతించారు. ప్రభువా, అన్ని చింతలు బాపి సేదదీర్చు నీకే స్తుతి. ఆమెన్.

పి. **శాంతినిచ్చే పూలగుత్తి. క్షమనిచ్చే పూలగుత్తి. రోమా 18 : 13 :** మీరు పరిశుద్ధాత్మను పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారై విశ్వాసం ద్వారా సమస్త ఆనందంలో, సమాధానంలో ప్రభువు మనలను నింపుతారని పౌలు తెల్పారు.



పూలగుత్తిలో పచ్చని ఆకులు అమర్చినట్లు మన ఆనందానికి యిహలోకంలో సుఖాలు, ఆనందాలు కూడ సమకూర్చి, మనపట్ల ప్రత్యేక శ్రద్ధ కల్గి వుండి దేవుని స్తుతించుట మన ఆశయము. మన నేతృత్వంలో స్థిరపడుటకు అందమైనగుత్తిలో పచ్చని అలంకరణనే ఆత్మల అందాలను యిమిడ్చిపెడ్తారు. యీ అందాలు పొందాలంటే మనలో క్షమ అనే లక్షణముండాలి. ఒక వింతైన పచ్చని ఆకులు ఔషధంగా పనిచేస్తాయి. యారో అంటారు. అది రక్తప్రవాహాన్ని అరికడ్తుంది. క్షమాగుణం కూడా కృంగుదలను, పగ, ద్వేషాన్ని అరికట్టగలదు.

పగ, ద్వేషం మానవులకు సహజంగా ప్రవర్తించే లక్షణము, ఇష్టపడే గుణం. యేసు మనల్ని క్షమించమని కోరుచున్నారు. క్షమించాలని క్రీస్తు నేర్పిన పరలోక ప్రార్థనలు ప్రస్తావించారు. అదంత సులభమైన ప్రక్రియ కాదు. విడాకులు, అబద్ధాలు, ద్రోహం చేయడం, యితరుల్ని బాధించడం యివన్నీ అతి క్లిష్టమైన అనుభవాలలో క్షమ యిప్పించడమే సకారణాలు.

క్రీస్తు సిలువలో క్షమ నేర్పారు. బాధలో, రక్తం కారే వేళలో మరణ సమయంలో వీరేమి చేస్తున్నారో వీరికి తెలీదు. క్షమించమని దేవుని మాట క్రీస్తు గొప్ప మనస్సుకు గుర్తు.

క్యు. **దేవుని మహిమను మనోహరంగా ప్రదర్శించే మహిమ పూలగుత్తి.** యెష : 64:8 : కుమ్మరి దేవుడే. మనం ఆయన చేతిలో మట్టివంటి వారము. దేవుని ప్రత్యేక అమరికలో పూలగుత్తి వాజులో అమర్చిన పూలకంటే ఉన్నతమైన ఉద్దేశము మన పట్ల కల్గియున్నారు.

దేవుని మహిమను కనపర్చే చిన్న చిన్న పనుల ద్వారా యితరులు క్రీస్తు వైపుకు ఆకర్షింపబడుటకై ప్రభువు పిలుస్తున్నారు. క్షమించుట ద్వారా గొప్ప శాంతి లభిస్తుంది. క్రీస్తు మా పాపాలు క్షమించుట అనేది పరిపూర్ణమైన నిర్మలమైన ప్రేమగల బహుమానమే. పాపభారం తొలగించగల్గేది ఆయన కృపను దయను పొందేది మనలో అనంత శాంతినిచ్చేది కేవలము ఆయన క్షమయే. పూలగుత్తిలో అమర్చిన ఔషధ విలువలున్న పచ్చని ఆకులు అందమైన పూలను తాకి వింత శోభనిచ్చినట్లు మనలోనున్న సుందరమైన సుగుణాలతోపాటు క్షమాపణ అనే యారో ఆకులు తాకిన గుత్తితో అందంగా అమర్చిన క్రీస్తు కళాత్మక సృజనాత్మక సమర్థతల ప్రశంసనీయాలు. ప్రభూ, నీ వందించు క్షమ, ప్రశాంతత గలది, లోతైనది, హృదయాన్ని ఆనందంతో పులకింపజేసేది. అందుకై నీ సిలువ చెంతకు నన్ను చేర్చు. ఆమెన్.

ఆర్. **ఓర్పు అనే పూలగుత్తి : యాకోబు 8 : 7 :** ప్రభువచ్చు పర్యంతము ఓర్పుతో నిరీక్షించాలని పౌలు తెల్పారు.

తీరిగ్గా కూర్చుని, కనిపెట్టి ప్రశాంతంగా దేవుడిచ్చే జవాబుకై ఎదురుచూడాలి. చెల్లించవలసిన బిల్లులున్నాయా? ఆరోగ్యం గురించి కనిపెట్టాలా? క్రీస్తు నవ్వుల గుత్తిలో ఐరిష్ ఆకులు పూలగుత్తితో మిళితం చేస్తారు. అవి చాల పొడుగ్గా ఉండే ఆకులు, దాని వ్రేళ్ళు, ఆకులు కోసే కొలదీ క్రొత్తగా మరెన్నో ఆకులు నిచ్చి ఫలిస్తుంది, ఎదుగుతుంది. మౌనంగా అధికఫలితాలనిచ్చే యీ ఆకులవలె మనలో కనిపెట్టే సుగుణాన్ని క్రీస్తు అలవర్చగలరు. ప్రతిదినం మన పట్ల ఓర్పుతో నిరీక్షిస్తూనే ఉన్నారు. పదే పదే పాపాలు చేస్తూనే ఉన్నాము.



**తిమోతి 1 : 16 :** క్రీస్తు తన పూర్ణమైన దీర్ఘశాంతమును ప్రధానపాపినైన నాయందు కనపరుచునట్లు నేను కనికరింపబడితినని పౌలు భక్తుడే

ఒప్పుకోగలిగాడు. అవధులు లేని దీర్ఘశాంతాన్ని కనపరుస్తూ వెదకువారికి దొరికేరీతిగా కనిపెడ్తున్నారు. ఎన్ని బంధాలు విచ్ఛిణ్ణమగుటకు కారణం ఓర్పులోపంవలననే దేవుడు తనకాలంలో తన పద్ధతిలో సమస్యలు సాధించుటలో నేర్పుగలవాడు. గానీ మనము కోరిన సమయంలో జవాబురానపుడు ఓర్పు నశించి అసహనముతో నుండగా ఓర్పుతోమనకు విలువైన పాఠాలు నేర్పిస్తారు. దేవుడు ఆయన మహిమ కొరకు, మన మంచి కొరకే కొన్ని ఆలస్యాలు అనుమతిస్తారు.

యస్. **ఐరిష్ ఆకులు వలె మనలో ఓర్పును చేర్చి వింత అందాలతో పూలగుత్తిని అమర్చగలరు.** ఓర్పు కల్గియుండుటకు ప్రత్యేక కారణాలు తెలియజేస్తారు. నిత్య రాజ్యవారసుల్ని చేయుటకు రోజులు, నెలలు, సంవత్సరాలు లేదా ఎంతోకాలము, నమ్మకంతో నిరీక్షించు ఓర్పును మెల్లగా నేర్పిస్తారు. ప్రభువైన



రక్షకా, మీరు ఓర్పు కల్గియుండాలని నేర్పించుటకు ఎన్నో లక్షణాలను నాకిచ్చారు. నాకు నీ ఆనందాన్ని పట్టుదలతో కనిపెట్టు సుగుణాన్ని, నీపై దృఢ నమ్మకాన్ని కల్గించండి. నేను జీవితంలో ఎదుర్కొనే అనేక సవాళ్ళను సమర్ధతతో సమర్ధించుకొనే ప్రజ్ఞను నాలో ఓర్పు ద్వారా ప్రదర్శించు ధన్యతనీయండి. ఆమెన్.

టి. **ఆనందమిచ్చే పూలగుత్తి : రోమా 15 : 13** విశ్వాసం ద్వారా సమస్తానందంతో, సమాధానంతో నింపుగాక. "పామ్ ఫ్రాండ్స్" అనే ఆకులు క్రీస్తు యెరూషలేము ప్రవేశాన్ని జ్ఞాపకం చేస్తాయి. పూలగుత్తిని నిటారుగా బలంగా నింపుటకు

యీ పచ్చని కొమ్మ సహకరిస్తుంది. మన సంతోషం నిలకడగా బలంగా నిలుపుటకు క్రీస్తు బలంగా నిలుస్తారు. ఆ బలమైన కొమ్మవలె క్రీస్తు ప్రేమతో సత్సంబంధాలు మనకు ఆత్మీయ శక్తినిస్తాయి. పాపభయాల్ని పారద్రోలి, అవమానల్ని దూరపర్చి ప్రతి దినము ధైర్యంగ జీవించే ధన్యతిస్తారు. మరలా చెపుతాను. ఆనందించండి అని పౌలు అన్నట్లు దేవుని సాన్నిహిత్యమెల్లపుడూ ఆనందమే నిత్యానందమే. పెల్లుబికే ఉత్సాహము ఆనందం మనలో ఉప్పొంగుతుంది. మనలో నున్న ఆనందంను, తలాంతులను అందుకొన్న బహుమానాలన గూర్చి యితరులతో పంచుకోగలము. మనలో గల ఆనందాన్ని దాచుకోలేముగా. ప్రదర్శించగల్గునట్లు నిలువున నిలిచిన పచ్చని కొమ్మ సహకరిస్తుంది. క్రీస్తు మనలో నిలిచి, జీవితంలో ఎదుర్కొనే బాధల్ని మరచి ప్రతి అడుగులో ఆనందం విరజిమ్మే అనుభవాలు నిలుపుతారు. ఏ సమస్యలైనా నిజమైన ఆనందాన్ని హరింపజేయలేవు. ఈ ఆనందం నిత్యత్వం చేరుటకు నిరీక్షణనిస్తుంది. ప్రభువా, సంతోషమనే పామ్ కొమ్మను విశ్వాసమనే నీటిలో ముంచి నీ హృదయాన్ని నింపుకో. నా హృదయం హోసన్నా అని గొంతెత్తి పాడనీ ప్రభూ.



యు. <u>**ప్రేమ అనే పూలగుత్తి : యోహాను : 14:19 :**</u> క్రీస్తే మొదట మనలను ప్రేమించెను. గనుక మనము ప్రేమించుచున్నాము. తోటలో ఐవీ అనే మెలికలు తిరిగిన అందమైన పచ్చ తీగలు. పూలగుత్తికి వింత అందాలనందిస్తాయి. సుతిమెత్తని ఐవీ ఆకువలె క్రీస్తు ప్రేమ పూలగుత్తిని తాకినట్లు తాకుతుంది. నిత్యత్వమిచ్చే దేవుని ప్రేమ మన మధ్య నిరంతరముంటుంది. బైబిలులో క్రీస్తే ప్రేమని తెల్పుతుంది. మంచికి ప్రేమకు మరోపేరు క్రీస్తే. పరిపూర్ణ ప్రేమతో మన మధ్య నివసించి ప్రాణం పెట్టి ప్రేమ నందించారు. అయోగ్యులమైన మనల్ని ప్రేమించే అపురూప ప్రేమమయుడు క్రీస్తే. క్రీస్తు ప్రేమ మనల్ని తాకుతుంది. అది మననుండి యతరులకు

ప్రవహిస్తుంది. అవి ప్రతి వ్యక్తిని ప్రభావితం చేస్తుంది. నిన్ను దేవుడు అమర్చే పూలవాజుగా ఊహించుకో. దానిలో ఆయన ప్రేమంతా నింపాడని గ్రహించు. పరమ కుమ్మరి చేతిలో తయారైన వాజువు నీవైతే, అవసరము మేరకు తగిన పరిమాణంతో సుందరమైన ఆకృతి అందాలతో రూపొందించే దేవుని ప్రేమ అభినందనీయాలు.

దేవుని ఆశీర్వాదాలన్నీ అందించే పూలవాజుగా నున్నామా? మన జీవితాలు శాశ్వతమైన ప్రత్యేకత సంతరించుకోవాలి. ఎందుకంటే మన తదనంతరము మన తర్వాత తరం మంచిని అనుకరించాలి. నీవు చూపించే ప్రేమ, నీవింతైన సుగుణాల ప్రభావాన్ని నీతో పనిచేయువారు స్నేహితులు ప్రభావితమవుతారు. నీవు చూపిన క్షమా స్వభావము నీ పట్ల దేవుని వాత్సల్యాన్ని గూర్చి సాక్ష్యమిచ్చే తీరు నీలో క్రీస్తు ప్రేమను కనుగొనగలరు. యీ రీతి అనుభవాల్లో దేవుని మహిమ పర్చుట అయితే. పరమ కుమ్మరియైన ప్రభువు నిన్ను గూర్చి ఆనందిస్తారు. ప్రభువైన క్రీస్తూ, నీ సౌందర్యాన్ని ప్రేమను నా జీవితం ద్వారా ప్రతిబింబించే రీతిగ నా జీవితం నీకు మహిమను, నాకానందాన్ని కల్గించే రీతిగా తీర్చిదిద్దండి. ఆమెన్.

వి. **జీవ జలాలకు నిలయమైన పూలగుత్తి.** యోహాను 7 : 32 : దాహము గొన్నవారిని క్రీస్తు జీవ జలాలనిచ్చుటకై ఆహ్వానిస్తున్నారు. పూలగుత్తిని పూలవాజులో అమర్చునపుడు వాటి అంచులను అందంగా సమంగా కత్తిరించి నీటిలో వాటినుంచినపుడు పూలు చాలా తాజాగా నిలుస్తాయి. ఏ కొంచెము నీరు తగ్గినా, లేదా నీరు తాజాగా మార్చుటకలక్ష్యము చేసిననూ పూలలో అందము కొరతగా ఉంటుంది. నీటిలో ఉండిన పూలకు సొగసుంటుంది. జీవజలాల తోటగా మనలను మార్చుటకు క్రీస్తు సంకల్పమై



యున్నది. మన ఆత్మల తపనకు దాహాన్ని తీర్చే జీవజలాలందించ గలవాడు క్రీస్తే. లోకాశకు తపించేవారు పాపమునకు బానిలసలయిపోతారు. శరీరేచ్ఛలకు యిష్టత చూపి దేహాన్ని మలినం చేసుకుంటారు. మన నిత్యావసరాలనన్నింటిని తీర్చగల సమర్థుడు, కర్త ప్రభువే. నీ ఆత్మతో నన్ను నింపు. నీవిచ్చు జీవజలాలు నాకు నిరక్షణ శాంతి, స్వస్థత, శక్తి నిచ్చు కృప నీయండి. నేను నీ జీవజలాల నందుకొని జీవాన్ని ఆహ్వానించి తాజాగా నీకొరకు సాక్షిగా జీవించే ధన్యత నీయండి. ఆమెన్.

డబ్ల్యు. **ఆశీర్వాదకరంగా వుండుటకై సుందరాకారాన్ని కల్గిన పూలగుత్తి.** అది దేవుని చూచి ఆనందిస్తుంది. **ఆది 12:2** నిన్ను నేను ఆశీర్వదిస్తాను. ఆశీర్వాదకరంగా నిలుస్తావని అబ్రహామునకు దేవుడు వాగ్ధానమిచ్చాడు. "ఒకగదిలో అందమైన పూలు గుత్తి వాజులో అందంగా అమర్చి గది మధ్యలో బల్లపై నిలిపినపుడు ఆ గది అంతా అందంలో నిలిచి ఆహ్లాదాన్నిస్తుంది. అది దేవుని సృష్టిని అనే సంతోషం వెలిబుచ్చుతుందని మౌనంగా మాట్లాడినట్లుంటుంది. పూల గూర్చి తోటమాలి వల్లించుటలో ప్రత్యేక ఆనందాన్ని కల్గియుంటాడు. మొక్కలను చూచి వికసించబోవు అందాలకొరకు నిరీక్షించుటలో ఆనందిస్తాడు.



యెషయా : 35 : 1-2 : ప్రభువా అందమైన పూలు అందాల్ని విరజిమ్మి ఆనందాన్నందించు రీతిగా నాకు నీలో ఆనందించే ధన్యత నీయండి. నీవు నాపై చూపుచున్న ప్రత్యేక శ్రద్ధను బట్టి ప్రేమను అందించే క్షమను బట్టి నీలో నిత్యం ఆనందించగలను. ఆ పూలు సర్వసృష్టి నీకు కృతజ్ఞతకల్గి నిన్ను మహిమపర్చినట్లు నేను నిన్ను కీర్తించి మహిమపర్చగలను. ఆమెన్.

ఎక్స్. **కృప నిండిన ఆకృతి గల పూలగుత్తి :** దీర్ఘరోగంతో నున్న వారికి చేతికందించే అందమైన పూలగుత్తి దేవుడు మౌనంగా నా కృప నీకు చాలునని మాట్లాడిన భావం కల్గిస్తుంది. మన ప్రేమను యితరులకందించుటకు మాటలకు బదులుగా

సహకరిస్తాయి. మనల్ని ప్రేమతో నింపి, యితరుల ప్రేమతో నింపబడుటకు సహకారాన్నిస్తాయి. ప్రేమకార్యాలు, కృపతో నిండిన మాటలు, ప్రోత్సాహాన్నిచ్చే గుసగుసలు యివన్నీ మనమందించే పూలగుత్తిలో యిమిడి వుంటాయి. ప్రభూ, ప్రతి దినమూ యితరుల భారాన్ని తగ్గించుటకు నా వంతు కృషి చేయు ధన్యతనీయండి. ఆమెన్.

వై. **వివిధ తలాంతులను తలపించే విభిన్న పూలు గల పూలగుత్తి :** కీర్తన 33 : 1 : సహోదరులు ఐక్యత కల్గి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం. పూలగుత్తి ఆశీర్వాదాన్ని సూచిస్తుంది. విభిన్న తలాంతులు, సమర్ధతలు విజ్ఞాననిధులు నింపుటను గ్రహింపు కల్గిస్తుంది. అన్నీ పూలు కలబోసి నీలో యిమిడ్చిన వింతైన సమర్ధతలన్నీ యితరులను రంజింప చేయుటలో నీ పాత్ర నిర్వహణకై దేవుడు కనిపెట్టుచున్నాడని గ్రహింపుతో జీవించుట మన కర్తవ్యము. మన ఉనికి సంఘంలో, గృహాలలో, సమాజములో ఆహ్లాదాన్నిస్తుందని గ్రహిస్తే మరెక్కువగా తలాంతులను ప్రయాణిస్తూ భలే నమ్మకమైన మంచిదాసుడా అను అభినందనలు స్వీకరించే ధన్యత పొందగలము. ప్రభూ, మీరు నాకిచ్చిన ప్రత్యేక తలాంతులను సమర్ధవంతంగా దృఢనిశ్చయముతో వినయంతో యితరుల సహాయార్ధము సక్రమంగా వినియోగించే కృపనీయండి. ఆమెన్.

జడ్. **ప్రశంసలనందుకోగల పూలగుత్తి :** మత్త 25 : 23 ప్రభువు కోరిన అందాలనందించే పూలగుత్తి. జీవితము, భళా నమ్మకమైన మంచి దాసుడా దాసులారా అని మన్ననలను పొందగలడు. పూలగుత్తి వాజులో నుంచి ప్రత్యేకంగా నిర్దేశించిన స్థలములో నుంచాలి. క్రిందిస్థలంలో నుంచితే గురియైన అందాలనందించవు. సాధారణంగా సమాజములో లోకస్తులు ఆత్మీయులైన ప్రేమ, శాంతి, సంతోషము, ఓర్పు వంటి మంచి మాటపట్ల చిన్నచూపు కల్గియుండి, పాతకాలపు భావాలుగా తీసి పారేస్తారు. పరిశుద్ధాత్మ ప్రక్రియలో నీతోనుండే మంచి లక్షణాలు ఎత్తైన స్థలంలో అందంగా అమర్చిన పూలగుత్తివలె దేవుని ప్రత్యేక ప్రేమ



భద్రత లేకున్న స్థలంలో నిలపాలి. విశ్వానందాన్ని పొందుపర్చాలి. దేవుడే సంరక్షించాలి. అదే యితరులకు ఆనందాన్నివ్వాలి. దేవుని ప్రశంసల్ని పొందాలి. పరిశుద్ధాత్మ ప్రభువా, నాలోని విశ్వాసము స్థిరంగా నిలవాలి. ఏ రీతిగా నిన్ను మహిమపర్చాలో, నీవు నాలో ఉంచిన మంచిని ఎలా పెంచాలో నేర్పించు నా సమర్ధతలన్నీ యితరులకే నినియోగించే ధన్యతనీయండి ఆమెన్.

**కీర్తనలు : సదా కృతజ్ఞతతో సృజించే హృదయాన్ని సూచించే పూలగుత్తి. కీర్తనలు 111 : 1, 116 : 1-2.** యితరులలో తలాంతులను గుర్తించుట అభినందించుట అవసరము.

1 పేతురు 4 : 10 : ప్రత్యేక తలాంతులుగల సన్నిహితులను బట్టి స్తుతించాలని తెలిసికోవాలి. పూలగుత్తినందించే వ్యక్తుల మీద యోచనలను బట్టి కృతజ్ఞత కల్గి ఉండాలి. అట్టి మనస్సునిచ్చిన దేవుని ఘనపర్చాలి. పెద్దవారి సలహాలు సంప్రతించుట పాటించాలి. యితరుల భారాలు గ్రహించి వారిని ఉత్తేజపర్చే రీతిగా కార్యక్రమములు నిర్ణయించుకోవాలి. నిన్ను ప్రేమించే వారిని గుర్తించి తిరిగి ప్రేమించడానికి అందించే పూలగుత్తితో ప్రత్యేక అర్థాలు తెలియజేయాలి. వారిపట్ల అభిప్రాయాన్ని మనస్సు విప్పి తెల్పాలి. గులాబీ తప్పక చెప్పగలదు. “నేను నిన్ను ప్రేమిస్తున్నాను.” దానిలోని ముళ్ళు నీపై కోపంగా ఉన్నానని చెప్పగలవు. నీవు ఏది కోరుకోగల భావాన్ని అందించావో గమనించుకో. గులాబీ సువాసన అందరినీ ఆకర్షిస్తుంది. యితరుల ఉనికి అట్టి సువాసనల్ని విరజిమ్ముతుంది. వారి తలంపులు, నిజాయితీ ప్రేమమయంగా, వారి మాటలు సుగంధాన్ని పంచుతాయి. శాంతికి నిలయంగా వుంటాయి. దైవవిజ్ఞానం వారి మృదుమధుర సంభాషణల ద్వారా అలరిస్తుంది. ప్రభువు మొదటిగా ప్రేమిస్తున్నారు గాన నేను ఆ ప్రేమను అందించడానికి యిష్టపడుతున్నాను.” అని తెల్పాలి. ఆదరణనిచ్చే ఆ సువాసనా మాధుర్యమనే ప్రేమ సన్నిధి నిన్ను పరమానందభరితుల్ని చేస్తుంది. నీవు క్రీస్తుతో అతిసన్నిహితంగా జీవించిన వ్యక్తి వైతే అట్టి ఆకర్షణ కల్గి యుంటావు. అందుకే నీవే కావాలని కోరుకొనే వ్యక్తివి కాగలవు. నీవు ధరించే వస్త్రాలు నీ సౌందర్యం సమసిపోతాయి. నీ క్రియలు నీ వెంట వస్తాయి. నీవెంత క్షమగల జీవితాన్ని జీవించావో, ఎంత

సున్నితంగా, నొప్పించని రీతిలో సంభాషించే నేర్పు కల్గియున్నావో, ఎందరి కన్నీళ్ళు తుడిచావో, ఎందరికి నీ చేతులతో చల్లని పరిచర్యానుభవాలనందించావో, పొరుగువానికి సహాయునివలె ప్రేమించి రెండవ మైలు కలిసి నడిచావో, ఏ రీతిగా శ్రమల్లో యితరులను ఆదుకొని నిన్నువలె ప్రేమించావో అట్టి ఆంతర్య సౌందర్యం గల నీ వ్యక్తిత్వము తరతరాలుగా ఈ లోకంలో మంచి పేరుతో జీవిస్తూనే వుంటావు. అనంతమైన నిత్యజీవానికి వారసుడవై ప్రభుని వెల్గులో సదా జీవిస్తూ స్తుతిస్తూనే యుగయుగాలు ప్రభువుతో వుంటావు. **కీర్తన : 139 : 13–16** నా పరుగు తుదముట్టించాను. గురియొద్దకే పరుగెత్తుచున్నాను. నీతికిరీటం నాకై వేచియుంది. ప్రభువు కౌగిలి నాకై కనిపెడ్తుంది అని పౌలుతో చెప్పగలమా? అట్టి ధన్యత మారుమనస్సు అనుభవముందా? క్రీస్తు రక్తము సూచించే ఎర్రగులాబీ సౌరభం వంటి జీవితం నీకుందా? క్రీస్తు రక్తం నిన్ను శుద్ధి చేసిందా? గొప్ప ఆనందం సుగంధం అందించే సాక్షి జీవితముందా? అందమైన పూలగుత్తి వలె వింత సోయగాల్ని విరజిమ్ముచూ ప్రభువు మహిమతో జీవించాలని నా ప్రార్ధన. ఆమెన్.



ప్రభువునకు స్తుతి

# కృతజ్ఞతలు



ప్రభుని దర్శనమును బట్టి కొనసాగించిన

పుస్తక పరిచర్యసేవలో మీ అందరి ఆదరాభిమానాలు,

ప్రోత్సాహము నన్ను ఆనందింపచేస్తున్నాయి.

మీకు నా నిండు కృతజ్ఞతలు, దైవాశీస్సులు..

మీకు నిత్యము ఉండుగాక...

మా కుటుంబము కొరకు ప్రార్థించమనవి

సదా మీ సేవలో...

గ్రేస్ విజయ



క్రీస్తు నామంలో మీకు శుభములు...

మరొక మంచి పుస్తకంలో విలువైన భావాలు అందించే అవకాశం ప్రభువేనాకిచ్చారు. ప్రేమ గొప్పశక్తి. దైవ ప్రేమలోనే ప్రశాంతత దాగివుంటుంది. స్వచ్ఛమైన ప్రేమ క్రీస్తులోనే లభిస్తుంది. చదువరులంతా ఆ దివ్యానుభూతితో ప్రభుని ప్రేమించగలరని నా ఆకాంక్ష.

నా జీవితంలో అత్యున్నతమైన లక్ష్యాన్ని చేపట్టాను, దాన్ని సాధించేందుకు జీవితానంతా ధారపోయడంలో ఎంతో సంతృప్తి వుంటుంది అని గ్రహించాను.

ఈ సంవత్సరంలో నా 70వ పుట్టినరోజు సందర్భంగా ప్రభువు నన్ను యింతవరకు ఆయన రెక్కల నీడలో భద్రపర్చిన రీతిని బట్టి కృతజ్ఞతతో అందించే చిరుకానుక... గతంలో ఆదరించి ప్రోత్సహించిన మీకందరకు నా నిండు కృతజ్ఞతలు. క్రీస్తు రాజ్యాన్ని స్థాపిద్దాం. మారుమూలల్లో సువార్త సువాసనలు వెదజల్లుదాం. ఆయన రాకడకై ఆనందంగా ఆకాంక్షిద్దాం. ప్రభువు దయగల హస్త స్పర్శ మనపై సదా ఉండుగాక .

ఆమెన్...

సదా మీ సేవలో

సోదరి గ్రేస్ విజయ టి. ఎస్